ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-4-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 62 పేజీలు: 12 వెల: 6.50

రాహుల్ గాంధీపై ఇసికి బిజెపి ఫిర్యాదు 5లో

తీహార్ జైలుకు కేజ్రీవాల్.. 15 రోజుల జ్యుడీషియల్ కస్టడీ



సోమవారం సిఎం జగన్ బస్సుయాత్రలో స్థానికులతో మాట్లాడుతున్న దృశ్యం

## అవ్వా! బాగున్నావా!

### ఎదురొచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించిన సిఎం జగన్

### ముదిగుబ్బ, బత్తలపల్లిలో అన్యూహ్య స్పందన

**అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో:** మేమంతా సిద్ధం పేరుతో వైఎస్సార్సీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సుయాత్రకు సోమవారం శ్రీ సత్య సాయి జిల్లాలో అనూహ్య స్పందన లభించింది. దారి పొడవునా జనం నీరాజనాలు పలికారు. బస్సు యాత్రలో భాగంగా అక్కడక్కడ రైతులు, రైతు కూలీలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ఇతర వర్గాల వారితో మాట్లాడుతూ సిఎం జగన్ ముందుకు సాగారు. ధర్మవరం, కదిరి నియోజక వర్గాల్లో కొనసాగనుంది. బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామం వద్ద ఆదివారం రాత్రి బస చేసిన ప్రాంతం నుంచి ఉదయం 10:30 గంటల ప్రాంతంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సులో బయల్దేరారు. బస్సులో సిఎంపక్కన ధర్మ వరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, >>2

# సరిహద్దుల్లో మరింత నిఘా

## శాంతి భద్రతల్లో అధికారులు అప్రమత్తం

### ప్రజలు తప్పనిసరిగా ఓటుహక్కు వినియోగించాలి

### 33 నిత్యావసర సేవల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలట్ సౌకర్యం

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ,ఏప్రిల్1, ప్రభాతవార్త:** ఎన్నికల విధుల్లో ఉండే ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వారిని జాగృతం చేయాలని ఎపి ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు.అంతే కాకుండా ఎన్నికల్లో 85 ఏళ్లుదాటిన వారికి ఇంటివద్దనే ఓటు వేసే హక్కు కల్పించిన నేపథ్యంలో ఆ దిశలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు.వీరి ఓటు,బ్యాలెట్ అంశాల్లో గోప్యత తదితరంశాల్లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.పోస్టల్ బ్యాలెట్,హోం ఓటింగ్‌కు సంబంధించి అధికారుల బాధ్యతలు, వారు నిర్వహించాల్సిన విధులను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ రాష్ట్ర సచివాలయం నుంచి వర్చువల్‌గా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వివరించారు. పోస్టల్ బ్యాలెట్,హోం ఓటింగ్‌కు సంబంధించి ఏప్రిల్, మే నెలల్లో తేదీల వారిగా నిర్వహించాల్సిన కార్యక్రమాలను,ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు, పోలీసులు ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాలు కల్పించడం, అందుకు అవసరమైన పెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు తదితరంశాలను వివరించారు.భారత ఎన్నికల సంఘం జారీ చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం దాదాపు 33 నిత్యావసర సేవల శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని ఎలక్షన్ కమీషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు.

ఎన్ఫోర్సుమెంట్ ఏజెన్సీలను అప్రమత్తం చేయాలని జిల్లా సరిహద్దుల్లోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పటిష్ట పర్చాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రతి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద కనీసం ఒక కెమెరాతో స్టాటిక్ సర్వలెన్స్ టీమ్‌ను ఉంచాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలులో ఉన్న క్రమంలో రాజకీయపార్టీ నిర్వహించే ఎటువంటి కార్యక్రమాలకైనా ముందుగా అనుమతి తప్పని సరిగా పొందాల్సి ఉందనన్నారు. అయితే నేరుగాని, ఎన్కోర్ పోర్టల్ ద్వారాగాని అందే దరఖాస్తులను వెంటనే పరిశీలించి సకాలంలో అనుమతులను మంజూరుచేయాలని ఆదేశించారు. శాంతి భద్రతల నిర్వహణ విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి దుర్ఘటనలకు తావు లేకుండా తగు ముందస్తు జాగ్రత్తల తీసుకోవాలన్నారు. దురదృష్టవశాత్తు ఎటువంటి >>2

## 'ప్రజాగళం' స్పందన

# గెలుపు సూచకం



### • పెన్షన్లు ఇవ్వకుండా జగన్ నాటకాలు • అధికారంలోకి రాగానే ఒకటో తేదీనే ఇంటింటికి రూ. 4 వేల పెన్షన్ ఇస్తాం • రేపటినుంచి మళ్లీ 'ప్రజాగళం' సభలు • పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** అవ్వా, తాత అంటూనే జగన్ వృద్ధులనూ మోసం చేశారని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. 1వ తేదీన ఇంటి వద్దకు తెచ్చి పెన్షన్ ఇవ్వకపోవటం వెనుక వైఎస్సార్సీ కుట్ర ఉందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లోనే జగన్‌రెడ్డి రూ.13వేల కోట్లను కాంట్రాక్టర్లకు దోచిపెట్టారని మండిపడ్డారు. ఖజానా ఖాళీ చేసి పెన్షన్ ఇవ్వలేకపోయిన జగన్.. ఆ పాపాన్ని తమపై, ఎన్నికల సఘంపై నెడుతున్నారని దుయ్యబట్టారు.. పార్టీనేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో చంద్రబాబు సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పెన్షన్లపై ప్రభుత్వ అబద్ధాలు, తప్పుడుప్రచారాలు జగన్ నీచ రాజకీయాలకు నిదర్శమని పేర్కొన్నారు. జగన్‌కు వచ్చే ఎన్నికల్లో తన ఓటమి అర్థమైందన్నారు. అందుకే ఫేక్ ప్రచారాలు, కుట్ర రాజకీయాలకు స్పీడ్ పెంచారన్నారు.. వృద్ధులు, వికలాంగులకు మానవీయ కోణంలో పెన్షన్ ఇంటి వద్దనే ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.. వలంటీర్లను ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు వాడుతున్న కారణంగానే వారిని కేంద్ర ఎన్నికల సంఘం విధులకు దూరం పెట్టిందన్నారు.

**సచివాలయ ఉద్యోగుల ద్వారా ఒక్కరోజులోనే పెన్షన్ అందించే అవకాశం ఉన్నా ఇవ్వలేదు:** వలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయకూడదని టిడిపి ఎవరినీ కోరలేదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడ చెప్పలేదన్నారు.1.35 లక్షల మంది సచివాలయ సిబ్బంది ఉన్నారని, వారితో ఒక్కరోజులోనే ఇంటింటికీ పెన్షన్ ఇచ్చే అవకాశం ఉన్నా ప్రభుత్వమే కావాలని ఇవ్వలేదన్నారు.. ప్రభుత్వ పథకాలకు ఇవ్వాల్సిన పెన్షన్ ఇవ్వకుండా వేధిస్తున్నారని అన్నారు. గ్రామకార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులతో ఎందుకు ఇంటింటికీ పెన్షన్ ఇవ్వలేకపోతున్నారని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ విషయంలో వైఎస్సార్సీ ప్రభుత్వం కుట్రలు, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలన్నారు.. తన రాజకీయ లబ్ధికోసం బాబాయినే చంపేసిన జగన్.. ఓట్ల కోసం ఇలాంటి కుట్రలు అనేకం చేయడనుకోకూడదని అన్నారు.. మనం వచ్చాక రూ.4వేల పెన్షన్ ఇంటింటికీ ఇస్తామని, రెండు మూడు నెలలు తీసుకోకపోయినా అన్నీ కలిపి ఇస్తామన్నారు.. ఈ అన్ని విషయాలు లబ్దిదారులకు వివరించండి అని పేర్కొన్నారు. ప్రభుత్వం గత 15 రోజుల్లో >>2



### జగన్ బెయిలు రద్దు పిటిషన్‌పై విచారణ ఆగస్టుకు వాయిదా

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్త:** సిబిఐ కేసుల్లో నిందితునిగా ఉన్న ఎపి సిఎం జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో సోమ వారం విచారణ జరిగింది. తదుపరి విచారణను ఆగస్టు నెల 5వ తేది తరువాతి వారంలో చేపడతా మని స్పష్టం చేసింది. సిఎం కాకమునుపు వైఎస్ జగన్‌పై సిబిఐ పలు ఆర్ధిక ఆరోపణలు చేసింది.ఈ కేసుల్లో కొంత కాలం జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు.ఈ కేసుల్లో తీవ్ర జాప్యం అవుతుందని,ఆయనకు బెయిల్ రద్దు చేయాలని నర్సాపురం పార్లమెంటు సభ్యుడు కనుమూరి రామకృష్ణంరాజు సుప్రీం కోర్టు పిటిషన్ దాఖలు చేసారు.ఈ పిటిషన్‌పై నేడు విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఆర్ధిక అభియోగాలకు సంబంధించి కేసుల విచారణ ఎందుకు ఆలస్యమవుతోందని సిబిఐని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. విచారణ ఆలస్యం కావటానికి గల కారణాలను వివరిస్తూ నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించింది.డిశ్చార్జ్ పిటిషన్లు కారణంగా విచారణ ఆలస్యం అవుతుందని సిబిఐని >>2

## జనసేనలోకి మండలి బుద్ధప్రసాద్

### అవనిగడ్డనుంచే పోటీ



సోమవారం పవన్‌కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన మండలి బుద్ధప్రసాద్

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్త:** సీనియర్ రాజకీయవేత్త, టిడిపి మాజీ శాసనసభ్యుడు మండలి బుద్ధ ప్రసాద్ ఆ పార్టీకి రాజీనామా చేసారు. పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన జనసేన పార్టీలో చేరినట్లు సమాచారం. అవనిగడ్డ అసెంబ్లీ సిగ్మెంట్‌నుంచి ఆ పార్టీ అభ్య ర్థిగా పోటీ చేయనున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన ఆ పార్టీ కండువా కప్పుకోన్న తరువాత మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తన్ను తప్పకుండా గెలిపిస్తారని నమ్ముతున్నానన్నారు.మీ సహకా రంతో ఎమ్మెల్యే గెలిస్తే మీకోసం పనిచేస్తానన్నారు. ఇవి ప్రజల భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలు, ప్రజలు ఆలోచన చేసి ఓటు వేయాలని పిలుపుని చ్చారు. అవనిగడ్డ అధ్వాన్నంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. బుద్ధప్రసాద్ తన జనసేనలో చేరుతున్న విషయాన్ని స్పష్టం చేయలేదు,ఈ ఎన్నికల్లో టిడిపిలో అవనిగడ్డ టికెట్ బుద్ధప్రసాద్‌కు దక్కకలేదు,పొత్తులో భాగంగా ఈ సీటు జనసేనకు దక్కింది.ఈ సీటు టిడిపికే కేటాయించాలని మండలి బుద్ధప్రసాద్ అనుచరులు అధిష్టానంపై వత్తిడితీసుకునివచ్చారు. ప్రయోజనం లేకపోవడంతో ఆయన జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నారు. జనసేనకూడా అసెంబ్లీ అభ్యర్దిని ప్రకటించలేదు.అభ్యర్థి ప్రకటనపై మల్లగుల్లాలు పడుతున్న జనసేన ఇక తమ అభ్యర్థిగా మండలి బుద్ధ ప్రసాద్‌ను ప్రకటించనున్నది.

వాస్తవానికి మండలి పిఠాపురంలో పవన్‌సమక్షంలో జనసేనలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఆ పార్టీలో చేరారు. అవనిగడ్డ నుంచి టిడిపి అభ్యర్ధిగా గతంలో గెలిచిన బుద్ధ ప్రసాద్ 2014-19మధ్య శాసనసభ ఉపసభాపతిగా చేసారు.



సోమవారం సిఎస్ జవహర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన టిడిపి నేతలు

## పెన్షన్లు సకాలంలో అందించండి..

### సిఎస్‌ను కోరిన టిడిపి నేతలు

### ఏ ఒక్క లబ్ధిదారునికి అందకపోయినా ప్రభుత్వానిదే బాధ్యత

### మీడియాతో టిడిపి నేతలు

**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** వలంటీర్ల ద్వారా పెన్షన్ పంపిణీ చేయవద్దని కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులపై వైఎస్సార్సీ నాయకులు దుష్ప్రచారాలు చేస్తున్నారని, పెన్షన్‌దారులకు పెన్షన్ పంపిణీ చేసే విధంగా ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డిని టిడిపి నేతలు కోరారు.. ఈమేరకు సోమవారం అమరావతిలోని సచివాలయంలో సిఎస్‌ను కలిసి ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల టిడిపి నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతరం పార్టీ నేతలు మీడియాతో మాట్లాడారు.

**దొడ్డిదారుల్లో అధికారాన్ని నిలబెట్టుకోవాని చూస్తున్న జగన్: వర్ల రామయ్య**

దొడ్డిదారుల్లో అధికారాన్ని నిలబెట్టుకోవాలని జగన్‌రెడ్డిచూస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు.. ఓడిపోతున్నానని జగన్‌రెడ్డికి అర్థమైపోయిందన్నారు. అందుకే తప్పుడు దారుల్లో గట్టెక్కాలని, టిడిపి, చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత తీసుకురావాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాని అన్నారు. వలంటీర్ వ్యవస్థ లోపభూయిష్టంగా ఉందని ఎన్నికల కమిషన్ గ్రహించిందని, అందుకే ప్రత్యామ్నాయ మార్గాలతోలబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసి, >>2

# అమరావతే మన రాజధాని

### అధికారంలోకి రాగానే పూర్తి చేస్తాం

### తొలి యేడాదిలోనే కెజి టు పిజి సిలబస్ ప్రక్షాళన

### మంగళగిరి స్థానికులతో లోకేష్



**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వార్ధ రాజకీయాల కోసం సమాజాన్ని కుల,మతాల పేరుతో చీల్చిరాష్ట్రాన్ని విధ్వంసం చేయటమే జగన్‌మోహన్‌రెడ్డి అజెండా అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి శ్రీచక్ర అపార్ట్‌మెంట్ వాసులతోఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, జగన్ పరిపాలన ప్రజావేదిక కూల్చివేతతో మొదలైందన్నారు. కుల ముద్ర వేసి అమరావతి రాజధానిని నాశనం చేశారన్నారు. కోవిడ్ సమయంలో కోవ్యాక్సిన్ తయారుచేసి ప్రపంచానికి తెలుగోడి సత్తాచాటిన భారత్‌బయోటిక్‌పై కూడా కులముద్ర వేశారన్నారు. దీంతో ఎపిలో 1200 కోట్లతో యూనిట్ పెట్టాలనుకున్న ఆ సంస్థ ఒరిస్సాకు తరలివెళ్లిందన్నారు. జగన్ వినాశకర చర్యల కారణంగా రాష్ట్రానికి ఒకపక్క పరిశ్రమ రాకపోగా, ఇక్కడి పరిశ్రమలు కూడ పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయని అన్నారు. మన బిడ్డలు ఉద్యోగాల కోసం తమిళనాడు, బెంగళూరు, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితి కల్పించారన్నారు.

అభివృద్ధి చేయటం చేతగాని జగన్ ఎపిని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చి యువత భవిష్యతను నాశనం చేశారన్నారు. 3 రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడిన జగన్ ఎక్కడా ఒక్క ఇటుక కూడ పెట్టలేదన్నారు. విశాఖలో రుషికొండను బోడిగుండు చేసి రూ.500 కోట్లతో ప్యాలెస్ మాత్రం కట్టుకున్నారని అన్నారు.. అమరావతిని రాజధానిని కొనసాగించి ఉంటే 5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించేవని చెప్పారు. జగన్ విధానాల కారణంగా రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. అభివృద్ధి అంటే కూల్చివేతలుకాదని, 2014లో రాష్ట్ర విభజన ఆంధ్రు కోరుకున్నది కాదని అన్నారు. కట్టుబట్టలతో ఆనాడు బటయకు గెంటివేయబడిన పరిస్థితుల్లో అందరినీ ఒప్పించి చంద్రబాబు అమరావతి రాజధానికి శ్రీకారం చుట్టారని, దీనికి జగన్‌కూడ సంపూర్ణ మద్దతు తెలిపారన్నారు. 99శాతం మంది రైతులుస్వచ్ఛంధంగా ముందుకు వచ్చి భూములిచ్చారని గుర్తుచేశారు. రాజధాని డిజైన్, మాస్టర్ ప్లాన్‌కోసం చంద్రబాబు రేయింబ >>2

## వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు

**విజయవాడ,ఏప్రిల్1, ప్రభాతవార్త:** ఎపిలో గ్రామ వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నారు. పలు జిల్లాలో వారు తమపట్ల అగౌరవంగా మాట్లాడటం, ఎన్నికల కమిషన్‌కు తప్పుడు ఫిర్యాదులు చేసి, లబ్దిదారులకు పెన్షన్ ఇవ్వకుండా పక్కన పెట్టడం వంటి చర్యల తీసుకోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నామని వారంటున్నారు. తామంతా స్వచ్ఛందంగా లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామంటున్నారు. కొన్ని రాజకీయ పక్షాలు పరోక్ష విధానంలో తమ వ్యవస్థపై నిప్పులు చిమ్మడం,తమకు రాజకీయాలను ఆపాదించడం దుర్మార్గమన్నారు. ఏపీలో వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన తరువాత కొన్ని సంస్కరణల్లో భాగంగా గ్రామ/వార్డు వాలంటీర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. వీరు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు.గ్రామ వాలంటీర్లను ఎన్నికల విధులకు వినియోగించవద్దని విపక్షాలు ఆరోపిస్తూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసాయి. వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని కేంద్ర ఎన్నికలసంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం గ్రామ వాలంటీ ర్లను ఫించనుల పంపిణీకి వినియోగించవద్దని, వారితో నగదు సేవలు చేయించవద్దని ఆదేశం చింది. ఈ ఆదేశాలపట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వాలంటీర్లు సాముహిక రాజీనామ చేస్తున్నారు.

## భారీగా పెరిగిన టోల్ ట్యాక్స్ 2లో



సోమవారం జోధ్‌పూర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్, రాజస్థాన్ సిఎం భజన్‌లాల్ శర్మ

# అమరావతే మన రాజధాని

>> వళ్లు కష్టపడ్డారని అన్నారు. పనులు వేగంగా ముందుకు సాగుతున్న సమయంలో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారం చేపట్టిన జగన్ 5 కోట్ల మంది ప్రజల భవిష్యత్‌ను దెబ్బతీశారన్నారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం అని అన్నారు. ఎన్నికల తర్వాత అమరావతి రాజధానిని పూర్తిచేసితీరుతాం అని అన్నారు.

చంద్రబాబు సైబర్ టవర్స్ కడితే కంప్యూటర్ అన్నం పెడుతుందా? అని ఎగతాళి చేశారని, నేడు హైదరాబాద్ ఐటి పరిశ్రమతో 10 లక్షల మంది యువత ఉపాధి పొందుతున్నారని తెలిపారు.. విజనరీ నాయకుడికి, విధ్వంస పాలకుడికి తేడాను యావత్ రాష్ట్ర ప్రజలు గమనించాల్సి ఉందన్నారు. తొలి ఏడాదిలోనే కేజీ టు పీజీ సిలబస్‌ను ప్రక్షాళన చేస్తామన్నారు. నైపుణ్యంతో కూడిన విద్యను అందించి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామని తెలిపారు.. గతంల జగన్‌మోహన్‌రెడ్డి అబద్ధాలు చెప్పి నమ్మించినంతగా మేం వాస్తవాలను ప్రజలకు చెప్పలేకపోయామని, ఇది కచ్చితంగా మా బలహీనతేనని లోకేష్ తెలిపారు.

ప్రజలకు సేవ చేయాలనే మంగళగిరికి వచ్చానని, గత ఎన్నికల్లో ఓడిపోయినా 4.11 సంవత్సరాలుగా ప్రజల వెన్నంటే ఉండి సేవలందిస్తున్నానని లోకేష్ అన్నారు. నేను చేసిన మంచిపనులు చూసి నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు..పదేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి ఒక్క పనిచేయలేని అసమర్థుడు ఎమ్మెల్యే ఆర్కే అని అన్నారు. ఎన్నికలు రావటంతో నిన్న ఒక అపార్ట్‌మెంట్‌కు వెళ్లి మంగళగిరికి పరిశ్రమలు,ఐటి సంస్థలు రావని చెబుతున్నారని, ఇంతకంటే సిగ్గుచేటైన విషయం మరేదైనా ఉందా? అని అన్నారు. కాంటినెంటల్ కాఫీ, కోకోకోలా యూనిట్లు ఎలా వచ్చాయి అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మేం ఐటి పరిశ్రమలు ఎలా తెచ్చాం? అని అన్నారు. ఎన్నికల తర్వాత ఈ ప్రాంతానికి పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని లోకేష్ చెప్పారు. తాను ఐటి మంత్రిగా ఉన్నప్పుడు మంగళగిరి ఆటోనగర్‌కి పరిశ్రమలు, ఐటిసంస్థలను తీసుకొచ్చానని అన్నారు. ఆదివారం టిడ్కో పరిశ్రమల సముదాయంతో సెల్ఫీ ఛాలెంజ్ కూడా చేశానని అన్నారు. ఆర్కే చేతగాని తనం వల్ల మంగళగిరి యువత ఉద్యోగాలు, ఉపాధి కోసం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో మంగళగిరిని దక్షిణ భారత దేశంలోనే గోల్డ్ హబ్‌గా చేసి 50వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

**కూల్చివేతలకు పేటెంట్ జగన్, ఆర్కేలదే:**

మంగళగిరిలో లోకేష్ గెలిస్తే ఇళ్లు కూల్చేస్తారని దుష్ప్రచారం చేస్తున్నారని, కూల్చివేతలకు పేటెంట్ జగన్, ఆళ్ల రామకృష్ణారెడ్డిలదే అని అన్నారు. తాడేపల్లిలోని జగన్ ఇంటి వద్ద ఆత్మకూరు, ఇప్పటంలో పేదల ఇళ్లుఎవరు కూల్చారో చెప్పాలన్నారు. వైకాపా నాయకుల దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పకొట్టాలని లోకేష్ పిలుపునిచ్చారు.. గత 25ఏళ్లుగా రెండు కుటుంబాలకు అధికారం ఇచ్చారని,నేను చేసిన సేవా కార్యక్రమాల్లో 10శాతంకూడా గెలిచినవారు చేయలేదన్నారు. మంగళగిరిలో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. టాటాతో ఒప్పందం చేసుకుని 25 మగ్గాలతో వీవర్స్ శాల ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

# గెలుపు సూచకం

>> ఎవరెవరికి, ఎంతెంత బిల్లులు ఇచ్చిందో ప్రకటన చేయాలన్నారు.. మే 13 తర్వాత ఇంటికి పోయే ప్రభుత్వం ఖజానాలో ఉన్న డబ్బునంతా సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టి పేదలకు ఇచ్చే డబ్బులు విషయంలో మాత్రం నాటకాలు ఆడుతోందన్నారు.. ఇంటింటికీ పెన్షన్ ఇచ్చేలా ప్రభుత్వం వెంటనే తగు చర్యలుతీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం కూడా ఈ మేరకు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. జిల్లా నేతలు, కలెక్టర్లు, మండల నేతలు, తహశీల్దార్లు కలిసి పెన్షన్లు పంపిణీ చేయాలని చెప్పాలన్నారు.. వలంటీర్ల విషయంలో మనం స్పష్టంగా ఉన్నామని, వైఎస్సారీసీ కోసం పనిచేయకండి.. మీ భవిష్యత్‌ను చూసుకునే బాధ్యత మాది అని అన్నారు. వలంటీర్లు ఎన్నికల వేళ తప్పులుచేస్తే వారిపైనా కేసులు పడే అవకాశం ఉందన్నారు.. వాళ్లూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జగన్ రాజకీయ క్రీడలో వలంటీర్ల జీవితాలను నాశం చేయాలని చూస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు.

**ప్రజాగళం సభలకు వచ్చిన స్పందనతో గెలుపు సూచకంగా కన్పిస్తోంది:**

ప్రజాగళం సభలకు వచ్చే స్పందనతో మిత్రపక్షాల గెలుపు సూచకంగా కన్పిస్తోందని చెప్పారు. వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి అనే బలమైన భావన, కసి ప్రజల్లో స్పష్టంగా కన్పిస్తోందని చంద్రబాబు అన్నారు.. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 దోచేస్తున్న అంశాన్ని ప్రతిఒక్కరికీ వివరించాలని విజ్ఞప్తి చేశారు.. నా పేరుతోనూ పొత్తులపై తప్పుడుపోస్టులు సృష్టిస్తున్నారని, శింగనమలలో బినామీగా ఉన్న డ్రైవర్‌కు సీటు ఇచ్చారంటే.. దాన్నీడ్రైవర్‌ను అవమానపరిచినట్టు ప్రచారం చేశారన్నారు. యువత, ప్రజలు, రాష్ట్రానికి నేనే డ్రైవర్‌గా ఉండి గమ్యాన్ని చేరుస్తా అని అన్నారు. 3 రాజధానులు కట్టానని జగన్ సిగ్గూఎగ్గూ లేకుండా చెప్పుకుంటున్నారని, ప్రజాగళం ప్రచార సభలు మళ్లీ 3వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని తెలిపారు. రాష్ట్రప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకున్నామని, ముస్లింలలో అభద్రతాభావం కల్గించేందుకు వైఎస్సార్సీ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. ఎన్డీయే పార్లమెంట్‌లో పెట్టిన ప్రతి బిల్లుకు, వైఎస్సార్సీ బేషరతుగా మద్దతు తెలిపిందని, గతంలోనూ మనం ఐదేళ్లు ఎన్డీయేలో ఉన్నామని అన్నారు. ఏనాడూ, ముస్లింలకు ఇబ్బంది కలగనీయలేదన్నారు.

షాదీఖానాలు, హజ్‌హౌస్‌లు, ఉర్దూ రెండో భాష, రంజాన్ తోఫా, దుకాన్ మకాన్, దుల్హన్ ఇచ్చింది మనమే అనిఅన్నారు.. కానీ అధికారంలోకి వచ్చాక వాటిని జగన్ రద్దుచేశారని గుర్తుచేశారు.. జగన్ రూ.13 లక్షల కోట్లు అప్పులు చేశారని, వాటన్నింటినీ తీర్చి, రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే కేంద్ర సహకారం అవసరం అని చంద్రబాబు అన్నారు.

# భారీగా పెరిగిన టోల్ ట్యాక్స్

**విజయవాడ,ఏప్రిల్ 1,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల అధీకృతసంస్థ(ఎన్‌హెచ్‌ఏ) ఆదేశాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్‌లో టోల్ ట్యాక్స్ గణనీయంగా పెరిగాయి.సోమవారం తొలిగంటల నుంచి ఈ పెంచిన టోల్ ధరలు అమలులోకి వచ్చాయి. ఏటా ఏప్రిల్ 1న టోల్ రుసుం పెరుగుతుంది. 2025 మార్చి 31వరకు అమలులో ఉంటాయి. పెరిగిన ఛార్జీల ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో కార్లు,, జీపులు,వ్యాన్‌లకు ఒక వైపు ప్రయాణానికి రూ.5,రానుపోనూకలిపి రూ.10 అదనంగా చెల్లించాలి. తేలికపాటి వాణిజ్య వాహనాలు ఒక వైపు రూ.10, ఇరువైపులా అయితే రూ.20, బస్సు ట్రక్కులకు వరుసగా రూ.25, రూ.35 నుంచి రూ50 చొప్పున పెంచారు.24గంటల లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు రుసుంలో 25శాతం మినహాయింపు అభిస్తుంది.ఫాస్టాగ్ అమల్లోకి వచ్చాక టోల్ ప్లాజాల వద్ద వసూళ్ళు కుడా భారీగా పెరిగాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీని తగ్గించేందుకు పాస్టాగ్‌ను ప్రవేశపెట్టారు. నగదు రహిత లావాదేవీలు చేసేందుకు ఫాస్టాగ్ ఉపయోగపడుతుంది. ఒక స్టిక్కర్‌లా కనిపించే ఫాస్టాగ్‌ను మొబైల్ నంబర్‌లా రీచార్జ్ చేసుకోవచ్చు.ఈ ఫాస్టాగ్‌ను కొన్ని మొబైల్ యాప్‌లు, టోల్‌ఫ్లాజా కేంద్రాల వద్ద విక్రయిస్తారు.ఏవైనా కారణాల వల్ల టోల్ ప్లాజాల దగ్గర 100 మీటర్లు కన్నా ఎక్కువ క్యూ ఉన్నట్లయితే వాహనదారులు టోల్ ఫీజు చెల్లించకుండా ముందుకు వెళ్ళిపోవచ్చు.టోల్ ప్లాజాల వద్ద రాష్ట్రపతి,ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, రాష్ట్రాల గవర్నరర్లు, ముఖ్యమంత్రులు,స్పీకర్లు.మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, న్యాయమూర్తులు,ఆర్మీ, పోలీసు ఉన్నతాధికారులు ప్రయాణించే అధికారిక వాహనాలకు మినహాయింపు ఉంటుంది. అంబులెన్సులు,అగ్నిమాపక వాహనాలు, అంతిమ యాత్ర వాహనాల నుంచి టోల్ తీసుకోరు.టోల్ ఫ్లాజాకు 20కిలో మీటర్లు పరిధిలో ఆర్టీవో ఆఫీసులో రిజిస్టర్ అయిన వాహనాలకు స్థానికులు ట్యాక్స్ మినహాయింపు పొందవచ్చు.



ముంబయిలో సోమవారం రిజర్వ్‌బ్యాంక్ 90వ వార్షికోత్సవానికి హాజరైన ప్రధాని మోడీ, తదితరులు

# సరిహద్దుల్లో మరింత నిఘా

>> దుర్ఘటనలు జరిగినా తక్షణమే తగు చర్య తీసుకోవడంతో పాటు ఆ సంఘటనకు సంబంధించి వాస్తవ నివేదికను వెంటనే పంపాలని ఆదేశించారు.ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలిగింపుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫార్మ్-7లను,వివరాలను సరిదిద్దేందు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫార్మ్-8లను చట్టబద్ధమైన విధానంలో ఈ నెల 26లోపుగా పరిష్కరించాలని ఆదేశించారు.నూతన ఓటర్ల నమోదు విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని చివరి నిమిషంలో హడావిడిగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టవద్దని క్రమ పద్ధతిలో వ్యక్తిగతంగా దాఖలు చేసిన ఫార్మ్-7లను క్షణంగా పరిశీలించిన తదుపరి మాత్రమే నూతన ఓటర్లుగా నమోదు చేయాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి ప్రతి రోజు తొమ్మిది నివేదికలను భారత ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉందని ఈ నివేదికలు పంపే విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించకుండా సకాలంలో నివేదికలను అందజేయాలని అధికారులను ఆదేశించారు.

ఎన్నికల నిర్వాహణకు ఎవ్వరు ఆటంకం కలిగించినా సహించమన్నారు. ఆయా రాజకీయ పార్టీలు ఇచ్చే ప్రతి ఫిర్యాదు విచారిస్తామన్నారు.వాటిలో నిజానిజాలను విచారించిన తరువాత చర్యలుంటాయన్నారు.వాటిలో ఫిర్యాదులోని అంశంలో ఉన్న ఆరోపణల తీవ్రతను బట్టి కేంద్ర ఎన్నికల సంఘానికి సమాచారం పంపిస్తామన్నారు. అదనపు సిఇఒ ఎంఎన్ హారీంద్ర ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# జిఎస్టీ వసూళ్లు 1.78 లక్షలకోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** జిఎస్టీ అమలుకు వచ్చిన తర్వాత రెండోసారి భారీ ఎత్తున పరోక్షపన్ను వసూళ్లు నమోదయ్యాయి. వార్షిక పద్ధతిలో చూస్తే జీఎస్టీ మార్చినెల వసూళ్లు 1.78 లక్షలకోట్లుగా ఉన్నాయి. 11.5శాతం గత ఏడాది ఇదేనెలకంటే వృద్ధిని సాధించినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. దేశీయ లావాదేవీల నుంచే ఎక్కువ పన్ను వసూలయిందని గత ఏడాది ఏప్రిల్ నెలలోకూడా 1.87 లక్షల కోట్లువసూలయిందని, తిరిగి రెండోసారి తాజాగా మార్చినెలలో నమోదుచేసినట్లు ఆర్థికశాఖ విశ్లేషించింది. స్థూల జీఎస్టీ వసూళ్లు 2024 ఆర్థిక సంవత్సరానికిగాను 2014 లక్షలకోట్లుగా ఉన్నాయి. 2023 ఆర్థిక సంవత్సరం కంటే 11.7శాతం పెరిగాయి. ఆర్థిక శాఖ వివరాల ప్రకారం సగటు నెలవారీ వసూళ్లు 2024 ఆర్థిక సంవత్సరంలో 1.68 లక్షలకోట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది సగటు వసూళ్లు 1.5 లక్షలకోట్లకంటే అధికంగా వచ్చాయి. జీఎస్టీ రెవెన్యూ రీఫండ్‌లు మార్చి నాటికి ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 18.01 లక్షలకోట్లుగా ఉన్నాయని, గత ఆర్థిక సంవత్సరంకంటే 13.4 శాతం ఎక్కువ ఉన్నట్లు ఆర్థికశాఖప్రకటించింది. ఇక మార్చినెలవరకూ పరిశీలిస్తే సిజీఎస్టీ 34,532 కోట్లుగా ఉంది. రాష్ట్ర జీఎస్టీ ఎస్టీఎస్టీ వరకూ చూస్తే 43,746 కోట్లు వసూలయిందని తేలింది. ఇక ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ పరంగాచూస్తే 87,947 కోట్లుగా ఉంది. ఈ మొత్తంలో 40,322 కోట్లు దిగుమతిచేసుకున్న వస్తువులపైనే వసూలుచేసినట్లు తేలింది. ఇక ఫిబ్రవరిలో జిఎస్టీ వసూళ్లు 12.5శాతం పెరిగాయి. జనవరి నెలకంటే ఎక్కువగా అంటే మొత్తం 1.68 లక్షల కోట్లు వసూలయ్యాయి. అంతకుముందు జనవరి నెలలో 1.72 లక్షలకోట్లుగాఉన్నాయి. గత ఏడాది జనవరినెల వసూళ్లు 1.56 లక్షలకోట్లతో పోలిస్తే 10.4శాతంపెరిగి 1.72 లక్షలకోట్లుగా ఉన్నట్లు ఆర్థికశాఖ వెల్లడించింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:01/04/24

DAY - SINGAM SERIES Dr No:233
1st Prize Rs.100000/- 562886
2nd Prize Rs.7000/- 00755
3rd Prize Rs.3500/-
07831 18557 18943 34526 47854
49886 62370 68096 73189 76288
4th Prize Rs.200/-
1665 1753 2555 2569 4820 5410 5670
6573 9416 9672
5th Prize Rs.100/-
0365 1012 2496 4160 5194 5314 6300
6378 7800 9627
6th Prize Rs.50/-
0021 1698 3058 4842 6599 8199 9391
0066 1774 3123 4923 6619 8305 9550
0130 1820 3226 4957 6726 8356 9648
0203 1938 3604 5032 6787 8391 9665
0468 2006 3833 5325 6994 8404 9758
0515 2113 3906 5362 7070 8498 9766
0667 2142 3913 5472 7144 8538 9783
0959 2250 3958 5597 7613 8608 9802
0994 2405 3968 5751 7889 8627 9828
1015 2581 4156 5786 7935 8719 9894
1023 2615 4191 5952 7940 8720
1084 2641 4229 6208 7957 8792
1149 2713 4314 6221 7963 8930
1327 2809 4341 6366 8018 9145
1611 2960 4737 6534 8132 9365

DAY - KUIL SERIES Dr No:233
1st Prize Rs.100000/- 425585
2nd Prize Rs.7000/- 43025
3rd Prize Rs.3500/-
08090 08311 08802 26471 30606
36969 38107 74380 75923 99020
4th Prize Rs.200/-
0226 0343 3187 3240 4118 5416 6871
7440 7924 8082
5th Prize Rs.100/-
1374 1435 1669 2202 3424 3649 6137
6378 7087 7433
6th Prize Rs.50/-
0038 1061 1978 3744 5261 6464 8706
0093 1137 1989 3831 5376 6480 8908
0163 1214 2126 3973 5396 6494 8922
0174 1238 2196 4011 5430 6525 9105
0371 1252 2733 4026 5455 6586 9136
0591 1332 2740 4122 5606 6734 9329
0681 1436 2769 4166 5619 6761 9373
0688 1702 2813 4430 5787 6771 9778
0694 1754 3011 4481 6034 6792 9935
0786 1756 3065 4674 6189 6819 9978
0966 1860 3098 4701 6197 6822
0978 1864 3296 4899 6346 7229
0989 1866 3304 4945 6351 7260
1018 1942 3633 4958 6420 7556
1038 1949 3712 5232 6445 7745

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:01/04/24

DAY - ROSA SERIES Dr No:233
1st Prize Rs.100000/- 192372
2nd Prize Rs.7000/- 92805
3rd Prize Rs.3500/-
03953 09647 22130 30833 39591
64361 72184 73073 86463 92109
4th Prize Rs.200/-
1416 3152 3561 4274 4852 4996 5338
7772 7890 8383
5th Prize Rs.100/-
0493 1348 4127 4466 5064 5176 6251
7165 8505 9327
6th Prize Rs.50/-
0081 1892 3547 4888 7147 8255 9624
0152 2042 3821 5027 7216 8470 9652
0220 2298 3943 5477 7219 8700 9674
0363 2319 3948 5811 7242 8704 9680
0514 2347 3957 5862 7245 8839 9717
0763 2417 4085 5884 7323 8939 9732
0774 2584 4105 5939 7615 9014 9736
0824 2754 4455 5964 7642 9190 9754
1139 2970 4469 6041 7704 9193 9858
1235 3064 4510 6360 7791 9311 9884
1242 3066 4519 6405 7795 9332
1383 3098 4616 6671 7832 9402
1453 3329 4666 7000 7836 9428
1464 3361 4700 7002 7987 9431
1467 3458 4781 7083 8140 9498

DAY - DEAR SERIES Dr No:233
1st Prize Rs.100000/- 387384
2nd Prize Rs.7000/- 57638
3rd Prize Rs.3500/-
09544 19345 21129 32316 33685
36657 52296 85879 89744 90770
4th Prize Rs.200/-
1251 1779 2052 2827 3556 3878 5457
7564 9596 9986
5th Prize Rs.100/-
0286 0435 1583 1842 2278 2368 2533
3921 4337 6434
6th Prize Rs.50/-
0052 2156 3681 4898 6187 7540 9342
0547 2182 3844 4910 6198 7739 9448
0741 2196 4321 5031 6319 7751 9482
0750 2480 4368 5060 6368 8057 9511
0881 2549 4403 5208 6433 8487 9571
0903 2631 4434 5246 6497 8548 9731
0935 2810 4484 5402 6645 8561 9746
1074 2962 4502 5403 6664 8565 9776
1211 3001 4515 5466 6832 8632 9972
1305 3043 4552 5512 6881 8642 9988
1606 3083 4652 5519 6926 8904
1662 3144 4685 5541 6989 8967
1705 3293 4729 5553 7260 9026
1839 3301 4745 5922 7315 9251
2141 3543 4769 6183 7529 9319

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:01/04/24

DAY - THANGAM SERIES Dr No:233
1st Prize Rs.100000/- 848637
2nd Prize Rs.7000/- 84798
3rd Prize Rs.3500/-
10349 48440 54505 75474 77031
80529 81944 82037 93499 99175
4th Prize Rs.200/-
2395 2830 5142 5351 5465 6162 6499
8053 8553 8952
5th Prize Rs.100/-
0113 0357 0605 1687 1857 6890 7488
7767 8814 9298
6th Prize Rs.50/-
0048 1220 3977 5279 6908 8021 9327
0073 1495 4200 5367 7171 8138 9376
0191 1555 4306 5460 7186 8164 9635
0247 1841 4393 5488 7291 8239 9649
0283 2072 4405 5517 7295 8343 9652
0334 2110 4571 6009 7430 8482 9653
0401 2233 4703 6282 7637 8488 9668
0543 2302 4711 6288 7638 8494 9692
0664 2584 4779 6366 7702 8684 9707
0769 3205 4871 6388 7710 8743 9787
0790 3318 4888 6490 7823 8836
0816 3373 4942 6601 7869 8840
0904 3552 5153 6637 7890 8920
1153 3836 5166 6690 7897 9031
1177 3896 5264 6896 7938 9268

DAY - VAIRAM SERIES Dr No:92
1st Prize Rs.50000/- 321838
2nd Prize Rs.7000/- 58863
3rd Prize Rs.3500/-
02259 02592 05429 08870 28513
37855 38588 60795 70901 77311
4th Prize Rs.200/-
0156 0330 1826 2817 6552 6581 6802
7331 7869 9906
5th Prize Rs.100/-
0043 0077 1138 3191 3364 3741 4246
4772 5218 7298
6th Prize Rs.50/-
0115 1997 3657 5022 6265 7859 9228
0196 2004 3716 5119 6643 7980 9318
0212 2014 3827 5227 6654 8006 9325
0419 2026 3844 5304 6690 8013 9402
0621 2063 3904 5306 6838 8077 9464
0721 2241 4166 5454 7007 8080 9484
0903 2270 4225 5584 7052 8269 9574
1009 2282 4252 5598 7132 8272 9746
1028 2388 4265 5613 7371 8330 9815
1458 2637 4521 5680 7492 8450 9946
1464 2672 4562 5829 7522 8523
1663 2685 4728 5857 7615 8570
1734 3354 4964 6105 7625 8717
1785 3557 4997 6170 7634 8848
1800 3588 5008 6241 7729 9081

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:01/04/24

DAY - NALLANERAM SERIES Dr No:233
1st Prize Rs.50000/- 541727
2nd Prize Rs.7000/- 16890
3rd Prize Rs.3500/-
00886 06148 06242 23201 31923
34021 61040 84859 89380 97330
4th Prize Rs.200/-
0622 0930 1740 1797 3007 6323 6359
6846 8697 8715
5th Prize Rs.100/-
0876 1224 2020 2418 3207 4403 4850
6457 9206 9493
6th Prize Rs.50/-
0138 1758 2995 4210 5635 6953 8874
0246 1908 3002 4262 5676 6983 9091
0267 1959 3129 4885 5851 7024 9249
0459 1961 3281 5145 5971 7277 9284
0477 1963 3324 5183 5998 7303 9307
0554 1984 3348 5211 6027 7317 9354
0804 1993 3533 5232 6168 7368 9562
0855 2471 3704 5340 6246 7460 9573
1082 2512 3713 5382 6342 7572 9627
1159 2523 3752 5390 6648 7812 9977
1396 2688 3843 5457 6687 7946
1397 2692 3905 5524 6715 8006
1679 2753 4002 5542 6797 8102
1684 2877 4061 5604 6841 8466
1723 2895 4187 5610 6899 8748

DAY - MANI SERIES Dr No:92
1st Prize Rs.50000/- 913688
2nd Prize Rs.7000/- 46533
3rd Prize Rs.3500/-
09437 09958 17380 30457 33674
34291 45833 66887 76105 99002
4th Prize Rs.200/-
1978 4342 4554 5558 6144 6314 6698
6756 6816 6869
5th Prize Rs.100/-
1614 2239 2504 4294 5789 6308 7768
8769 9127 9491
6th Prize Rs.50/-
0148 1005 2894 4933 6497 7775 9229
0176 1035 3191 5039 6606 8006 9274
0203 1233 3290 5098 6713 8312 9301
0395 1290 3488 5103 6724 8447 9370
0419 1345 3508 5287 6782 8510 9505
0458 1506 3654 5328 6823 8536 9519
0493 1703 3807 5454 6838 8649 9600
0495 1706 3863 5484 6867 8661 9757
0546 1768 4022 5553 6949 8746 9810
0573 2227 4126 5721 7066 8767 9811
0615 2459 4352 5795 7268 8782
0662 2467 4408 5931 7305 8832
0770 2497 4581 6142 7314 8902
0876 2660 4596 6229 7425 8954
0970 2736 4876 6484 7766 9124

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:01/04/24

DAY - KUMARAN SERIES Dr No:233
1st Prize Rs.50000/- 522659
2nd Prize Rs.7000/- 36933
3rd Prize Rs.3500/-
03491 10666 21829 31268 45297
68224 71077 82183 83445 92628
4th Prize Rs.200/-
1397 2498 3240 3405 3857 5271 6400
8203 8723 9196
5th Prize Rs.100/-
3108 3570 4826 5115 6576 6949 8117
8694 9365 9525
6th Prize Rs.50/-
0148 1778 3249 5047 5945 7306 8794
0150 1819 3727 5077 5964 7396 8823
0499 1869 3945 5114 5972 7413 8980
0550 1894 3957 5185 6189 7441 9084
0833 2077 4136 5187 6264 7665 9618
0945 2086 4138 5283 6322 7766 9642
1103 2196 4395 5462 6341 7814 9692
1248 2209 4441 5541 6351 8110 9725
1465 2378 4509 5655 6433 8171 9749
1692 2550 4599 5662 6616 8312 9787
1709 2621 4769 5724 6876 8330
1711 2646 4778 5738 6947 8336
1736 2768 4819 5867 7159 8497
1737 2838 4827 5877 7172 8560
1754 3170 4968 5926 7190 8635

DAY - VISHNU SERIES Dr No:233
1st Prize Rs.50000/- 532912
2nd Prize Rs.7000/- 58489
3rd Prize Rs.3500/-
00169 42503 46450 67461 74082
77472 79885 86248 88346 97474
4th Prize Rs.200/-
0827 2121 3510 4927 5047 6191 6952
7808 7852 9133
5th Prize Rs.100/-
1015 1390 1486 1705 3876 5622 5859
7113 8295 8303
6th Prize Rs.50/-
0119 1192 3222 5573 6369 7440 9209
0227 1245 3392 5650 6547 7544 9263
0259 1555 3450 5743 6608 7692 9277
0292 1929 3701 5757 6609 7779 9552
0387 1957 4267 5779 6651 7997 9660
0475 1999 4285 5837 6654 8009 9688
0531 2012 4365 5865 6665 8033 9691
0540 2014 4708 5921 6675 8128 9704
0619 2030 4719 5935 6729 8302 9928
0848 2035 4937 5937 6782 8416 9946
0856 2248 4971 5967 6814 8510
0864 2501 5137 6096 7086 8588
0987 2511 5200 6099 7107 8627
0998 2659 5204 6108 7378 8706
1130 3057 5424 6119 7427 8854

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:01/04/24

DAY - SWARNALAXMI SERIES Dr No:233
1st Prize Rs.50000/- 735437
2nd Prize Rs.7000/- 68663
3rd Prize Rs.3500/-
13574 24896 35831 46846 57218
68111 79117 79816 81509 92427
4th Prize Rs.200/-
0466 0569 1109 1212 1507 1769 2061
5159 5917 7947
5th Prize Rs.100/-
1350 1655 2372 2775 3239 3244 4658
6898 8095 8602
6th Prize Rs.50/-
0158 1839 3026 4499 5539 7512 8820
0279 1870 3030 4597 5779 7532 8827
0289 2153 3216 4608 5955 7772 8914
0331 2171 3358 4654 6250 7790 8933
0416 2219 3408 4917 6413 7797 9190
0463 2242 3620 4924 6421 7842 9392
0758 2279 3710 4942 6442 7914 9545
0814 2281 3788 4971 6486 7919 9724
0939 2305 3894 5008 6618 8315 9767
1394 2480 3937 5040 6726 8389 9793
1398 2707 3977 5175 6851 8503
1583 2742 4285 5262 7087 8509
1639 2804 4367 5331 7191 8707
1680 2946 4429 5390 7345 8728
1733 2963 4487 5460 7487 8771

DAY - LION SERIES Dr No:92
1st Prize Rs.50000/- 178970
2nd Prize Rs.7000/- 45992
3rd Prize Rs.3500/-
12473 23124 34192 45495 56397
67401 67816 78468 89932 91372
4th Prize Rs.200/-
1160 1435 3090 4043 4127 4334 6529
7408 8694 9168
5th Prize Rs.100/-
1150 2170 2905 2963 3328 4001 5628
6636 8505 9463
6th Prize Rs.50/-
0127 1109 2369 4059 5949 7453 8770
0137 1191 2443 4296 5952 7499 8880
0143 1427 2619 4327 6206 7586 8904
0232 1456 2681 4363 6284 7643 9060
0252 1460 2700 4433 6302 7823 9147
0256 1497 3040 4589 6596 7850 9165
0311 1714 3206 5187 6612 7903 9393
0494 1840 3236 5251 6785 8013 9553
0630 1991 3332 5332 6859 8105 9730
0638 1996 3377 5390 6905 8109 9916
0689 2055 3621 5440 6923 8535
0696 2216 3788 5467 6970 8559
0745 2218 3801 5487 7034 8632
0888 2317 3886 5863 7085 8710
0943 2340 3905 5906 7283 8711

# ఆగస్టుకు వాయిదా

>> సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. విచారణ ఆలస్యం కావడానికి గల కారణాలను వివరిస్తూ నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. డిశ్చార్ పిటిషన్ల కారణంగా విచారణ ఆలస్యం అవుతోందని సిబిఐ తరపున సోలిసిటర్ జనరల్ ఏస్వీరాజు కోర్టుకు తెలిపారు. రాజకీయ కారణాలతో విచారణలో జాప్యం జరగకూడదని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు.జగన్ బెయిల్ రద్దు,కేసుల విచారణ తెలంగాణఫా నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలనే పిటిషన్లను కలిపే విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణను ఆగస్టుకు వాయిదా వేసింది.

# అవ్వా! బాగున్నావా!

>> హిందూపురం ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మలు ఉన్నారు. దారి పొడవునా అక్కడక్కడ బస్సును నిలుపుదల చేసి వివిధ వర్గాల ప్రజలతో సిఎం మాట్లాడడం కనిపించింది. బత్తలపల్లి, ముదిగుబ్బ, మండల కేంద్రాల్లో భారీ ఎత్తున జన హాజరు కావడంతో బస్సు యాత్రలో జన సమూహం ఎ క్కడ చూసినా కనిపించింది. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రలో భాగంగా బత్తలపల్లి, రామాపురం, కట్ట కిందపల్లి, రాళ్ల అనంతపురం, ముదిగుబ్బ, ఎస్ఎస్‌పి కొట్టాల, మలకవేముల మీదుగా పట్నం చేరుకున్నారు. అక్కడి నుంచి నడింపల్లి, కాలసముద్రం, ఎర్రదొడ్డి మీదుగా కుట్రగుల్ల చేరుకుని మధ్యాహ్న భోజన విరామం తీసుకున్నారు. భోజన విరామం అనంతరం బయల్దేరి కదిరి పట్టణం చేరుకుని పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

**వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు, నేతలతో భేటీ :**

బత్తలపల్లి మండలం సంజీవపురం వద్ద సిఎం బస చేసిన చోట సోమవారం ఉదయం పలువురు వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు, ఎంపిలు ఇతర నేతలు సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, మాలగుండ్ల శంకర్‌నారాయణ, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర పాఠశాల విద్యా సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ చాకలి రంగన్న, తాడిపత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ పేరం నాగిరెడ్డి తదితర నేతలు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. శింగనమల, అనంతపురం అర్బన్, పుట్టపర్తి, పెనుకొండ, తదితర నియోజకవర్గంలో పార్టీలో అసంతృప్తిలో ఉన్న నేతలతో, టికెట్లు ఆశించి దక ఒకని వారితో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలియవచ్చింది. పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా అందరూ పని చేయాలని, ఏదైనా సమస్య ఉంటే నన్ను కలవచ్చని సిఎం వారికి భరోసా కల్పించినట్లు సమాచారం.

# అందించండి..

>> పింఛన్ దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిఎస్‌కు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఎన్నికల సంఘం నిర్ణయానికి చంద్రబాబుకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. లబ్ధిదారులందరికీ పింఛన్ అందేటట్టు చూడాల్సింది ప్రభుత్వమే అనిచెకప్పారు. నాడు రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2వేలకు చేసింది చంద్రబాబే అని అన్నారు. మరలా అధికారంలోకి రాగానే రూ.4వేల పింఛన్ నేరుగా అవ్వా, తాతల ఇంటికి వచ్చి ఇచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీదే అని అన్నారు.పెన్షన్ దారులెవ్వరూ భయపడాల్సిన పనిలేదన్నారు. కచ్చితంగా మీఇంటికే వచ్చి పింఛన్ ఇస్తారన్నారు.

**అవ్వా,తాతలను అడ్డంపెట్టుకుని జగన్‌రెడ్డి రాజకీయ కుట్ర: నక్కా ఆనంద్‌బాబు**

పార్టీ సీనియర్ నేత టిడిపి అభ్యర్థి నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ, బాబాయిని చంపి ఆ నేరాన్ని చంద్రబాబుపై మోపి గత ఎన్నికల్లో లబ్ధిపొందిన జగన్‌రెడ్డి నేడు అవ్వా,తాతలను అడ్డంపెట్టుకుని రాజకీయ కుట్రలకు తెరలేపారని అన్నారు. అవ్వా తాతలకు పింఛన్ పంపిణీ చేయకుండా చేసి ఆ నిందను చంద్రబాబుపై మోపి రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నారని మండిపడ్డారు.

**రాజకీయ లబ్ధికోసం జగన్‌రెడ్డి డ్రామాలు: మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ ధ్వజం**

మాజీ మంత్రి నెట్టం రఘురామ్ మాట్లాడుతూ, రాజకీయ లబ్ధికోసం జగన్‌రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని, అందుకోసం ఎన్నికల కమిషన్ ఉత్తర్వులను జగన్‌రెడ్డి వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. వలంటీర్లతో పింఛన్ పంపిణీ చేయించవద్దని ఇసి చెప్పింది తప్ప, ఇంటికి వెళ్లి ఇవ్వొద్దని చెప్పలేదన్నారు. కానీ చంద్రబాబే పింఛన్లు పంపిణీ ఆపించారని తప్పుడు ప్రచారాలను వైఎస్సార్సీ నాయకులు చేస్తున్నారని ఆరోపించారు.

**పింఛన్లు మొదలుపెట్టింది టిడిపినే: తెనాలి శ్రావణ్‌కుమార్**

ఏ విషయాన్ని అయినా రాజకీయ లబ్ధికోసం వాడుకోవటంలో వైఎస్సార్సీ పిహెచ్‌డి చేసిందని తాడికొండ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ విమర్శించారు..వలంటీర్లుందరూ మనకార్యకర్తలే.. మనపార్టీ కోసమే పనిచేయాలని మొదటి నుంచి అధికార పార్టీ నాయకులు చెబుతూనేఉన్నారని, అలాగేకొంతమంది మినహా మిగిలిన వాలంటీర్లు వైఎస్సార్సీకి అనుకూలంగా పనిచేసి నేడు సస్పెండ్ అయి ఇంట్లో కూర్చురన్నారని అన్నారు.ఇవన్నీ ఎన్నికల కమిషన్ గమనించిందన్నారు.. అందుకే వాళ్లతోపెన్షన్ల పంపిణీ చేయించవద్దని ఈసీ ఆదేశాలిచ్చిందన్నారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు పెన్షన్ల పంపిణీలోప్రత్యామ్నా విధానాలు చూడాల్సిన బాధ్యత సిఎస్‌పై ఉందన్నారు. సచివాలయ సిబ్బందితో పెన్షన్లు పంపిణీ చేయించవచ్చని అన్నారు.కార్యక్రమంలో మాజీ మంత్రులు దేవినేని ఉమా, కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎంపి కొనకళ్ల సత్యనారాయణ, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జిలు వర్ల కుమార్‌రాజా, జూలకంటి బ్రహ్మారెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, బోడెప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, గల్లా మాధవి, టీడీపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, బుచ్చిరాం ప్రసాద్, నాదెండ్ల బ్రహ్మం, చిట్టాబత్తిన చిట్టిబాబు, కోడూరు అఖిల్, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 02-04-24 మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం
ఫాల్గుణమాసం, ఉత్తరాయనం,
శిశిరఋతువు, బహుళ పక్షం,
అష్టమి రా. 08:10 పూర్వాషాఢ రా. 10:48
వ1. ఉ. 08:38 - 10:12
దు. రా. 11:25 – 12:14
రాహుకాలం. మ. 03:00 - 04:30
శుభసమయం - లేదు.

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన వ్యక్తుల పరిచయం. శిరో వేదన కలుగుతుంది.

**వృషభ:** సోదరుల నుంచి ధనలాభం పొందుతారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**మిథునం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఇల్లు మారతారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**కర్కాటకం :** ఆర్థిక వ్యవహారాలు పరిరక్షించుకోవడం కష్టం అవుతుంది .

**సింహం:** ఇతరుల విషయాల్లో జోక్యం వద్దు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**కన్య:** శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**తుల :** ముఖ్య వ్యవహారాలలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. కార్య జయం.

**వృశ్చికం:** కుటుంబం క్షేమం కోసం ఆలోచిస్తారు. వాహన అమ్మకం, కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** బంధువులను కలిసి, ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మకరం :** సోదరుల నుంచి ధనలాభం పొందుతారు. పొగడ్తలకు పొంగిపోవద్దు.

**కుంభం:** ఇంటా బయటా ఏర్పడిన సమస్యలు తొలగును. ఆర్థిక లావాదేవీలు అనుకూలం.

**మీనం :** ఇతరుల నుండి సహాయం అందుకుంటారు. ముఖ్య విషయాలు గ్రహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# ప్రభుత్వ పనితీరు "మేమంతా సిద్ధం" ప్రజా స్పందనే నిదర్శనం

## - "ఎక్స్"వేదికగా సిఎం జగన్ ట్వీట్

**విజయవాడ,ఏప్రిల్1, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పనితీరుకు "మేమంతా సిద్ధం" అని ఏపీ సీఎం జగన్ వేదికగా "ఎక్స్" వేదికగా ట్వీట్ చేసారు.సీఎం జగన్ "మేమంతా సిద్ధం" పేరిట బస్సు యాత్రను నిర్వహిస్తున్నారు.ఈ యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందనే లభిస్తోంది.ఎప్పటికప్పుడు తన బస్సు యాత్ర విశేషాలను సీఎం జగన్ తన "ఎక్స్'లో ట్వీట్ చేయడం ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నారు. విద్యా,వైద్యం,మహిళా,ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ అగ్రవర్ణ పేదల సంక్షేమం కోసం మనం అమలు చేసిన పథకాలు ప్రయోజనాలు అందరికి అందుతున్నాయి,.వారు సంతోషంతో ఈ విషయం చెబుతుంటే మరింతగా వారికి సేవా కార్యక్రమాలందించలనే ఆకాంక్ష పెరుగుతుందన్నారు.సంతృప్త స్థాయిలో మనం పథకాలు అందరికి అందిస్తున్నామన్నారు.వారితో తాను మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగం ఇంటరాక్ట్ అవుతుంటే ఎంతో ఫీడ్ బ్యాక్ లభిస్తోందన్నారు.ప్రజలు తమ జరుగుతున్న మేలు చెబుతున్నారు.కావాల్సి నవి అడుగుతున్నారు.పేదరికాన్ని నిర్మూలించాలనే దిశలో మన పాలన సాగుతుంది.ప్రజలకు మెరుగైన రీతిలో ఈ ఎన్నికల సందర్భంలోను కొన్ని వాగ్దానాలను చేస్తామన్నారు.వాటన్నింటిని అమలు చేస్తామన్నారు.తాను పాదయాత్రలో ప్రజల కష్టాలను గమనించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసానన్నారు. ప్రజల ద్వారా నేరుగా తెలుసుకున్న సమస్యలు,అవసరాలను అనుసరించే నవరత్నాలు అమలు చేస్తామన్నారు.విద్యా,వైద్యం,వ్యవసాయం.మహిళా,.మైనార్టీ సంక్షేమం వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేసామన్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో రూ.25లక్షల వరకు ఉచిత వైద్యసేవల అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఇంటి ముంగిటకే పరిపాలనా వ్యవస్థ,.విద్యా,వైద్యం వంటి సదుపాయాలు తెచ్చామన్నారు.ఫస్ట్ తారీఖు వస్తే తెల్లవారు జాముననే లేపి అవ్వతాతలకు పెన్షన్లు అందించే దిశలో గ్రామ వాలంటీర్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చామన్నారు.ఈ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని దుష్టశక్తులు ప్రయత్నిస్తున్నా యన్నారు. పెన్షదారులందరికి పెన్షన్ అందు తుందన్నారు. అవినీతి రహితంగా పార దర్శకంగా అయిదేళ్ళగా సాగుతున్న మన పరిపాలనకు మెచ్చి, మన వెంటనే జనం ఉంటున్నారన్నారు.

# వైఎస్సార్సీకి అనుకూలంగా మారినఇంటర్ విద్యాశాఖాధికారులు

- ప్రభుత్వ జూ.,కళాశాలలో అడ్మిషన్లు పెంచాలనే నెపంతో ప్రభుత్వ ప్రచారం - నేటి నుంచి జూనియర్ లెక్చరర్లు చేపట్టబోయే 'ఇంటింటి కార్యక్రమం'ను వెంటనే నిలుపుదల చేయాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి మాజీ ఎంపి 'కనకమేడల' లేఖ



**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారులు వైసిపికి అనుకూలంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నారంటూ పేర్కొంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి టిడిపి రాజ్యసభ మాజీ సభ్యుడు కనకమేడల రవీంద్ర సోమవారం లేఖరాశారు.టీచర్- పేరెంట్ సమావేశాలు, సర్టిఫికెట్ల పంపిణీ పేరుతో అధికార పార్టీకి అనుకూలంగా అధికారులు నిర్ణయాలు చేస్తునాన్నరని తెలిపారు.. మార్చిలో పరీక్షలు పూర్తిచేసుకున్న టెన్త్ విద్యార్థుల కుటుంబాలను కలవాలంటూ జూనియర్ లెక్చర్లకు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ శాఖ అదేశాలు జారీ చేసిందన్నారు. ప్రభుత్వ జూనియర్కళాశాల్లో అడ్మిషన్లు పెంచాలనే నెపంతో ప్రభుత్వ ప్రచారం మొదలెట్టారన్నారు.. అమ్మఒడి, జగనన్న గోరుముద్ద లాంటి పథకల గురించి కుటుంబ సభ్యులకు చెప్పాలని ఆదేశించారన్నారు. ఇలాంటి రకమైన ప్రచారం గతంలోఎన్నడూ, ఎవరూ చేయలేదని పేర్కొన్నారు.. 6.3 లక్షల మంది విద్యార్థుల కుటుంబాలను ప్రభావితం చేయాలనేది అధికారపార్టీ లక్ష్యంగా కన్పిస్తోందని లేఖలో పేర్కొన్నారు. రాజకీయ స్వలాభం కోసం ప్రభుత్వం సేవలు వాడుకుంటున్నారని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులతో ఇలాంటి పనులు చేయించటం తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. ఏప్రిల్2 నుంచి మే13 వరకు జూనియర్ లెక్చరర్లు చేపట్టబోయే ఇంటింటి కార్యక్రమాన్ని వెంటనే నిలుపుదల చేయాలని కోరారు.. రాజకీయ ప్రేరేపితమైన ఇలాంటి కార్యక్రమాల రూపకల్పనకు కారకులైన విద్యా శాఖాధి కారులపై తగిన చర్యలు తీసుకోవాలని కనకమేడల విజ్ఞప్తి చేశారు.

# తెలుగురాష్ట్రాల నుంచి వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్లో తెలుగు రాష్ట్రాలతోపాటు దక్షిణాది నుంచి తూర్పు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పలు ప్రత్యేక రైలు సర్వీసులను జూన్ ఆఖరు వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**విశాఖ-తిరుపతి-విశాఖ ప్రత్యేక రైళ్లు :** విశాఖపట్నం నుంచి తిరుపతి వె ళ్లే నెంబర్ 08583 ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు ఈ నెల 01 నుంచి జూన్ 24 వరకు ప్రతి సోమవారం సాయంత్రం 7:00 గంటలకు బయల్దేరి మంగళవారం ఉదయం 9:15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584 ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు ఈ నెల 02 నుంచి జూన్ 25 వరకు ప్రతి మంగళవారం రాత్రి 09:55 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 10:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు మార్గమధ్యంలో దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి.

**విశాఖ-సికింద్రాబాద్-విశాఖ ప్రత్యేక రైళ్లు :** విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 ప్రత్యేక ఎక్స్ప్రెస్ రైలు ఈ నెల 03 నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 7:00 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి, గురువారం ఉదయం 9:05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక ఎక్స్ప్రెస్ ఈ నెల 04 ను ంచి జూన్ 27 వరకు ప్రతి గురువారం సాయంత్రం 7:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి శుక్రవారం ఉదయం 9:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్; కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో నిలుస్తాయి.

**విశాఖ-కర్నూలు-విశాఖ ప్రత్యేక రైళ్లు :** విశాఖపట్నం నుంచి కర్నూలు సిటీ వెళ్లే న ఎంబర్ 08585 ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు ఈ నెల 02 నుంచి జూన్ 25 వరకు ప్రతి మంగళవారం సాయంత్రం 5:35 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి, బుధవారం మధ్యాహ్నం 1:25 గంటలకు కర్నూలు సిటీ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు సిటీ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08586 ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు ఈ నెల 03 నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 3:30 గంటలకు కర్నూలు సిటీ నుంచి బయల్దేరి, గురవుఆరం ఉదయం 9:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి,మిర్యాలగూడ, నల్గొండ, మల్కాజిగిరి, కాచిగూడ, ఉందానగర్, షాద్నగర్, జడ్చర్ల, మహబూబ్నగర్, వనపర్తిరోడ్, గద్వాల స్టేషన్లలో నిలుస్తాయి.

**విశాఖ-బెంగుళూరు-విశాఖ ప్రత్యేక రైళ్లు :** విశాఖపట్నం నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 08543 ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు ఈ నెల 07 నుంచి జూన్ 30 వరకు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:55 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో బెంగుళూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08544 ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు ఈ నెల 08 నుంచి జులై 01 వరకు ప్రతి సోమవారం మ ధ్యాహ్నం 3:50 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి మంగళవారం మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖ పట్నం చేరుకుంటుంది. ఈ రైలు మార్గమధ్యంలో దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్పేట్, కుప్పం, బంగారుపేట, కృష్ణరాజపురం, స్టేషన్లలో నిలుస్తాయి.

# దేశవ్యాప్తంగా 'పింఛన్ దొంగ జగన్' రెండోస్థానంలో ట్రెండ్

**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశవ్యాప్తంగా 'పెన్షన్ దొంగ జగన్' హాష్ట్యాగ్ 2వ స్థానంలో ట్రెండ్ అవుతోంది.. వేల కోట్ల బిల్లులు సొంతవారికి చెల్లించుకుని, ఇంటి ఇంటికీ పెన్షన్ వెళ్లకుండా రాష్ట్రవ్యాప్తగా అవ్వా,తాతలను ఇబ్బంది పెట్టిన జగన్ కుట్ర బయటపడింది.. అంటూ నెటిజన్లు ట్వీట్లు చేస్తున్నారు. ఇపుడీ హాష్ట్యాగ్ విపరీతంగా వైరల్ అవుతోంది.

# సేవచేయాలంటే మంచి మనసు కూడా ఉండాలి: లోకేష్ 'సెల్ఫీ' స్పందన



**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాసేవ చేయాలంటే అధికారం ఒక్కటే సరిపోదని, పదిమందికి సాయపడాలన్న మనసుకూడా ఉండాలని లోకేష్ పేర్కొన్నారు. తాడేపల్లికి చెందిన ఈ దివ్యాంగ సోదరుడి పేరు కోడె కోటేశ్వరరావు, సొంతకాళ్లపై నిలబడి కుటుంబాన్ని పోషించుకుంటాననంటే,, కొద్ది నెలల క్రితం తోపుడుబడి ఇచ్చాను.. ఇలాంటి వేలాది మందికి గత అయిదేళ్లుగా నేను చేయూతనిచ్చానని లోకేష్తెలిపారు.. మహిళల స్వయం ఉపాధి శిక్షణతోపాటు కుట్టుమిషన్లు ఇచ్చా.. తాగునీటికి ఇబ్బంది పడుతున్నామంటే ట్యాంకర్లు ఏర్పాటుచేశా... 29 సంక్షేమ కార్యక్రమాలను అయిదేళ్లుగా సొంత నిదులతో అమలు చేస్తున్నానంటూ ఆయన పేర్కొన్నారు. పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే, నేనుచేసిన పనుల్లో పదోవంతైనా సాయం చేశారా? అని ప్రశ్నించారు. మీరుచేసింది ఏంటంటే. సిఎం ఇంటివద్ద ఇరుకుగా ఉందని పేదల ఇళ్లు కూల్చేశారు.. ఇప్పటం, ఆత్మకూరులో రోడ్డు విస్తరణ పేరతో బుల్డోజర్లను పంపి పేదల బతులకులను రోడ్డు పాల్జేశారన్నారు. సేవచేయడమంటే కోర్టుల్లో కేసులు వేసి అభివృద్ధిని అడ్డుకోవటం , పైసాపైసా కూడబెడిట్ట కట్టుకున్న పేదల గూళ్లు కూల్చివేయటం కాదు కరకట్ట కమల్హాసన్.. అంటూ నారా లోకేష్ సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.



# రెండో ఘాట్లో పిట్టగోడనెక్కిన ఆర్టీసి బస్సు - తప్పిన ప్రమాదం

**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుండి తిరుమలకు ప్రయాణీకులతో వస్తున్న అలిపిరి డిపో ఆర్టీసి బస్సు ఘాట్లో అదుపుతప్పి పక్కనే ఉన్న రైలింగ్ పిట్టగోడపైకెక్కింది. ఆర్టీసి బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సు బ్రేక్లు వేసి నియంత్రించడంతో పెను ప్రమాదం తప్పింది. కొంచెం ముందుకు వెళ్ళివున్నా 40అడుగుల లోయలోకి దూసుకెళ్ళేది. అలిపిరి డిపో ఆర్టీసి బస్సు సోమవారం మధ్యాహ్నం తిరుమలకు వస్తుండగా వినాయకుని గుడి దాటిన తరువాత ఘాట్రోడ్డుపై ఏదో వాహనం ఇంజిన్ ఆయిల్ లీకైంది. బస్సు కొంత వేగంతో వస్తుండటంతో ఆయిల్పై చక్రాలు అదుపుతప్పింది. వెంటనే పరిస్థితిని గమనించిన బస్సు డ్రైవర్ బస్సును పక్కకు మళ్ళించి పిట్టగోడ రైలింగ్ ను ,చెట్టును ఢీ కొని ఆగిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి చిన్నపాటి గాయాలు కూడా కాలేదు. ఇటీవల టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఘాట్రోడ్లపై రక్షణగోడలను ఎత్తు పెంచడం, మరింత పటిష్టంగా నిర్మించడంతో ఆర్టీసి బస్సు ప్రమాదంనుండి బయటపడేందుకు దోహద పడింది. ఈ విషయంపై అలిపిరి డిపో మేనేజర్ హరిబాబు కూడా సమాచారం తెలుసుకుని డ్రైవర్ సమయస్ఫూర్తిని అభినం దించారు. అంతగేగాక దేవదేవుడు శ్రీవారే తమను కాపాడ ాడంటూ భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# విభూదీశుని అలంకరణలో మృత్యుంజయస్వామి

## - పరవశించిన భక్తజనం

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయుస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి షోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు.

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఏర్పాట్లను ఆలయ ఇఓ ఎస్వి నాగేశ్వరరావు,డెప్యూటీ ఇఓ ఏకాంబరం, ఎసి మల్లికార్జున్ ప్రసాద్,ఎఇఓలు ధనపాల్ తదితరులు పర్యవేక్షించారు.



విభూదీశుని అలంకరణలో మృత్యుంజయస్వామివారు దర్శనం

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలు రైళ్ల రద్దు

## - మరికొన్ని పాక్షికరద్దు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 01 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే హైదరా బాద్ డివిజన్ ఉందా నగర్- ద్రోణాచలం సెక్షన్లో జరుగుతున్న రైలు మార్గం పనుల కారణంగా సికింద్రాబాద్-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో తిరిగే పలు రైళ్లను ఏప్రిల్ మాసంలో నెల రో జులపాటు రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మహబూబ్ నగర్-మాన్యంకొండ-దేవరకద్ర స్టేషన్ల మధ్య రైలు మార్గం పునర్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టినందున గుంతకల్లు నుంచి భోధన్ వె ళ్లే నెంబర్ 07671 ప్రత్యేక ఎక్స్ప్రెస్ను సోమవారం నుంచి ఈనెల 30 వరకు రద్దు చేయడంతోపాటు, బోధన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07275, కాచిగూడ ను ంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07670 ప్రత్యేక ఎక్స్ప్రెస్ రైలు సర్వీసులను నేటి ( ఈ నెల 02) నుంచి మే 01 వరకు రద్దు చేశారు. అలాగే క ఆచిగూడ-రాయచూరు-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07477/78 ప్రత్యేకరైలు సర్వీసులను ఈ నెల 02, 04, 06, 07, 09, 11, 13, 14, 16, 18, 20, 21, 23, 25, 27, 28, 30 తేదీల్లో జడ్చర్ల-రాయచూరు-జడ్చర్లల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# తిరుమల సమాచారం

## 17న శ్రీరామనవమి ఆస్థానం -18న పట్టాభిషేకం



**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భ వించారనే పురాణగ్రంథాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈనెల 17వతేదీ బుధవారం శ్రీవారిఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 18న శ్రీరామ పట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వ హించనున్నారు. 17వతేదీ బుధవారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. ఇందులో పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 7గంటల నుంచి 9వరకు హనుమంతవాహనసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత అదేరోజు రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారు వాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా సాయంత్రం ఆలయంలో జరిగే సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది. 18వతేదీ గురువారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారు వాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

## గోవిందుని సన్నిధిలో రుగ్వేద పారాయణం ప్రారంభం

**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోపల రంగనాయకుల మండపంలో సోమవారం రుగ్వేద పారాయణం ప్రారంభమైంది. ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ ఆధ్వర్యంలో 12మంది నిష్ణాతులైన వేదపండితులు ఈ పారాయణం చేశారు. లోకకళ్యాణార్థం ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ 2020 ఏప్రిల్ 11వతేదీ నుండి టిటిడి చతుర్వేద పారాయణం ప్రారంభించింది. మొత్తం నాలుగువేదాల్లోని ఐదుశాఖలు మూలం పారాయణం చేశారు. ఇప్పటివరకు మూడుదఫాలు చతుర్వేద పారాయణం పూర్తిచేసి, మళ్ళీ 4వ దఫా నేటినుండి రుగ్వేద పారాయణం ప్రారంభించారు. ప్రతిరోజూ ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు తిరుమలేశుని ఆలయంలోపల రంగనాయకుల మండపంలో ఈ పారాయణ కార్యక్రమం నిర్వహిస్తారు. డాక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మ పర్యవేక్షణలో జరుగుతుంది.

## కలియుగంలో భగవన్నామస్మరణతోనే ముక్తిదాయకం

### - అహోబిలం పీఠాధిపతి రంగనాథయతీంద్ర



**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగంలో ప్రజలు భగవంతుని నామస్మరణతోనే మోక్షం లభిస్తుందని అహోబిలం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర దేశికన్ అనుగ్రహించారు, లోకక్షేమం కోసం దివ్యక్షేత్రం తిరుమలలో నిత్యం అనేక రకాల పారాయణం జరిపించడం శుభకరమన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిని మరింతగా ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు మంచివన్నారు. సామాన్యభక్తులకోసం తిరు మల ఆలయంలో కల్పిస్తున్న దర్శనాలు అభినందనీయమన్నారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో పీఠాధిపతి రగంనాథయతీంద్ర దేశికన్ తన శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. మహద్వారం వద్ద స్వామికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఇస్తికపాల్తో స్వాగతం పలికారు. ఆలయంలోపల ధ్వజస్తంభం మొక్కిన మహాదేశికన్స్వామి ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఇష్టదైవం వెంకన్నకు పరదాలు

### - నేడు వినియోగించేందుకు సమర్పించిన మణి



**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే ఆయన వృత్తిరీత్యా టైలర్.అంతకంటే ఆయన కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రియభక్తుడు. ఆయన తిరుపతికి చెందిన పరదాల మణి. ప్రతి ఏటా స్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగిన రోజు ఆలయంలోపల పలు ద్వారాలు, న ా ్వ ి ు ఎ ా రి రాములవారివేడ, కులశేఖరవడి గడపలకు పరదాలు అలంకరించేందుకు ఈయన పరదాలు సమర్పిస్తారు. ఆలయం శుద్ధిచేసిన తరువాత అప్పటి వరకు వినియోగించిన పరదాలు తొలగించి మణి ఇచ్చిన నూతన పరదాలను అలంకరిస్తారు. ఇలా ఏటా నాలుగుదఫాలుగా స్వామివారిసేవలో మణి తరిస్తారు. మంగళవారం (నేడు)జరిగే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సేవకు ముందు సోమవారం ఈ పరదాలను తిరుమలకు తీసుకువచ్చి ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపుగా వెళ్ళి ఆలయ అధికారులకు అందజేశారు. ఈ జన్మకు స్వామివారి సేవలో తరించే భాగ్యం కలగడం ఆనందంగా ఉందన్నారు.

## దేవస్థానానికి మఠం తరపునే ఆభరణాలు తయారు

### -గుప్తనిధుల కోసం తవ్వకాలు జరగలేదు

### -అహోబిలం పీఠాధిపతి రంగనాథ మహాదేశికన్

**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్య క్షేత్రం అహోబిలం దేవస్థానంలో స్వామివారికి మఠం తరపునే ఆభరణాలు తయారుచ ేయించామని, దేవస్థానం ఎలాంటి ఆర్థిక సాయాన్ని మఠం పొందదని అహోబిలం పీఠాధిపతి రంగనాథ యతీంత్ర మహాదేశికన్ స్పష్టం చేశారు. దేవస్థానంలో గుప్తనిధుల కోసం ఎప్పుడూ ఎలాంటి తవ్వకాలు జరగలేదని ఆయన తేల్చేశారు. టిటిడి మాజీ ఆలయ ప్రధాన అర్చకులు రమణదీక్షితులు ఇలాంటి ఆరోపణలు ఎందుకు చేశారనేది తెలియదని అసహనం చెందారు. దేవస్థానంకు మఠం తరపున ఆభరణాలు చేయించడం పరిపాటన్నారు. గత ఐదు సంవత్సరాలలో అహోబిలానికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఎప్పుడూ రాలేదని తెలిపారు.

అహోబిల మఠంపై రమణదీక్షితులు చేసిన ఆరోపణలను రంగనాథ మహాదేశికన్ ఖండించారు.

తన శిష్యులతో కలసి సోమవారం తిరుమలకు వచ్చిన స్వామి ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.

వార్త

పొరపాటు చేయకుండా ఉండటానికి ఏకైక మార్గం అనుభవం సంపాదించడం.

-ఎమ్.షాగిన్యాన్

# ప్రకృతితో పరాచకాలొద్దు

తలపాకుతో నువ్వట్లంటే, తలుపు చెక్కతో నేన్నిట్లంటా అన్నట్లుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా వాతావరణంలో ఊహించని మార్పులు వస్తున్నాయి. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టి అన్నట్టుగా ప్రకృతి మానవునిపై పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. వాతావరణంలో వస్తున్న మార్పులతో అటువ్యవసాయ రంగమే కాదు ఇటు సామాన్యుల జీవితాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఒకపక్క గుక్కెడు మంచినీటి కోసం అల్లాడుతుంటే మరొకపక్క అకాల వర్షాలు, వడగండ్లతో ప్రకృతి కొన్ని ప్రాంతాల్లో విరుచుకుపడుతున్నది. ఫలితంగా నోటికొచ్చిన పంట నీటిపాలైపోతున్నది. ఈసారి తెలుగు రాష్ట్రాలకు వడగాల్పుల ముప్పు ఉన్నదని వాతావరణ శాఖ తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాలతోపాటు ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు జారీ చేయడంతోపాటు మరో పదహారు జిల్లాలకు పసుపురంగు హెచ్చరికలు విడుదల చేసింది. మార్చి చివరివారం నాటికే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కొన్ని ప్రాంతాల్లో నలభైమూడు డిగ్రీల సెలియస్‌కు చేరుకున్నది. ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలు ఏస్థాయికి పోతాయోనని ఆందోళన వ్యక్తమవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితులు ఇందుకు భిన్నంగా లేవు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వడగాల్పులు వీస్తున్నాయి. వాతావరణంలో వస్తున్న మార్పులతో ఈ పరిస్థితులు ఏర్పడుతున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు స్పష్టం చేస్తున్నారు. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది,నిందించాల్సింది. మానవుడి పర్యావరణ విధ్వంసం చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణం అవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతున్నదని ఎందరో పర్యావరణ శాస్త్రజ్ఞులు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోయాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి కొన్ని చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు మొదలుపెడితే కొండను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాలు సాగు భూములను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో నిత్యం అన్వేషణ జరుగుతున్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియాజనాభా నూటనలభైఐదు కోట్లకు చేరుకుంటుందని, అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతున్నదని ప్రధానంగా అటవీ సంపద తరిగిపోతున్నదని స్పష్టం చేసింది. భారత్‌లో రోజుకూ 330 ఎకరాలకుపైగా అటవీభూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. రోజురోజుకూ ఆ వినియోగం పెరిగిపోతున్నది. అందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. పెట్రోల్, డీజిల్ లాంటి వాడకం గూర్చి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్న పొగ అన్నీ కలిపి వాయుకాలుష్యాన్ని విపరీతంగా పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత క్రమేపీ పెరుగుతున్నది. ఇదేపరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీరప్రాంతాలు, దీవులతో సహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాటినుంచో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతికగా ప్రకృతి కూడా తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం కారణంగానే సకాలంలో వర్షాలు కురియకపోవడం, అకాలవర్షాలు ఒకే ప్రాంతంలో కుంభవృష్టివి లాంటివి పెరిగిపోతున్నాయి. అంతేకాదు వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు లాంటి ఉపద్రవాలు మానవాళిపై దాడి చేయడం పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా 380పైగా యేటా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాదిమంది ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే పాలకులు తీసుకుంటున్న ముందుజాగ్రత్తల వల్ల ఇటీవల కాలంలో ప్రాణ, ఆస్తి నష్టాలను కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కాని పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా విజృంభిస్తున్న ప్రకృతికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషిచేయాల్సిన అవసరంఉంది.ప్రజల్లో కూడా అవగాహన పెంచాలి.ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భవిష్యత్‌లో భారీ మూల్యం చెల్లించక తప్పదు.

మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు. అతని స్వభావంలో ఉంటుంది.



మహాత్మాగాంధీ

బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు. బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.



జార్జి ఎలియట్

## ప్రజావాక్కు



### విస్తరిస్తున్న యుద్ధమేఘాలు

ఇప్పటికే ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధం గాజా దాటి రఫాను చేరడం ప్రమాదకరం.అంతేకాదు రఫామీదుగా సరఫరా అయ్యే రొట్టెముక్కలు కూడా ఇప్పుడు అక్కడి జనానికి అందకుండాపోయాయి.బహుశాపరిస్థితిఇలాగే కొనసాగితే ప్రపంచంలోని అతిపెద్ద ఆకలి చావులకి నిలయంగా ఇవాళరఫా,గాజానిలవబోతున్నాయి.అయితే ప్రపంచానికి స్వేచ్ఛ సామర్థ్యం నేర్పిన ఫ్రెంచ్ కానీ,మనదేశానికి ప్రాథమిక హక్కులను అందించినఅమెరికా కానీ ఇవాళ నిలబడి చోద్యం చూస్తున్నాయి. బహుశా ఈ దశాబ్దపు అత్యంత అమానవీయ సన్నివేశంగా నిలువబోతున్నది. ఆధిపత్యం రాజ్యమేలుతున్న ఈ సందర్భంలో మనుషుల ప్రాణాలకు వారి జీవించే హక్కుకు ఇంత అభివృద్ధి చెందిన దేశాలు తమఆర్థికవ్యవస్థలనుట్రిలియన్లకోణంలోనే చూస్తున్నాయి.

-భారత అవినాష్, జనగామ

### శుభ్రమైన తాగునీరు అందించాలి

మంచినీరు జీవకోటి జీవించుట కోసం అత్యంత ప్రధానమైనది. తిండి లేకున్నా దోసెడు నీళ్లు తాగి బతకవచ్చు అనే నానుడి కూడా ఉన్నది. బయటి నుండి వచ్చిన ప్రతి వారికి మంచినీళ్లు ఉచితంగా అందించడం ఒక బాధ్యత, సాంప్రదాయం కూడా. కానీ ఇటీవల కాలంలో హోటళ్లలో శుభ్రమైన నీరు పేరుతో మినరల్ వాటర్‌సీసాలను అదనంగా ఖరీదుకు అందిస్తున్నారు. చాలావరకు హోటళ్లలో మినరల్ వాటర్ అడగకముందే టేబుళ్లపై పెడుతున్నారు. మామూలు నీరును అందించడం లేదు. వసతి కోసం వచ్చే వారికి అదనపు ఖరీదుతో మినరల్ వాటర్ సరఫరా చేస్తున్నారు.

-దండంరాజు రాంచందర్‌రావు,హైదరాబాద్

### తూకాలలో మోసాలు ఆగేదెలా?

రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాల్లోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్నాఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టే తూకంబాట్లుకిలో ఉండడం లేదు.ఇకనైనా తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి నిఘావేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఆహార నాణ్యతా తనిఖీలు

నేషనల్ క్రైమ్స్ బ్యూరో ఇటీవల 19 నగరాల్లో ఆహార నాణ్యతపై తనిఖీలు చేసి ఇచ్చిన నివేదికలతో హైదరాబాద్ దేశంలోనే 246 కేసులతో అగ్రస్థానంలో నిలిచిందని, ఇది దేశవ్యాప్త కేసుల్లో 84శాతమని బ్యూరో గణాంకాలతో సహా ప్రకటించడం ఆరోగ్యరంగ నిపుణులను ఆందోళనపరుస్తోంది. అత్యధిక జనసాంద్రత, వేలాది హోటళ్లున్న హైదరాబాద్ ఆహార కల్తీని నిరోధించే అధికారులు కేవలం 30 మంది మాత్రమే ఉన్నారంటే నియంత్రణ పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కల్తీ ఆహారపదార్థాలు మార్కెట్‌లో రాజ్యమేలుతున్నాయి. తయారీదారులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. ఆయా ఆహార పదార్థాలపై తయారీ తేదీ, ముగింపు తేదీని ముద్రించకుండానే విక్రయిస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### దేశంలో తగ్గని పేదరికం

నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి వ్యక్తిగత ప్రతిష్ట కోసం పాకులాడారు. ఆర్భాటపు ప్రచారానికి ప్రాధాన్యత నిచ్చారు. కార్పొరేట్ శక్తులకు దాసోహమంటూ వారి కోసమే పని చేశారు. వారు తమ సంపదను పెంచుకోవడానికి సాయపడ్డారు. పేదలను నిర్లక్ష్యం చేశారు.తన పదేళ్ల పాలనలో వారిని ఎన్నో విధాలుగా ఇబ్బంది పెట్టారు. పేదరికాన్ని నిర్మూలించడంలో పూర్తిగా విఫలమయ్యారు. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల తరువాత ఏర్పడబోయేప్రభుత్వం ఇలా ఉండకూడదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఓటు వేయడం మన హక్కు

పద్దెనిమిది సంవత్సరాల వయస్సు దాటిన వారు సార్వత్రిక ఎన్నికలకోసం ఓటరుగా నమోదు చేసుకోవాలి. యువతీయువకులు తమ సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ఓటు ప్రాధాన్యత గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. అర్హత ఉన్న సభ్యులను ఓటర్లుగా నమోదు చేయించుకోవాలి. గత ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే హైదరాబాద్ వంటి పెద్ద పెద్ద నగరాలలో ఓటింగ్‌శాతం 40శాతం దాటట్లేదు.ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదకరం. ఈసారిఎన్నికల్లో 90శాతం పైగా ఓటింగ్ జరగాలి. ఈ దేశంలో మనం కోరుకుంటున్న ఉచిత విద్య, వైద్యం, సమాన ఉపాధి అవకాశాలు వంటి మార్పులు మన ఓటుతోనే సాధ్యం.

-అరుణ్‌కుమార్, నాగర్ కర్నూల్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆహార వృథాను అరికట్టలేమా?

**ఐక్యరాజ్యసమితి తాజాగా ఆహార వృథా సూచిక నివేదిక 2024 విడుదల చేసింది దీని ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఒకవైపు కోట్లాదిమంది తిండి లేక క్షుద్బాధను అనుభవి స్తుంటే మరోవైపు టన్నుల కొద్దీ ఆహారం వృథా అవుతోందని తాజా నివేదిక స్పష్టంచేసింది. ఈపరిస్థితి అధిగమించడానికి ప్రపంచవ్యాప్తంగా రీటైల్ వినియోగదారులు స్థాయిల్లో తలసరి ఆహార వృథాకు అడ్డుకట్టువేసి 2030 నాటికి పరిమాణాన్ని సగానికిసగం తగ్గించాలన్నది సమితి సుస్థిరాభివృద్ధి కీలకమైనది. ఈ లక్ష్యసాధనలో భారత్‌కు ఇక ఆరు సం॥ల సమయం మిగిలి ఉంది. చట్టాలు ఆశయాలు ప్రకటిస్తే సరిపోదు. క్షేత్రస్థాయి పౌరసమాజంతో సమన్వయం చేసుకొని ముందుకుసాగితేనే ఆహార వృథాను అరికట్టగలుగుతాం.**



రుద్రరాజు

అన్నమో రామచంద్రా ..అంటూ కోట్ల మంది అన్నార్తుల ఆకలి కేకలు ఒక వైపు, ఆహారపు వృథాలు వేరొకవైపు మనకు సర్వత్రా కనిపించే పరిస్థితి. ఆహారం విలువ కొంతమందికే తెలుసు.ఎందుకంటే ఆహారం తినేవారికన్నా దానిని పండించే వారికే దాని విలువ ఎక్కువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్కక్షణం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. దీనినిదృష్టిలో ఉంచుకుని పెద్దలు అన్నం పరబ్రహ్మ స్వరూపం దానిని వృథా చేయకూడదు అని అంటారు. ఈ విషయం తెలిసినప్పటికీ కూడా చాలా మంది దానిని వృథా చేస్తున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక ఉత్పత్తి విధానాల ద్వారా ఆహారఉత్పత్తి మెరుగైనప్పటికీ ఆకలి మరణాలకు మరొక ప్రధాన కారణం ఆహారపు వృథాగా చెప్పవచ్చు.ప్రపంచంలో ఒకవైపు కొందరు ఆకలితో అలమటిస్తుంటే, మరొకవైపు కొందరు నిర్లక్ష్యంగా ఆహార పదార్థాలను వృథా చేస్తున్నారు.ఈ వృథా అనేది భారీ స్థాయిలో నెలకొంది. ప్రపంచవ్యాప్తంగా ఈ ఆహార వృథాల పరిమాణం చూస్తే ప్రతి ఏటా 931 మిలియన్ టన్నులు కాగా, ఇందులో 569మిలియన్ టన్నుల గృహ వ్యర్థాలు(61శాతం),244మిలియన్ టన్నులు ఆహార సేవల వ్యర్థాలు (26శాతం),118 మిలియన్ టన్నుల రిటేల్ ఆహార వ్యర్థాలు(13శాతం) ఉన్నాయని విశ్లేషించారు. ప్రపంచ దేశాల వార్షిక తలసరి వ్యర్థాలు 121కేజీలు ఉండగా, అందులో 74 కేజీలు గృహవ్యర్థాలు, 32కేజీలు ఆహార సేవల్లో వ్యర్థాలు, రిటేల్‌లో 15కేజీల ఆహారం వ్యర్థమవుతున్నది. 68.7 మిలియన్ టన్నుల ఆహారాన్ని వ్యర్థపదార్థంగా ఇంట్లోంచి చెత్తకుప్పలో వేస్తున్నాయని ఐక్యరాజ్యసమితి ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్'ఆహార వ్యర్థాల సూచిక-2021(ఫుడ్ వేస్ట్ ఇండెక్స్ రిపోర్ట్-2021)' నివేదిక బహిర్గతపరిచింది. అంతేకాదు సంపన్న దేశాలతో పాటు నిరుపేద దేశాల్లో సైతం ఆహార వృథా దాదాపు ఒకే స్థాయిలో జరుగుతోందని ఆహార వ్యవసాయ సంస్థ(ఎఫ్ఏఓ)చెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే యేటా దాదాపు 130 కోట్ల టన్నుల ఆహారం వృథా అవుతోంది. జనాభా వినియోగించే ఆహార పరిమాణంలో ఇది దాదాపు మూడోవంతు వృథా అవుతున్న ఆహారం విలువ సుమారు 2.6లక్షల కోట్ల డాలర్లు. ఎఫ్ఏఓ లెక్కల ప్రకారం సంపన్న దేశాల్లో సగటున యేటా 67కోట్ల టన్నుల ఆహారం వృథా అవుతుంటే, పేద దేశాల్లో సగటున 63 కోట్ల టన్నుల ఆహారం వృథా అవుతోంది. మనదేశంలో పెరుగుతున్న జనాభాతోపాటు ఆహారంఉత్పత్తి కూడా అనూహ్యంగా పెరిగింది. అయితే మనదేశంలో ఉత్పత్తి అయ్యే ఆహారంలో 40 శాతం వృథా మట్టిపాలవుతోందని, దాని విలువ ఏడాదికి దాదాపు లక్షకోట్ల రూపాయలని ఐరాస ఆహారవ్యవసాయసంస్థ లోగడే లెక్కగట్టింది. ఆహార ధాన్యాలను భవిష్యత్ అవసరాల కోసం నిల్వచేసుకునేందుకుతగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల చాలాదేశాల్లో దాదాపు 40 శాతం మేరకు తిండి గింజలు వినియోగానికి పనికిరాకుండా నాశనమైపోతున్నాయి. ఈ పరిస్థితి ఆకలి సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.పంటకోతల ఆధునికపరికరాలుఅందుబాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల భారీ స్థాయి ఆహార నష్టం వాటిల్లుతోంది. ప్రత్యేకించి మన దేశంలో వివాహాలు,సామాజిక వేడుకలు వంటి సందర్భాలలో వృథా కాబట్టేఆహార పదార్థాలు పరిమాణాలు మనం చూస్తునే ఉన్నాం. ఆహార పదార్థాల వృథాను సమర్థంగా అరికట్టగలిగితే ఆకలి సమస్యను చాలావరకు అరికట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు.ఎందుకంటే ఆహారవృథాలను అరికడితే ఆహార ఉత్పత్తిని చేపట్టినట్టే. ఆహారవృథా కారణంగా పర్యావరణంపై చాలా ప్రతికూల ప్రభావం పడుతోంది. వృథా అవుతున్న ఆహార పదార్థాల కారణంగా ఏటా330 టన్నుల కార్బన్ డయాక్సైడ్ పర్యావరణంలో కలుస్తుంది. వృథాగా పారవేసిన ఆహార పదార్థాలు కుళ్లిపోయే దశలో విడుదలయ్యే మీథేన్ వాయువు కూడా పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. కేవలం బొగ్గు, చమురు ఇంధనాల వల్ల మాత్రమే కాదు. ఆహార వృథా కారణంగా కూడా భూతాపం అంతకంతకు పెరిగి పర్యావరణానికి తీవ్రహాని కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వెలువడుతున్న కర్బన ఉద్గారాల్లో 8-10 శాతానికి వృథా అవుతున్న ఆహారమే కారణం. రెండేళ్ల క్రితం ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వెలువరించిన నివేదిక ప్రకారం ప్రపంచ ఆహార సరఫరాలో పంటకోత తరువాత చిల్లర విపణికి చేరేలోగా 14శాతం వృథా అవుతోంది. ఆ తరువాత దాన్ని వినియోగించేలోగా మరో 17శాతాన్ని నష్టపోవాల్సివస్తోందని అంచనా. భారత్లో యేటా 6.88కోట్ల టన్నుల ఆహారం వృథా అవుతోంది. ప్రపంచ ఆహారవృథాలో భారత్‌వాటా ఏడు శాతం. చైనాలో ఒక్కో ఇంటి నుంచి సగటున ఏటాదికి 64కిలోల ఆహారాన్ని బయట పారబోస్తున్నారు. మరోవంక అమెరికన్లు సగటున 59 కిలోలు,భారతీయులు 50కిలోల ఆహార వృథా చేస్తున్నా. అవసరానికి మించి కొనుగోలు చేయడం, శీతలీకరణ సదుపాయలు లేకపోవడం మనదేశంలో ఆహార వృథాకు కారణం చెప్పవచ్చు. 2018లో విడుదలైన ఓ నివేదిక ప్రకారం భారత్లో వృథా అవుతున్న ఆహారం-యూకేలోని ప్రజలు వినియోగించే మొత్తం ఆహారానికి సమానం! మరో అంచనా ప్రకారం-దేశంలో సుమారు 10 శాతం నుంచి 20 శాతం వరకూ ఆహారం వివాహాది శుభకార్యాల్లోనే వృథా అవుతోంది. భారత్లో పంట కోత తరువాత అత్యధికంగా పండ్లు 6-15 శాతం, కూరగాయలు 5-12శాతం వృథా అవుతున్నాయి. మత్స్యరంగంలో వృథా తొమ్మిది శాతం ఉంది. ఈ మేరకు ఆహార శుద్ధి పరిశ్రమ మంత్రిత్వశాఖ అధ్యయనం వెల్లడించింది. 2021లో వెలువడిన నివేదిక ప్రకారం ..2019లో ప్రపచం వ్యాప్తంగా ఉత్పత్తి అయిన ఆహారంలో 17శాతం వృథా అయినట్టు అంచనా వేశారు. ఇది 93.1 కోట్ల టన్నులకు సమానం కాగా ప్రతి వ్యక్తి ఏడాదికి దాదాపు 79 కిలోల ఆహారాన్ని వృథా చేస్తున్నట్టుగా పరిశోధకులు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా ఇది రోజులకు కనీసంవందకోట్ల భోజనాలవృథాకు సమానంగా పేర్కొన్నారు. ఈ వృథాలో ఎక్కువగా అంటే 60 శాతం గృహాల నుంచే ఉంటోంది.ఆహార సర్వీసులు లేదా రెస్టారెంట్లనుంచి వృథా దాదాపు 28శాతం ఉండగా రిటైలర్ల వృథా దాదాపు 12శాతంగా ఉంది. ప్రపచంవ్యాప్తంగా 78.3 కోట్లమంది తీవ్రమైన క్షుద్బాధను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆహార వృథా పెరిగిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం అవుతోంది. ఐక్యరాజ్యసమితి తాజాగా ఆహార వృథా సూచిక నివేదిక 2024 విడుదల చేసింది దీని ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఒక వైపు కోట్లాదిమంది తిండి లేక క్షుద్బాధను అనుభవిస్తుంటే మరోవైపు టన్నుల కొద్దీ ఆహారం వృథా అవుతోందని తాజా నివేదిక స్పష్టంచేసింది. ఈపరిస్థితి అధిగ మించడానికి ప్రపంచవ్యాప్తంగా రీటైల్ వినియోగదారులు స్థాయిల్లో తలసరి ఆహార వృథాకు అడ్డుకట్టువేసి 2030 నాటికి పరిమాణాన్ని సగానికిసగం తగ్గించాలన్నది సమితి సుస్థిరాభివృద్ధి కీలకమైనది.ఈ లక్ష్యసాధనలో భారత్‌కు ఇక ఆరు సం॥ల సమయం మిగిలిఉంది.చట్టాలు ఆశయాలు ప్రకటిస్తే సరిపోదు.క్షేత్రస్థాయి పౌరసమాజంతోసమన్వయం చేసుకొని ముందుకుసాగితేనే ఆహార వృథాను అరికట్టగలుగుతాం.•



# బిఆర్ఎస్,బిజెపి పంథాలో కాంగ్రెస్!



డాక్టర్ సంగని మల్లేశ్వర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత రేవంత్ మార్క్ చూపెట్టి ప్రజల మన్ననలు పొందేందుకు నిరంతరం పోరాడుతున్నారు. అధికారదాహంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం నిలువదనిబిజెపి, బిఆర్ఎస్ చవకబారు విమర్శలు చేశాయి. అయితే అందుకు తగ్గట్టుగానే ముప్పై మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని మేము గేట్లు తెరిస్తే తెలంగాణ పార్టీఖాళీ అవుతుందనిఅధినాయకత్వం చెప్పుకొచ్చింది. పిల్లికి గంట ఎవ్వరు కట్టాలనే దానికి 100 రోజులు పట్టింది. దీనికి కారణం లేకపోలేదు. దుశ్చర్యలకు పాల్పడిన నాయకులను ఉరితీయండి? రాళ్లతో కొట్టి చంపండి అంటూ ప్రతి సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి చెప్పసాగారు. కేటిఆర్ వచ్చే ఆగస్టు కల్లా మనదే ప్రభుత్వం అంటూ రెచ్చగొట్టడం వల్ల రేవంత్‌రెడ్డి గేట్లు తెరవక తప్పలేదు. కానీ లోక్‌సభ ఎన్నికల సమయంలో ఫిరాయింపులు రేవంత్‌ను ఇరకాటంలో పడేసింది. చక్రవర్తులే చేలో మేస్తున్నప్పుడు సామంతులు గట్టున మేస్తారా? అని పట్టుమని ఎనిమిది సీట్లు కూడాలేని బిజెపి ఏకంగా 48 గంటల్లో మేము కూలగొడదాం అంటూ ప్రగల్భాలుపలుకుతుంది. ఒకపార్టీ తరపునఎన్నికై మరోపార్టీలోకి అదీ ఓటర్లవేళ్ల మీద ఇంకు గుర్తు ఆరకముందే మారిపోవడం అందుకు కావలసిన బేరసారాలన్నీ ఏమాత్రం బెరకులేకుండా చకచకా జరిగిపోవడం రెండు దశాబ్దాలుగా చూస్తున్నాం. తతంగం చూస్తుంటే మనంఎక్కడఉన్నాం? తెలంగాణలో జరుగుతున్నదాన్నితప్పుపట్టడానికేముంది? ఆనాడు ఫిరాయింపులను ప్రోత్సహించకపోతే ఈగతి పట్టేదికాదుకదా? వలస నాయకులు దశాబ్దకాలంపాటు పదవులను అనుభవించి, ఆస్తులు కాపాడుకునేందుకు కొందరు బిజెపిని ఎంచుకోగా అధికారం కోసం ఫిరాయింపులకు వెనుకాడడంలేదు.వంచనకు మారు పేరు ఈ కాలం రాజకీయాలు అని అనుకుంటే సరిగ్గా సరిపోతుంది. రేవంత్ ప్రభుత్వం గేట్లు బార్లా తెరిచిపెట్టినందువల్ల ఈ అనాచారం జరుగుతోందని అను కుంటే అదిపొరపాటు, ఏ మాటకు ఆ మాటే చెప్పుకోవాలి. తాను స్వయంగా ఈ అనైతికతకు పాల్పడడానికి ఒకప్పుడు బిఆర్ఎస్, కాంగ్రెస్ కూడా బాధితురాలే. ప్రత్యేక రాష్ట్రం రాకముందు ఉద్యమ దశ కాలంలో ప్రజలుప్రేమగా ఎన్నుకున్న కొద్దిమంది శాసన సభ్యుల్ని తన్నుకుపోయారు. వైఎస్సార్ రెండో దఫాల్లో పంచభూతాల సాక్షిగా హెలిక్యాప్టర్ క్రాష్‌లో కాలంచెల్లకపోయి ఉంటే నాటి టిఆర్ఎస్ విలీనం కాదు. నిమజ్జనం జరిగి ఉండేది. ఆ రోజు అలా చేసింది కాబట్టి ఇప్పుడు మేమిట్లా చేయాల్సివచ్చిందని టిఆర్ఎస్ నాయకులు వాదించారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీమారితే తప్పేందని ఎదురుదాడి చేశారు. రేవంత్ పిసిసి అధ్యక్షులుగా బాధ్యతతీసుకున్న తర్వాత ఫిరాయింపులను ఎండగట్టారు. ఇప్పుడు ఎందుకో తెలంగాణ పునరేకీకరణ పేరుతో అదే తప్పులకు, ప్రతిగా తప్పులు చేసి, తప్పును ఒప్పు చేసే పనిలో పడ్డారు. దానికి కారణం లేకపోలేదు.బిఆర్ఎస్‌కానీ, కాంగ్రెస్ కానీ రాజకీయ నైతికత గురించి చెప్పుకునే నాయకులు కడిగిన ముత్యంబిజెపిపార్టీ అని దంబాచారం చేయడానికే సరిపోయింది. ఉద్యమకారులను కాదని,వలసలుప్రోత్సహించి బిఆర్ఎస్ నిండామునిగింది. ఫ్యామిలీ ప్యాక్‌తోనే అనే ప్రచారంఉంది.ఆశ్చర్యం ఏమిటంటే సిద్ధాంతాలకు కట్టుబడి ఉందని చెప్పుకునే హిందుత్వపార్టీ సైతం ఫిరాయింపులను ప్రోత్సహించి దాదాపు ఎనిమిదిమంది బిజెపి యేతర ప్రభుత్వాలను కూల దోసినచరిత్ర ఉంది. ఇటీవలభారతీయ జనతాపార్టీ అనుసరించిన పద్ధతులు,జన సంఘీయులకే కాదు, వాజపేయి కాలపు పార్టీ నేతలకు కూడా మింగుడు పడడంలేదంటే అతిశయోక్తికాదు.ప్రజాప్రతినిధులను కేవలం సంఖ్యాబలంగా పరిగణిస్తూ, అధికారాన్ని నిలబెట్టుకుంటున్న పార్టీల నేరంలేదనికాదు, ఆ పార్టీలు మొత్తంగా దేశరాజకీయ వృక్షానికి చీడపట్టిస్తున్నాయి. దాన్ని నిరోధించవల్సిన రాజకీయపార్టీలు అవకాశ ధోరణితో ఏ ఎండకా గొడుగు పడుతున్నారు. ఏకంగా లెజిస్లేచర్ పార్టీని విలీనం చేసుకుంటున్నారు. రక్షించండి అంటూ గవర్నర్ దగ్గరికి, న్యాయస్థానాలకు మొరపెట్టుకున్నా ప్రయోజనం ఉండడంలేదు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వాల కనుసన్నుల్లో ఒకటి, రెండుసీట్లు లేకున్నా షిండేలను తయారుచేసి, కనుసైగలతో కూలదోస్తున్నారు. రేవంత్ రాజకీయ చతురత ఉపయోగించి ముల్లును ముల్లుతోటే తీయాలనే బలమైన సంకల్పంతో నయాన్నోభయాన్నో బలగంతయారు చేసుకుంటున్నారు.దీనికి ఎవరిని తప్పుపట్టవలసిన అవసరం లేదు.ఈ ప్రతీకార్చేఈనాటిది కాదు.నాడు 2014లో టిడిపిని, 2018లో కాంగ్రెస్‌ను విలీనంచేసుకున్నందుకు తగిన శాస్తిజరిగింది. ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండకుండా రేవంత్ ప్రభుత్వాన్ని అస్థిరపర్చే కుట్రను పసిగట్టి, గెలిచి నిలిచేందుకు అనుసరిస్తున్న వ్యూహంలో భాగం గానే రాజకీయ పునరేకీకరణ జరుగుతున్నదని స్పష్టంగా అర్థమవుతున్నది. లోతుగా ఆలోచిస్తే ఎటువంటి తరహా నేతలను మనం తయారు చేస్తున్నాం. ఎటువంటి వారిని మనం ప్రతినిధులుగా ఎన్నుకుంటున్నాం. వాళ్లు నమ్మక ద్రోహం చేస్తే ఎంత తేలికగా తీసుకుంటున్నాం. ప్రజలు ఈప్రశ్నలు వేసుకోవడం మొదలు పెడితే పార్టీ మారినా పదవి వదులు కోని సంప్రదాయం రాజశేఖర్ రెడ్డికాలం నుంచే పాతుకుపోయిందనేది జగద్విదితం. దేశంలో గాలిఎటువైపు వీస్తుందో అటువైపు పయనించడం రాజకీయనాయకుల లక్షణం. పార్టీ లు ఫిరాయించడం ఏ ఎండకాగొడుగు పట్టం నాయకుల లక్షణం.అయితే రాజకీయ పార్టీలు సిద్ధాంతాల ప్రాతిపదికగా నడుస్తాయని ఎవరైనా అనుకుంటే పొరపాటే. సిద్ధాంతాలు పట్టుకొనే పార్టీలు తక్కువైనాయి. చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నట్లు 138ఏళ్ల చరిత్రఉన్న కాంగ్రెస్ బిజెపి మార్గంలో నడిచేందుకు కూడా వెనుకాడడంలేదు. రేవంత్ నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పాటుచేస్తే సహకరించకుండా గోతులు తవ్వడం తప్పప్రతిపక్షంగా ఉన్నప్పుడు అధికార పక్షానికి ఉన్నంత చెలాయింపు కుదరదు కదా? రాజకీయ స్థిరత్వం కోసం కెసిఆర్ చేసిన తప్పు రేవత్ చేయకుండా ఉండాలని ప్రజల నుంచి ఒత్తిడి మొదలైంది. •

# కాల్పుల విరమణకు కట్టుబడి ఉండాలి

జె.జె.సి.పి. బాబూరావు

గత ఆరు నెలలుగా 'రక్తపు రుచి మరిగిన ఫాసిస్ట్ ఇజ్రాయిల్ దేశం' పాలస్తీనా ప్రజానీకంపై నరమేధాన్ని నిరాటంకంగా కొనసాగిస్తూనే ఉంది. నేడు గాజాలో భీకర పోరు సాగిస్తూ భారీగా పౌర మరణాలకు, మరచిపోలేని నెత్తుటి గాయాలకు ఇజ్రాయిల్ కారణమవుతూనే అనేక యుద్ధ నేరాలకు పాల్పడుతూనే ఉంది. యావత్ ప్రపంచం ఆక్షేపిస్తున్నా కూడా ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధోన్మాదంతో ముందుకెళుతోంది. హమాస్ అంతమే లక్ష్యం అని పేర్కొంటూ ఇజ్రాయిల్ మారణహోమాన్ని సమర్థించుకుంటోంది. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద బాంబుదాడులతో నేడు గాజా ఒక 'మృత్యు కూపం'గా మారిపోయింది. లక్షలాది మంది ప్రజానీకం అనేక సమస్యలతో విలవిల్లాడుతుండడం హృదయవిదారకరం. శాంతిభద్రతా పరిస్థితులు రోజురోజుకు మరింతగా క్షీణిస్తుండడంతో నేడు గాజా అంతటా అమానవీయ విషమ పరిస్థితులు నెలకొని ఉండడం కడు విషాదకరం.కాల్పుల విరమణ పాటించి నరమేధాన్ని ఆపాలి అని అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తున్నప్పటికీ కూడా వాటిన్నింటిని తోసిపుచ్చుతూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధోన్మాదంతో దుందుడుకుగా వ్యవహరిస్తుండడం ఏమాత్రం సహేతుకం కాదు. ఈ తరుణంలోనే స్లోవేనియా, స్విట్జర్లాండ్‌తోసహా భద్రతా మండలిలోని అరబ్ దేశాల కూటమి అల్జీరియా ద్వారా గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న యుద్ధకాండను పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తక్షణమే ఆపివేసే దిశగా వెంటనే కాల్పుల విరమణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తొలిసారి తీర్మానాన్ని ప్రతిపాదించడం గమనార్హం. గాజాలో కాల్పుల విరమణ జరిగి అంతిమంగా ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలి అని తీర్మానం నొక్కి చెప్పింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి మొట్టమొదటిసారిగా చేసిన తీర్మానాన్ని ప్రపంచవ్యాప్తంగా అత్యధిక దేశాలు స్వాగతించాయి.గతంలో గాజాపై రూపొందించిన మూడు ముసాయిదా తీర్మానాలను వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకున్న అమెరికా ఈసారి ఓటింగ్ సమయంలో గైర్హాజరు కాబడి తన వీటో అధికారాన్ని వినియోగించుకోకపోవడాన్ని



ప్రత్యేకంగా గమనించవచ్చు. కాగా భద్రతా మండలిలోని మిగతా 14దేశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటువేశాయి. ఈ అన్యాయ యుద్ధోన్మాద పరిస్థితులలో నేడు ఇజ్రాయిల్ క్రమంగా ప్రపంచ దేశాల మద్దతును కోల్పోతూనే ఉంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఒంటెద్దుపోకడలతో దుందుడుకుగా వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్ భవిష్యత్తులోనూ ఒంటరిగా మిగిలిపోయే ప్రమాదం లేకపోలేదు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని ఇజ్రాయిల్ ఉల్లంఘించి గాజాపై కొనసాగించిన దాడుల్లో మరుసటి రోజే 80 మందికిపైగా చనిపోగా మరో 90మందికిపైగా గాయాలపాలు కావడం విచారకరం. గాజా ప్రజలకు మానవతాసాయాన్ని అందించేందుకు ఇజ్రాయిల్ ఆంక్షలు సైతం అడ్డుగా ఉండడాన్ని అంతర్జాతీయ సమాజం చాలా తీవ్రంగా వ్యతిరేకిస్తూనే ఉంది. ఈ రకంగా ఇజ్రాయిల్ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆమోదించిన తీర్మానానికి తూట్లు పొడిచి అన్యాయంగా కాల్పుల మోతలను కొనసాగిస్తూ కర్కశంగా వ్యవహరించడం ఏ రకంగానూ సహేతుకం కాదు. అందువలన ఇకనైననూ ఇజ్రాయిల్ తన ఫాసిస్ట్ యుద్ధోన్మాద విధానాలను విడనాడాల్సిన అవసరం ఉంది. నేడు గాజా ప్రజానీకం కడు దయనీయ పరిస్థితులతో కొట్టుమిట్టాడుతూనే బిక్కుబిక్కుమంటూ యుద్ధం నడుమ దుర్భర జీవితాలను గడుపుతున్నారు. ఉత్తర గాజాలో ఇప్పటికే 70 శాతానికిపైగా ప్రజలు తీవ్రమైన ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్నారు. నేడు గాజాలో అక్కడిప్రజలు ఆకలి కేకలతో అల్లాడుతూ విమానాల నుండి జారవిడచబడే ఆహార పొట్లాల కోసం ఎగబడుతూనే మృత్యువు లోగిళ్లకు బలైపోవడం కడు విచారకరం. గాజాలో 2023, అక్టోబరు ఏడు నుండి నేటి వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 33వేల మందిక పైగా పాలస్తీనా ప్రజలు చనిపోగా 74 వేల మందికిపైగా ప్రజలు గాయపడడం ఇజ్రాయిల్ నరహంతక యుద్ధోన్మాదానికి పరాకాష్ఠగా నిలుస్తుంది.వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు, బాలలు ఉండడం గమనార్హం. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద క్రూరత్వాలకు గాజా ప్రజలు బలి కావడం కడు విషాదకరం. ఏదిఏమైననూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమోదించిన తీర్మానానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం తప్పకుండా ఉంది. తద్వారా గాజాలో కాల్పుల విరమణ జరిగి అంతిమంగా నరమేధాన్ని నిలువరించి శాంతిని నెలకొల్పవచ్చు. గాజాలో కాల్పుల విరమణ జరిగి అంతిమంగా శాంతిస్థాపన జరిగే వరకు అంతర్జాతీయంగా ప్రగతిశీల ప్రజాస్వామ్యశక్తులు నిరవధికంగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. •

# ఎన్నికల సమయంలో ఎలాంటి రికవరీ చర్యలు చేయబోం..

## సుప్రీంకు సొలిసిటర్ జనరల్ స్పష్టీకరణ, కాంగ్రెస్ ఐటి నోటీసులపై విచారణ జులై4కు వాయిదా



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:** కాంగ్రెస్ పార్టీకి జారీచేసిన ఐటి నోటీసులు, 3500కోట్ల పన్ను వసూళ్లకు సంబంధించి తాము ఎలాంటి చర్యలు తీసుకో వడం లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. పన్ను బకాయిలు రికవరీకి కాంగ్రెస్ పార్టీపై ఎలాంటి చర్యలుచేపట్టడంలేదని కోర్టుకు వివరించింది. దీనితో కోర్టు ఈ కేసును వచ్చే జులై 24వ తేదీ విచారిస్తామని వాయిదా వేసింది. కాంగ్రెస్ పార్టీ ఈ పన్ను డిమాండ్ నోటీసులపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆదాయపు పన్నుశాఖనుంచి నోటీసులు వచ్చాయని, పన్ను బకాయిలు సుమారు 3567 కోట్లవరకూ ఉంటాయని ఐటిశాఖ నోటీసుల్లో వెల్లడించిందని అది అవాస్తవమని వాదించింది. కేవలం బిజెపి పన్ను ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, ఆదాయపు పన్నుశాఖ చర్యలు ఇందుకు దోహదంచేస్తున్నాయని అన్నారు.ఎన్నికల్లో ఆర్థికంగా బలహీనంచేసేందుకు అనుగుణంగానే తమకు ఈ పన్ను బకాయిల నోటీసులు వచ్చా యని కాంగ్రెస్ పార్టీ వాదించింది. అంతకు ముందు పన్ను అధికారులు సుమారు 135 కోట్ల రూపాయలను పార్టీ ఖాతాలనుంచి విత్‌డ్రా చేసేసుకున్నారు. జస్టిస్ బివినాగరత్న ఆధ్వర్యంలోని బెంచ్‌పైకి వచ్చిన తర్వాత ఈకేసు విచారణలో సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వివరించారు. ఈ ఏడాది 20శాతం చెల్లించాలన్న ఆప్షన్ ఇచ్చామని, 135 కోట్లను ఇప్పటికే రికవరీ చేసామని, 1700 కోట్ల డిమాండ్ నోటీసులు తర్వాత జారీ చేస్తారన్నారు. అందువల్ల కేవలం 1700కోట్లకు సంబంధించి మాత్రమే ప్రస్తావనకు వస్తుందని అందువల్ల ఈ విచారణను ఎన్నికల తర్వాతకు వాయిదా వేయాలని కాంగ్రెస్ తరపున న్యాయవాది కోరారు. అప్పటివరకూ మేం ఎలాంటి చర్యలు కూడా తీసుకోబోమని సొలిసిటర్ జనరల్ కూడా స్పష్టం చేసారు. సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి మాట్లాడుతూ కేంద్రం ఇప్పటికే 135 కోట్లు వసూలు చేసిందని, ఆస్తులు జప్తుచేసిందని, అయితే కాంగ్రెస్ పార్టీ లాభదాయక సంస్థగా లేదని గుర్తించాలని, ఇది కేవలం ఒక రాజకీయ పార్టీమాత్రమేనని కోర్టుకు నివేదించారు. అధికారంలో ఉన్న బిజెపి కూడా పన్ను చట్టాలను ఉల్లంఘిస్తోందని, అయినా కూడా ఆదాయపు పన్నుశాఖ ఆ ఆపార్టీకి నోటీసులు ఇవ్వడంలేదని గుర్తు చేసారు. కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీ అయితే ప్రభుత్వం మారిన వెంటనే ఇలా ఉద్దేశ్యపూర్వకంగా వ్యవహరించిన వ్యక్తులు సంస్థలపై కఠిన చర్యలు ఉంటాయని మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా వీరికి గుణపాఠం తప్పదని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్న వ్యక్తులు సంస్థలు మళ్లీ ఇలాంటి చర్యలు చేపట్టకుండా కఠినాతి కఠినమైన చర్యలు తీసుకుంటామని అందుకు నాదీ గ్యారంటీ అని అన్నారు. సీనియర్‌పార్టీ నాయకులు జైరామ్‌రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఎన్నికల సమయంలో ఆర్థికంగా బలహీనపరచాలన్న ఏకైక లక్ష్యంతో బిజెపి ఐటి సంస్థలను ప్రయోగిస్తోందన్నారు. పార్టీ నాయకుడు ఢిల్లీ పిసిసి మాజీ అధ్యక్షుడు అజయ్ మాకెన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని కావాలనే టార్గెట్ చేస్తున్నారన్నారు. 1993-94 కాలానికి సంబంధించి నోటీసులని చెపుతున్నారని, నాటి కాలంలో పార్టీ కోశాధికారిగా సీతారామ్‌కేసరి ఉన్నారన్నారు. బిజెపి అనుబంధ సంఘాలు, థర్డ్‌పార్టీలపై చేసిన అవాంఛిత దాడులతో ఇలాంటి ఉత్తర్వులు వస్తున్నాయని, అంతేకాకుండా ఐటి శాఖ సైతం హైకమాండ్ ఆదేశాలను తూచా పాటిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తోందన్నారు. అయినా న్యాయం తమవైపే ఉంటుందని, ఎన్నికల తర్వాతకూడా ఇదే అంశంపై పోరాటం చేస్తామని మాకెన్ అన్నారు.

# తన సహచరులను కూడా మభ్యపెడుతున్న కేజ్రీవాల్

## రిమాండ్‌రిపోర్టు బయటికి రావడంతో ధ్వజమెత్తుతున్న బిజెపి

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:** లిక్కర్ పాలసీ కేసులో కేజ్రీవాల్ కీలక నిందితుడని ఆప్ తన సహచరులను కూడా గందరగోళంలోనికి నెడుతూ మరో ఇద్దరిని కూడా అరెస్టుచేయవచ్చన్న సందేహాలను లేవనెత్తుతూ అందరినీ అయోమయానికి గురిచేస్తున్నారని భారతీయ జనతాపార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులోకేజ్రీవాల్ తప్పించుకునే సమాధానాలిస్తూ సమాచారం మొత్తం దాటవేస్తున్నారని, ఈ కుంభకోణంలో విచారణకు సంబంధించి పక్కదారి పట్టించేయత్నాలుచేస్తున్నారని ఆరోపించింది. ఈడీ అధికారులు ముఖ్యమంత్రిని మరో 15 రోజులపాటు రిమాండ్‌కు కోరుతున్నారు. అయితే ఈ విజ్ఞప్తిని మంజూరుచేసింది. ఏప్రిల్ 15వ తేదీ మళ్లీ తీహార్‌జైలుకు పంపించాలని ఆదేశాలు కూడా జారీచేసింది. ఈ కేసులో సంబంధం ఉన్న విజయ్‌నాయర్ ఢిల్లీ మంత్రులు అతిషి, సౌరభ్‌భరద్వాజ్‌లకు రిపోర్టుచేస్తారని తనకు కాదని, తాను నాయర్‌తో మాట్లాడినట్లు చెపుతున్న ఈడి వాదనలు కేవలం అతితక్కువ మాత్రమేనని అన్నారు. అయితే ఈడీ అధికారులు ఇందుకు సంబంధించి నాయర్ వాంగ్మూలాలను ప్రస్తావించారు.

కేబినెట్‌మంత్రికి కేటాయించిన బంగ్లాలో తను బసచేసానని, కేజ్రీవాల్ కార్యాలయంనుంచే పనిచేసినట్లు చెప్పారు. అరవింద్‌కేజ్రీవాల్ మాత్రం నాయర్ అతిషి, సౌరభ్ భరద్వాజ్‌లకు రిపోర్టు చేసేవా డన్నారు. ఢిల్లీప్రభుత్వ మద్యం పాలసీ పరిస్థితి మరింతగా స్పష్టత వస్తున్నదని అన్నారు. రానురాను చూస్తుంటే కేజ్రీవాల్ రాజీనామాచేసి కొత్త రాజకీయాల్లోకి వస్తున్నట్లుగా కనిపిస్తోందని బిజెపి ప్రతినిధి సుధాంశు త్రివేది పేర్కొన్నారు. గుప్తాను ఒక సీనియర్ నాయకుడిగా తాను తొలిసారి చూసానని ఈకుంభకోణంలో కేజ్రీవాల్ పాత్రపై చేసిన వ్యాఖ్యల తర్వాత అతడిని పక్కనపెట్టినట్లు ఈడీ ఆరోపించింది. రాజ్యాంగబద్ధంగా నైతిక విలువలు పాటించి కేజ్రీవాల్ ఇప్పటికైనా రాజీనామా చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేసారు. అవినీతికేసుల్లో ఉన్నట్లు ఆధారాలున్న వెంటనే బీహార్ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్ నైతిక విలువలు పాటించి రాజీనామా చేసారని, రాజీనామా చేసిన తర్వాతనే ఆయన జైలుకు వెళ్లారని బిజెపి నేత గుర్తుచేసారు.

అయితే కేజ్రీవాల్ మాత్రం ఇప్పటికీ రాజీనామా చేయలేదన్నారు. ఈడీ రిమాండ్ కాపీ బహిరంగం అయినప్పటినుంచి బిజెపి కేజ్రీవాల్‌పై ధ్వజమెత్తుతోంది. ఇదిలా ఉంటే తీహార్‌నెంబర్2 జైలులో కేజ్రీవాల్ రానున్న రెండువారాలు గడపాల్సి ఉంటుంది. మాజీ డిప్యూటీ సిఎం మనీష్‌సి సోడియా, మాజీ ఆరోగ్యమంత్రి సత్యేందర్‌జైన్, రాజ్యసభ ఎంపి సంజయ్‌సింగ్ తదితరులు కూడా ఇదే జైలులో ఉన్నారు. ఇదే స్కామ్‌లో వారిని కూడా ఈడీ అధికారులు అరెస్టులు చేసిన సంగతి తెలిసిందే.

# తీహార్ జైలుకు కేజ్రీవాల్: 15 రోజుల జ్యూడీషియల్ కస్టడీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని కోర్టు మరోసారి పొడిగించింది. ఈ కేసులో 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ రౌజ్ అవెన్యూ కోర్టు సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఆయనను తిహార్ జైలుకు తరలించారు. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం విదితమే. అనంతరం కోర్టులో హాజరుపర్చగా, తొలుత ఏడు రోజులు, ఆ తర్వాత నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. సోమవారంతో ఆ కస్టడీ ముగియడంతో సిఎంను కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థ తరపున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు, ఈడీ కస్టడీ పొడిగింపు కోరడం లేదని తెలిపారు. ఆయనను జ్యుడిషియల్ కస్టడీకి అప్పగించాలని కోరారు. 'విచారణకు సిఎం సహకరించడం లేదు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. దర్యాప్తును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను చెప్పడం లేదు. కొన్ని రోజుల తర్వాత ఆయనను మళ్లీ కస్టడీలోకి తీసుకుంటాం. అప్పటి వరకూ జ్యుడిషియల్ కస్టడీ విధించాలి' అని ఈడీ వాదించింది. ఇందుకు న్యాయస్థానం అంగీకరించింది. దీంతో అధికారులు సోమవారమే ఆయనను జైలుకు తరలించారు. కోర్టు లోపలికి వెళ్లే ముందు కేజ్రీవాల్ మాట్లాడుతూ, 'ప్రధాని మోదీ చేస్తున్న చర్యలు దేశానికి మంచిది కాదు' అని వ్యాఖ్యానించారు. ఈ కేసులో ఇప్పటికే ఆప్ నేతలు మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టై తిహార్ జైల్లో ఉన్న విషయం విదితమే.

**జైలులో కేజ్రీవాల్ దినచర్య**

తీహార్ జైల్లో ఇతర ఖైదీలతో పాటు కేజ్రీవాల్ దినచర్య సూర్యోదయం నుంచి ప్రారంభమవుతుంది. ప్రతి రోజు ఉదయం 6.30 గంటలకు ఆయన లేవనున్నారు. అల్పాహారంగా టీ, కొన్ని బ్రెడ్ ఇవ్వనున్నారు. స్నానం చేసిన తర్వాత ఒకవేళ విచారణ ఉంటే కేజ్రీవాల్ కోర్టుకు హాజరు అవుతారు. లేదా తన న్యాయ బృందంతో సమావేశమవుతారు. ఉదయం 10:30 నుంచి 11 గంటల మధ్య భోజనం అందించనున్నారు. లంచ్‌లోకి అయిదు రోటీలు లేదా అన్నంతో పాటు పప్పు, మరో కూర ఇవ్వనున్నారు. భోజనం అనంతరం మధ్యాహ్నం 3 గంటల వరకు కేజ్రీవాల్ తన సెల్లఓ ఉండనున్నారు. 3:30కు కప్పు టీ, రెండు బిస్కెట్లు స్నాక్స్ కింద తీసుకుంటారు. సాయంత్రం 4 గంటలకు తమ న్యాయవాదులను కలుసుకునే వెసులుబాటు ఉంది. అదే విధంగా సాయంత్రం 5.30 గంటలకే రాత్రి భోజనం అందించనున్నారు. ఆ తర్వాత రాత్రి 7 గంటలకు మళ్లీ తన సెల్‌లోకి వెళ్లనున్నారు. జైలు కార్యకలాపాల సమయంలో తప్ప కేజ్రీవాల్ టెలివిజన్ చూసే వెసులుబాటు కల్పించారు. వార్తలు, వినోదం, క్రీడలతో సహా 18నుంచి 20 ఛానళ్లు చూసేందుకు అనుమతి ఉంది. వైద్యులు, వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారు. కేజ్రీవాల్‌కు డయాబెటిస్ ఉండడం వల్ల ఆయనకు రోజు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయనున్నారు వైద్యులు. అంతేకాకుండా సిఎం అనారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తనకు ప్రత్యేక ఆహారం అందచేయాలని ఆయన న్యాయవాది కోరారు. కేజ్రీవాల్‌కు వారానికి రెండు సార్లు కుటుంబ సభ్యులను కలుసుకోవచ్చు. అయితే జైలు అధికారుల వద్ద వారి పేర్లు తప్పనిసరిగా లిస్ట్ చేసి ఉండాలి.కాగా ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కేసులో ప్రధాన నిందితుడిగా ఢిల్లీ సిఎం ఈడీ నుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.ఈ క్రమంలో విచారణ కోసం రావాలంటూ తొమ్మిది సార్లు ఈడీ ఆయనకు సమన్లు జారీచేసింది. ఊరట కోసం కేజ్రీవాల్ కోర్టులను ఆశ్రయించినా లాభం లేకపోయింది.

# జల్పాయిగురి తుఫానుకు 8 మంది మృతి

## 200 మందికిపైగా గాయాలు, వందలాది ఇళ్లు నేలమట్టం






**జల్పాయిగురి(బెంగాల్), ఏప్రిల్ 1:** ఎన్నికలవేళ పశ్చిమబెంగాల్‌లో రాజకీయాలు వేడెక్కితే మరోపక్క ప్రజలపై ప్రకృతికూడా పగబట్టింది. జల్పాయిగురి పట్టణం, పరిసరప్రాంతాలు ఒక్కసారిగా భారీ తుపానుకు గురికావడంతో ఎనిమిదిమంది మృతిచెందగా 200 మందికిపైగా నిరాశ్రయులయ్యారు. తుపానుధాటికి ఇళ్లుకూలిపోయాయి. తీవ్ర గాయాలతో అనేకమంది ఆసుపత్రులపాలయ్యారు. జల్పాయిగురితోపాటు మెయినాగురిలోకూడా తుపానుభీభత్సం సృష్టించింది. 200 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. అనేక ఇళ్లు ధ్వంసం అయ్యాయి. భారీవృక్షాలు నేలకొరిగాయి, విద్యుత్‌స్తంభాలు కూలిపోయి ట్రాఫిక్‌కు విపరీతమైన ఆటంకాలు సృష్టించాయి. తుపాను తగ్గిన వెంటనే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ టిఎంసి నాయకులతో కలిసి జల్‌పాయిగురి వైద్యకళాశాల ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. బిజెపి నాయకుడు సువేందు అధికారి మాట్లాడుతూ సహాయక పనులను రాజకీయం చేయకూడదని, సర్వం కోల్పోయిన వారికి తక్షణ సాయం అందాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజార్‌హట్, బార్నిష్, బాకాలి, జోర్పాక్డి, మాధబ్‌దంగా, సప్తిబారి ప్రాంతాలు ఎక్కువ నష్టపోయినట్లు తేలింది. అనేకెకరాల్లోని వ్యవసాయ భూములు పంటలు దెబ్బతిన్నాయి. గవర్నర్ సివి ఆనంద్‌బోస్ కూడా సోమవారం జల్పాయిగురి ప్రాంతాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. ప్రధాని నరేంద్రమోడీ తన ఎక్స్ ఖాతాలో తుపాను భీభత్సం పట్ల ఆందోళన వ్యక్తంచేసారు. బాధితులకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. తక్షణ వైద్యసాయం అందించాలని రాష్ట్రాన్ని కోరారు. ధూప్‌గురి ఎమ్మెల్యే నిర్మల్‌చంద్రరాయ్ మాట్లాడుతూ అనేకమంది గాయాలతో ఆసుపత్రుల్లో చేరారని చెప్పారు. రాజ్‌భవన్‌లో ఎలాంటి పరిస్థితిని అయినా అధిగమించేందుకు వీలుగా ప్రత్యేక అత్యవసర సెల్ ఏర్పాటుచేసామని రాజ్‌భవన్ ప్రకటన విడుదలచేసింది.

# యుపిపై గురి.. ఏకంగా 40 మంది స్టార్ క్యాంపెయినర్లు

**లక్నో, ఏప్రిల్ 1:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలున్న ఉత్తరప్రదేశ్‌పై కాంగ్రెస్ గురి పెట్టింది. ఇక్కడ ఎన్నికల కోసం ఏకంగా 40 మంది స్టార్ క్యాంపెయినర్లను రంగంలోకి దించుతోంది. ఈ మేరకు ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు సీనియర్ కేంద్ర, రాష్ట్ర నాయకులు, మూడు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ జాబితాలో ఉన్నారు. రాష్ట్రంలోని అన్ని దశల ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్లు పార్టీ కోసం ర్యాలీలు, బహిరంగ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఉత్తరప్రదేశ్‌కు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఉత్తరప్రదేశ్ ఇన్‌ఛార్జి అవినాష్ పాండే, రాష్ట్ర అధ్యక్షుడు అజయ్‌రాయ్, ఎమ్మెల్యే అరాధన మిశ్రా, రాష్ట్ర మాజీ స్పీకర్ సల్మాన్ ఖుర్షీద్, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు ఉన్నారు. అలాగే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమర్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్‌బఘేల్, ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి హరీష్‌రావత్, రాజస్థాన్ మాజీ డిప్యూటీ సిఎం సచిల్ పైలట్ స్టార్ క్యాంపెయినర్లుగా ప్రసంగించనున్నారు. వీరితో పాటు రాజ్యసభ ఎంపి ప్రమోద్ తివారీ, రాజీవ్‌శుక్లా, ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి, దీపేంద్ర సింగ్ హుడా, రంజిత్ రంజన్, ప్రదీప్ జైన్ ఆదిత్య, నిర్మల్ ఖత్రీ రాజ్‌బబ్బర్, బ్రిజ్‌లాల్ ఖబ్రీ, అజయ్‌కుమార్ లల్లు, పీఎల్ పునియా, ఇమ్రాన్ మసూద్, మీమ్‌అఫ్జాద్ నదీమ్ జావేద్, సుప్రియాసింగ్, ధీరజ్ గుర్జార్, ప్రదీప్ నర్వాల్, తౌకీర్ ఆలం, రాజేశ్ తివారీ, సత్యన్నారాయణ పటేల్, నీలాన్షు చతుర్వేది, అల్కాలాంబా ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

# రాష్ట్రీయ లోక్‌దళ్‌కు జాతీయ ఉపాధ్యక్షుడి రాజీనామా

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:** రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీకి చెందిన షాహిద్ సిద్ధిఖీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి సైతం రాజీనామాచేసారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమిలో పార్టీని విలీనం చేయడం సుతరాము ఇష్టంలేని సిద్ధికి పార్టీ అధినేత విధానాలు నచ్చక వైదొలిగినట్లు చెపుతున్నారు. తాను తన కుటుంబం భారత్‌లోని ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా నడిచామని, ఇపుడున్న పరిస్థితులు వేరని పార్టీ విధానాలు తనకు సరిపడకపోవడంవల్లనే వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా పార్టీలో తనకు పూర్తిగా సహకరించిన పార్టీ అధ్యక్షుడు జయంత్‌చౌదరి, ఇతర పార్టీ సహచరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొన్ని నెలల పాటు ప్రచారం జరిగిన తర్వాత జయంత్ చౌదరి ఎన్డీయే కూటమిలోచేరారు. తన తాత మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్‌కు భారతరత్న పురస్కారం లభించిన తర్వాతనే ఆయన ఎన్డీయే కూటమిలో చేరుతున్నట్లు ప్రకటించారు. పశ్చిమ యూపిలో పట్టుకోసం బిజెపి మరింతగా కృషిచేస్తోంది. 370 సీట్లు పార్టీగుర్తుపైనా, మరో 30 సీట్లు కూటమి మిత్రపక్షాలనుంచి గెలవాలన్న లక్ష్యంతో ఉంది. అందుకోసం జాట్ ఓటుబ్యాంకుకోసం ఆర్‌ఎల్డీకి మంచి బేస్ ఉన్నందున ఎన్డీయే తనవైపునకు తిప్పుకుంది. 2014లో బిజెపి 27 స్థానాల్లో 24 స్థానాలు పశ్చిమయూపినుంచి రాబట్టుకుంది. 2019లో 19స్థానాలకు తగ్గాయి. ఎస్పీబిఎస్పీ ఆధ్వర్యంలో గట్టిపోటీ రావడంతో ఎనిమిదిస్థానాలు వాటికి వెళ్లిపోయాయి. ఇపుడు ఆరెల్డీనుంచి జాతీయ ఉపాధ్యక్షుడు కూడా వెళ్లిపోతుండటంతో పార్టీకి కొంతమేర విఘాతం కలు గుతుందని విధిగా చెప్పవచ్చు.



# లిబియా ప్రధాని నివాసంపై రాకెట్ గ్రెనేడ్ దాడి



**ట్రిపోలి, ఏప్రిల్ 1:** లిబియాలో ఎన్నికల నిర్వహణ జరిగే వరకు అధికారం నుంచి తప్పుకోనేది లేదని ప్రధాని అబ్దుల్ హమీద్ అల్-దబేబా తేల్చి చెప్పారు. ఈ తరుణంలో ఆయన నివాసంపై ఆదివారం గ్రెనేడ్ దాడి జరిగింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని ఓ మంత్రి వెల్లడించారు. భవనం స్వల్పంగా ధ్వంసమైనట్లు చెప్పారు. ప్రధాని ఇంటికి సమీపంలో పెద్ద పేలుడు శబ్దాలు వినిపించినట్లు పరిసర ప్రాంతాల్లో ఉన్న పౌరులు చెప్పినట్లు రాయిటార్స్ తెలిపింది. వెంటనే పెద్దఎత్తున భద్రతా బలగాలను మోహరించినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. 2011 నుంచి లిబియాలో శాంతి భద్రతల సమస్యలు కొనసాగుతున్నాయి. పాలనపై పట్టుకోసం 2014లో తూర్పు, పశ్చిమ కింద వైరివర్గాలు ఏర్పడి ఎవరికి వారు సొంతంగా పాలనను కొనసాగిస్తున్నాయి. 2021లో అబ్దుల్ హమీద్ అల్-దబేబా నేతృత్వంలోని నేషనల్ యూనిటీ ప్రభుత్వాన్ని ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసింది. కానీ, ఆ యేడాది చివరికల్లా తూర్పు ప్రాంతంలోని పార్లమెంట్ దీన్ని అధికారికంగా గుర్తించడానికి నిరాకరించింది. జాతీయ స్థాయి ఎన్నికల నిర్వహణకు చేసిన ప్రయత్నం ఫలించకపోవడమే దీనికి కారణం. దీంతో అప్పటి నుంచి రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. సుదీర్ఘకాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఎన్నికల నిర్వహణను సజావుగా చేపట్టేలా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని దేశంలోని ముగ్గురు కీలక నేతలు మార్చి ఆరంభంలో అంగీకరించారు. కానీ, ప్రధాని మాత్రం ఎన్నికలు జరిగే వరకు పదవి నుంచి తప్పుకునేది లేదని తేల్చి చెప్పారు.

# కచ్చాతీవులు సరే...చైనా ఆక్రమించిన భూభాగం మాటేమిటి?

## ప్రధాని మోడీపై ధ్వజమెత్తిన కేంద్రమాజీమంత్రి చిదంబరం



**శివగంగ, ఏప్రిల్ 1:** భారత్ పరిధిలో ఉన్న కచ్చాతీవులను అప్పనంగా శ్రీలంకకు కట్టబెట్టేసారని పదేపదే ప్రస్తావన చేస్తున్న ప్రధానిమోడీ సరిహద్దుల్లో చైనా చొరబాట్లపై నోరు మెదపరెందుకని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం ప్రశ్నించారు. భారత భూభాగంలో చైనా ఆక్రమణలపై ఏం చర్యలు తీసుకున్నారని చిదంబరం ప్రశ్నించారు. కొన్ని లక్షలమంది తమిళుల జీవితాలను రక్షించేందుకే ఆనాటిపరిస్థితులకు లోబడి కచ్చతీవులను శ్రీలంకకు ఆనాడు అప్పగించారని అదేదో భారీ ఉపద్రవం, కుంభకోణం జరిగిందంటూ గడచిన కొన్నిరోజులుగా పెద్ద దుమారం రేపుతున్నారని చిదంబరం ఎద్దేవా చేసారు. 1974లో శ్రీలంకతో సెటిల్మెంట్ జరిగిన అంశాన్ని ఇపుడు కావాలనే ఎన్డీయే కూటమి ప్రస్తావిస్తోందని, ఆనాటి చర్యలవల్లనే లక్షలమంది తమిళులను పరిరక్షించగలిగామని ఆయన అన్నారు. 1.9 చదరపు కిలోమీటర్ల నిడివి ఉన్న అతిచిన్న ద్వీపమని కచ్చతీవుల్లో కేవలం చేపల వేట మాత్రమే జరుగుతుందని,జనసంచారం ఉండదని ఆయన గుర్తుచేసారు. అందుకు ప్రతిగా ఆరు లక్షలమంది తమిళులను భారత్‌కు వచ్చేందుకు అనుమతించిందని, వారంతా ఇక్కడకు వచ్చారని, వారి కుటుంబాలు వచ్చాయని, వారికి పూర్తి స్వేచ్ఛ ఉందని స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నారని అన్నారు. వారి పిల్లలు, మనవలు మనవరాళ్లకూడా ఇక్కడ ఉన్నారన్నారు. 50 ఏళ్లక్రితమే ఈ అంశం ముగిసిపోయిందని అన్నారు. రెండువేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా దళాలు ఆక్రమిస్తే పట్టించుకోని ప్రధాని మోడీ కచ్చా తీవులు ఎందుకు ప్రస్తావిస్తున్నారని, చొరబాట్లను పక్కదారి పట్టించేందుకే ఈ అంశం లేవనెత్తి తన అసమర్థతను మరోసారి చాటి చెప్పారన్నారు. లడక్ ఎంపి జామ్యాంగ్‌త్సేరింగ్ నాంగ్యాల్ మాట్లాడుతూ భారత్ చైనాతో ఇప్పటివరకూ 21 సార్లు చర్చలు జరిపిందని అన్నారు. చొరబాట్లు, ఆక్రమణలు యధేచ్ఛగా జరుగుతున్నా ప్రధాని మాత్రం భారత భూభాగంలో చైనా దళాలు లేవని, భారత భూభాగం ఎక్కడా చైనా ఆక్రమణలో లేదని బుకాయిస్తున్నారని చిదంబరం మరోసారి స్పష్టం చేసారు. అందుకు ప్రతిగా ప్రధాని మోడీ బహిరంగంగానే చైనాకు క్లీన్‌చిట్ ఇచ్చారని, అందువల్లనే ఇపుడు చైనా మీడియా భారతప్రధాని తమదేశానికి క్లీన్‌చిట్ ఇచ్చారని పొగుడుతున్నాయని అన్నారు.గడచిన రెండు మూడేళ్లుగా ఏం జరుగుతున్నదో ప్రధానికి తెలియదా, పరస్పర చర్చలు సంప్రదింపుల ద్వారానే 1974లో అంటే 50 ఏళ్ల క్రితం కచ్చతీవుల సమస్యను పరిష్కరించామని ఇపుడు రెండువేల కిలోమీటర్లు విస్తరించిన చైనా ప్రాబల్యంపై ఏంచెపుతారని చిదంబరం మోడీకి సూటి ప్రశ్నలు వేసారు.

# అరుణాచల్‌లో మరో 30 ప్రాంతాలకు మళ్లీ కొత్త పేర్లు పెట్టిన చైనా



**చైనా, ఏప్రిల్ 1:** భారత్‌తో వాస్తవాధీన రేఖ వెంబడి సరిహద్దు వివాదం కొనసాగుతున్న వేళ చైనా మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడింది. భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్ తమదేనంటూ వితండవాదం చేస్తున్న డ్రాగన్, మరోసారి అక్కడి ప్రాంతాలకు అధికారికంగా పేర్లు పెట్టింది. ఈ మేరకు చైనా పౌర వ్యవహారాల శాఖ ఇటీవల ఈ కొత్త పేర్లను విడుదల చేసినట్లు ఆ దేశ అధికారిక కథనం వెల్లడించింది. అరుణాచల్‌లోని 30 ప్రాంతాలకు చైనా కొత్త పేర్లను పెట్టినట్లు తెలుస్తోంది. వీటిల్లో 11 నివాస ప్రాంతాలు, 12 పర్వతాలు, నాలుగు నదులు, ఒక సరస్సు, ఒక పర్వత మార్గం, కొత్త భూభాగం ఉన్నాయని సదరు కథనం పేర్కొంది. ఆ పేర్ల ఏంటనే దానిపై స్పష్టత లేనప్పటికీ, చైనీస్ క్యారెక్టర్లు, టిబెటన్, పిన్‌యిన్ భాషల్లో వీటిని పెట్టినట్లు సమాచారం. చైనా కేబినెట్ నిర్ణయం మేరకు 'జాంగ్‌నన్‌లోని భూభాగాల' పేరుతో కొత్త జాబితాను ఆ దేశం విడుదల చేసింది. మే 1వ తేదీ నుంచి కొత్త పేర్లు అమల్లోకి రానున్నట్లు కూడా తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్ తమ భూభాగమని చాలా యేళ్లుగా వాదిస్తున్న చైనా, ఆ ప్రాంతాన్ని 'జాంగ్‌నన్' అని పిలుస్తోంది. అక్కడి ప్రాంతాలకు డ్రాగన్ ఇలా పేర్లు పెట్టడం ఇదఇ నాలుగోసారి కావడం విశేషం. 2017లో తొలిసారిగా ఆ రాష్ట్రంలో 6 ప్రాంతాలకు చైనీస్ పేర్లను విడుదలచేసింది. ఆ తర్వాత 2021లో 15 ప్రాంతాలకు రెండోసారి పేర్లు పెట్టింది. ఇక గతేడాది ఏప్రిల్‌లో 11 ప్రాంతాలకు చైనీస్, టిబెటన్, రోమన్ అక్షరాలతో కూడిన పిన్‌యిన్ భాషల్లో అధికారిక పేర్లను ఖరారు చేసింది. చైనా తీరును గతంలోనే భారత్ పలుమార్లు ఖండించింది. పేర్లు మార్చినంత మాత్రాన ఆ ప్రాంతాలు భారత్‌లో భాగం కాకుండా పోవని, నిజాన్ని మార్చలేరని స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ తమ దేశ అంతర్భాగమేనని తేల్చి చెప్పింది. ఇదిలా ఉండగా, ఇటీవల ఆ రాష్ట్రంలో మోడీ పర్యటనను బీజింగ్ ఖండించిన విషయం విదితమే.

# అమెరికా అధ్యక్షుడి 'ఎయిర్‌ఫోర్స్ వన్'లో వరుస చోరీలు..



**వాషింగ్టన్, ఏప్రిల్ 1:** ప్రపంచంలోనే అత్యంత భద్రత మధ్య ఉండే వ్యక్తి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్. అలాంటి వ్యక్తి ఉపయోగించే 'ఎయిర్ ఫోర్స్ వన్' విమానంలో వరుస చోరీలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని ఇటీవల గుర్తించిన భద్రతా సిబ్బంది హస్తలాఘవం ప్రదర్శిస్తున్న సదరు వ్యక్తులను హెచ్చరించారు. కొన్ని వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అమెరికా అధ్యక్షుడి అధికారిక పర్యటల్లో భాగంగా కొందరు మీడియా కరస్పాండెంట్లను తనతో పాటు ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో తీసుకెళతారు. ఈ సమయంలో సదరు సిబ్బంది ఆ విమానంలోని విస్కీ, వైన్ గ్లాసులు ఇలా ఒకటేమిటీ శ్వేతసౌధం చిహ్నం ఉన్న వస్తువులను వారి బ్యాగ్‌ల్లో సర్దుకొంటున్నారు. ఆ తర్వాత విమానం దిగేస్తున్నారు. ఈ విషయాన్ని ది వైట్ హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కెల్లీ ఓడేనియల్ (ఎన్‌బిసి) తెలిపారు. ఇక ముందు అలాంటి చర్యలు మానుకోవాలని తోటి సభ్యులను ఆయన సున్నితంగా హెచ్చరించారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ప్రయాణించామనే జ్ఞాపకం కోసం అక్కడి వస్తువులను చాలా కాలంగా మీడియా సిబ్బంది తీసుకెళ్లేవారు. ఈ అంశాన్ని ఉద్దేశించి కెల్లీ మాట్లాడుతూ మీరు ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ప్రయాణించారని ప్రజలు నమ్మాలంటే ఆ వస్తువులను తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. ఆ విమానంలో మీరు ఉన్న చిత్రాన్ని మా సిబ్బంది మీకు మెయిల్ చేస్తారని పేర్కొన్నారు.

ఇటీవల ఫిబ్రవరి 5న శ్వేతసౌధం ట్రావెల్ ఆఫీస్ ఎయిర్‌ఫోర్స్ వన్‌లో కొంత సామగ్రి కనిపించడం లేదని గుర్తించింది. వీటిల్లో ఓ పిల్లోకేస్ కూడా ఉంది. దీంతో సిబ్బంది ఆ సమయంలో అధ్యక్షుడి పర్యటనకు వెళ్లిన మీడియా ప్రతినిధులకు ఒక ఇ-మెయిల్ పంపారు.దీంతో ఒకరు పిల్లోకేస్‌ను వాపస్ ఇచ్చారు. దానిని సైలెంట్‌గా తీసుకెళ్లి పెన్సిల్వేనియా అవెన్యూ సమీపంలోని ఆండ్రూ జాక్సన్ విగ్రహం వద్ద సిబ్బందికి అప్పగించారు. ఈ ఘటనపై శ్వేతసౌధం అధికారులు మాట్లా డుతూ మీడియా సిబ్బందిని ఇబ్బందిపెట్టడం తమ ఉద్దేశం కాదని, ఆ తస్కరణలు ఆపటమే లక్ష్యమని వెల్లడించారు.

# రాహుల్‌గాంధీపై ఇసికి బిజెపి ఫిర్యాదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎన్నికల కమిషన్‌కు సోమవారం బిజెపి ఫిర్యాదు చేసింది. లోక్‌సభ ఎన్నికల్లో అధికార పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని, ఎన్నికలను బిజెపి రిగ్గింగ్ చేస్తోందని రాహుల్ ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి ర్యాలీలో ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ నేతృత్వంలోని బిజెపి ప్రతినిధుల బృందం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. అనంతరం పూరీ మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ ఇవిఎంలపైనా, ఎన్నికల కమిషన్ విశ్వసనీయతపైనా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘంలో తన మనుషులను పెట్టిందని ఆరోపించారు. రాహుల్ పదేపదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇందుకుగాను ప్రస్తుత ఎన్నికల్లో అతడి ప్రచారంపై ఆంక్షలు విధించాలి అని పూరీ డిమాండ్ చేశారు.

# వాడపల్లి వెంకన్న కు ఏప్రిల్ 5 నుంచి 9 వరకు అధ్యయనోత్సవాలు.

## - ఆలయ ఈవో రాజకుమార్.



**ఆత్రేయపురం,ఏప్రిల్ 1( ప్రభాత వార్త )**

కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ఉత్సవాలు ఏప్రిల్ 18 నుంచి 24 వరకు అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు,ఇందులో భాగంగా కొత్తపేట ఆర్డీవో జీవివి సత్యనారాయణ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో మొదటి సమీక్షా సమావేశం నిర్వహించినట్లు ఆలయ ఈవో డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు వి ఎస్ఎన్ రాజ్ కుమార్ తెలిపారు తెలిపారు. ఇందులో భాగంగా సాంప్రదా యం గా నిర్వహించే అధ్యయనోత్సవాలు ఏప్రిల్ 5 నుంచి 9 వరకు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్మించే శాశ్వత వకుళా మాత అన్నదాన భవన నిర్మాణానికి భక్తులు భారీగా విరాళాలు అందించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రాజమహేంద్రవరం కు చెందిన కొవ్వూరి శివ శంకర రెడ్డి పద్మ దంపతులు5 లక్షల117 రూపాయలు విరాళం అందించారు. దుద్దుపూడి శ్రీధర పద్మజ దంపతులు1 లక్ష రూపాయల విరాళం అందించారు. వీరికి ఆలయ ఈవో భూపతి రాజు రాజకుమార్, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, సిబ్బంది నారాయణ, రామానుజన్, విజయేంద్ర వర్మ, ఆలయ అర్చకులు సిబ్బంది స్వామి వారిని దర్శింపజేసి తీర్థ ప్రసాదాలు స్వామి వారి ఆశీస్సులు,స్వామి వారి ఫోటోలు,రసీదులు అందజేశారు

# మహిళా ప్రజా ప్రతినిధి భవనంపై 'సిద్ధం' ఫ్లెక్సీ..

## ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి పక్షం రోజులు దాటినా పలు గ్రామాల్లో కనిపిస్తున్న ఫ్లెక్సీలు..

**అంబాజీపేట,ఏప్రిల్ 1, ప్రభాతవార్త..**

రాష్ట్రంలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి పక్షం రోజులు దాటినా పలు గ్రామాల్లో రాజకీయ ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. మండలంలోని ముక్కామల ఎంపీటీసీ సభ్యురాలు వనచర్ల విజయదుర్గ నివాస భవనంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సిద్ధం ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాలను తెలియజేసే శిలాఫలకాలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన జెండా దిమ్మలు, ప్రచార బోర్డులను తొలగించిన అధికారులు అధికార పార్టీకి చెందిన ఎంపిటిసి సభ్యురాలు భవనంపై ఏర్పాటుచేసిన సిద్ధం ఫ్లెక్సీని తొలగించకపోవడంతో గ్రామస్తులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సిద్ధం ఫ్లెక్సీని తొలగించాలని కోరుతున్నారు. అలాగే పలు గ్రామాల్లో ఆయా నాయకుల ఇళ్ళ వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను కూడా తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# ట్యాంకర్ పేలి ఇద్దరు దుర్మరణం

**గొల్లప్రోలు, ఏప్రిల్ 1,ప్రభాతవార్త**

శంఖవరం మండలం కత్తిపూడి గ్రామం రావికంపాడు రోడ్డు శివారు లో ఆయుల్ ట్యాంక్ నిచ్చెనకి వెల్డింగ్ చేస్తుండగా ట్యాంకర్ పేలి ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు.కత్తిపూడి గ్రామానికి చెందిన బూరా సామ్యూల్ అనే వ్యక్తి ట్యాంకర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు.ట్యాంకర్ వెనక భాగంలో నిచ్చెన ఊడిపోవడంతో వెల్డింగ్ కోసమని కత్తిపూడి,రావికంపాడు శివార్లలో గల వెల్డింగ్ షాప్ వద్దకు వెళ్ళాడు.కత్తిపూడి గ్రామానికి చెందిన కొచ్చెర్ల ప్రభాకర్ అనే వ్యక్తి వెల్డింగ్ కార్మికుడిగా పని చేస్తున్నాడు.వెల్డింగ్ చేసే సమయంలో ఖాళీ ట్యాంకర్ ఒక్క సారిగా పేలడంతో ఆ అదురుకు పక్కన ఉన్న ఇనుప కమ్మెలపై పడి తలకు బలమైన గాయాలు అవ్వడంతో డ్రైవర్ మరియు వెల్డర్ అక్కడికక్కడే మృతి చెందారు.సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.గొల్లప్రోలు ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



# పన్నుల వసూళ్ల లో అమలాపురం పురపాలక సంఘానిదే అగ్రస్థానం :

## కమిషనర్ మనోహర్

**అమలాపురం టౌన్ ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

పన్నుల వసూళ్లలో అమలాపురం మున్సిపాలిటీ అగ్ర స్థానంలో నిలిచిందని కమిషనర్ మనోహర్ అన్నారు. 85.1శాతం ఇంటి పన్నుల వసూళ్లతో జిల్లాలో అమలాపురం పురపాలక సంఘం ప్రధమ స్థానం దక్కించుకుందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి జిల్లా స్థాయిలో ప్రధమ స్థానంలో అమలాపురం నిలవడం విశేషం అన్నారు. ప్రభుత్వం వడ్డీ మాఫీ ప్రకటించిన తరువాత గల నెల రోజులలో మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది అహర్నిశలు శ్రమించి ప్రజలలో అవగాహన కల్పించడంతో 85% పట్టణ ప్రజల పన్నులు చెల్లించారన్నారు. రెవెన్యూ అధికారి శివాజీ ఆధ్వర్యంలో ఆర్.ఐ లు పల్లి వెంకటేశ్వరరావు, పి.రాహుల్,15 సచివాలయాలు అడ్మిన్ సెక్రటరీలు స్వయంగా పన్నుదారుల ఇళ్ళకు, వ్యాపార సంస్థలకు వెళ్ళి పన్ను రాయితీపై అవగాహన కల్పించి ఈ ప్రగతి సాధించారన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది ని కమీషనర్ అభినందించారు.



# సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీకి చర్యలు

## కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యస్ జవహర్ రెడ్డి విజయవాడ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ లతో సామజిక భద్రత పెన్షన్ పంపిణీ, వేసవి దృష్ట్యా అధిక ఉష్ణోగ్రతలు, ఉపాధి హామీ, త్రాగునీరు సరఫరా ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ చేయడానికి ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు. అందులో భాగంగా సమన్వయ శాఖల అధికారులు సచివాలయాలు ద్వారా పంపిణీ చేయడానికి కార్యచరణ రూపొందించడానికి సంసిద్ధంగా ఉండాలని స్పష్టం చేశామన్నారు.వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ముందస్తు చర్యలు, సమన్వయం చేసుకోవడం పై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందనీ రాష్ట్ర విపత్తుల నివారణ సంస్థ హెచ్చరికలు జారీ నేపథ్యంలో అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలి అని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో తగిన ముందస్తు జాగ్రత్తలు, తగిన రీతిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచడం జరుగుతుందనీ తెలిపారు. విద్యుత్ సరఫరా లో ఎటువంటి ఆటంకాలు లేకుండా తగిన భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ డీ ఏ పిడి ఎన్ వివిఎస్ మూర్తి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏస్ ఈ - డి. బాలశంకర్ రావు, డ్వామా పీడీ ఏ. ముఖలింగం , ఆఆర్ ఎమ్ సి ఎస్ ఈ జి. సాంబశివ రావు, ఏస్ ఈ ఏపిఈ పి డి సి ఎల్ టి వి ఎస్ ఎన్ మూర్తి, జిల్లా పశు సంవర్ధక అధికారి డా శ్రీనివాస్ రావు, డి ఎమ్ హెచ్ వో డా కె. వేంకటేశ్వర రావు, డి



పి వో డి. రాంబాబు , సహాయ కార్మిక కమీషనర్ బి ఎస్ ఎమ్ వలీ , ఇతర అధికారులు ఏస్. మాధవ రావు, డా ఎన్. వసుంధర, బి. సుజాత, కె. వాసు దేవరావు, ఆర్ ఎమ్ సీ ఈ ఈ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ పై కార్యచరణ సిద్ధం

## నియోజక వర్గాల స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది :

## కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లాబ్యూరో, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

జిల్లాలో ఎన్నికల విధుల్లో బాధ్యతలు చేపట్టే పోలింగ్ అధికారులకి, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ , హెూం ఓటింగు సంబంధించిన నిర్దుష్టమైన కార్యచరణ రూపొందించడం, శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత తెలియ చేశారు.సోమవారం వెలగపూడి నుంచీ పోస్టల్ బ్యాలెట్ అండ్ హెూం ఓటింగ్ కు సంబంధించి అధికారుల బాధ్యతలు, నిర్వహించాల్సిన విధులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా దిశా నిర్దేశనం చేశారు. ఆయా జిల్లా ఎన్నికల అధికారుల సూచనలూ తెలియ చెయ్యడం జరిగింది. వైఎస్సార్ జిల్లా ఎన్నికల అధికారి వి. విజయ రామ రాజు రూపొందించిన ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లోని పలు అంశాలను ఈ వీడియో కాన్ఫరెన్స్లో చర్చించారు. పోస్టల్ బ్యాలెట్ అండ్ హెూం ఓటింగ్ కు సంబంధించి ఏప్రిల్ మరియు మే మాసాల్లో తేదీల వారీగా నిర్వహించాల్సిన కార్యక్రమాలను, ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు, పోలీసులు ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాలు కల్పించడం, అందుకు అవసరమైన ఫెసిలిటేషన్ సెంటర్ల




ఏర్పాటు తదితర అంశాల గురించి సమగ్ర సమాచారం అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత వివరాలు తెలియచేస్తూ, జిల్లా వ్యాప్తంగా రిజర్వ్ ఎన్నికల సిబ్బంది తో కలిసి 11,334 మంది ఆబ్సెంటి ఓటర్లు , 85 ప్లస్ ఓటర్లు 11514 , పి డబ్ల్యు డి ఓటర్లు 19,690 మంది ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో వివిధ నియోజక వర్గాలు పరిధిలో హెూం ఓటింగ్ కి సంబందించి సహేతుకమైన వివరాలు సేకరించి ఫారం 12 డి ద్వారా ధృవీకరణ పత్రాలను సేకరించడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాజమండ్రీ రూరల్ ఆర్వో జె సి - ఎన్. తేజ్ భరత్, కొవ్వూరు ఆర్వో , సబ్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాత్సవ్ , రాజానగరం ఆర్వో ఆర్డీఓ ఏ. చైత్ర వర్షిణి, గోపాలపురం ఆర్వో - కె ఎల్ శివజ్యోతి, నిడదవోలు ఆర్వో - ఆర్ వి రమణా నాయక్ , ఎమ్. మాధురీ , కే ఆర్ ఆర్ సి - ఎస్.డి.సి. ఆర్. కృష్ణా నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎమ్. భాను ప్రకాష్, పి . సువర్ణ లు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి సమస్యలు రాకుండా ఆదేశాలు

## జిల్లా కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా వేసవి కార్యాచరణ ప్రణాళికలను సమగ్రంగా రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబంధిత గ్రామీణ తాగునీటి సరఫరా మున్సిపల్ శాఖలను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి 26 జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి త్రాగునీటి సరఫరా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా సరాసరి వేతనాలు చెల్లింపు,, సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ, వేసవిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అంశాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న జూన్ నెలాఖరు వరకూ ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు ఇప్పటి నుండే చర్యలు చేప ట్టాలని వేసవి స్టోరేజ్ ట్యాంకులను త్రాగునీటి రిజర్వాయర్లను కాలు వలు మూసివేసేలాగా పూర్తిగా నింపుకోవాల న్నారు. మున్సిపల్ నీటి సరఫరా గ్రామీణ మంచినీటి సరఫరా విభాగాల వారు దాదాపు నిర్మాణం పూర్తి కావచ్చిన మంచినీటి పథకాలన్ని%శీ%టినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తేవాలని అధికారులకు స్పష్టం చేశారు. వివిధ తాగునీటి పథకాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిం చాల న్నారు. రానున్నమూడు మాసాలు మంచినీటి ఎద్దడిగల ఆవాసాలు, శివారు కాలనీలకు ట్యాంకరులు ద్వారా ప్రతి రోజు మంచినీటి సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో త్రాగునీటి డిమాండ్ కు అనుగుణంగా ట్యాంకర్లు నీటి నిర్వహణ వ్యవస్థలు, పంపింగ్ ద్వారా త్రాగునీరు సరఫరా అయ్యే విధంగా వేసవి కార్యాచ రణ ప్రణాళికలను రూపొందించి పటి ష్టంగా అమలు పరచాలన్నారు. సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చర్యలపై సమీక్షించి పంపిణీ సక్రమంగా నిర్వహించాలని సూచించారు ఇప్పటికే రాయలసీమ ప్రాంతాలలో వడ గాల్పులు ఎండ తీవ్రతలు పెరిగిన నేపథ్యంలో ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని అత్యవస రమైన పనులు ఉంటే తప్ప బయట తిరగరాదని రాష్ట్ర విపత్తుల నిర్వహణ



శాఖ హెచ్చరిక లను పరిగణన లోకి తీసుకొని ప్రతి ఒక్కరూ ఆచరించి సురక్షితంగా జీవించాలని ఆయన సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పనులు నిర్వహించే చోట వేతన జీవులకు టెంట్లు వేసి వేసవి కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తూ గరిష్ట వేతనాలు పొందే విధంగా ఒక కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పించాలని సూచించారు నరేగా ద్వారా వంటకాలు గుర్రపు డెక్క తోడు కూడికతీత పనులు మరియు నీటి సంరక్షణ, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు అభివృద్ధి, తదితర పనులను చేపడుతూ రైతులకు ప్రజానీకానికి మేలు చేకూ ర్చాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం నరేగా అమలకు సంబం ధించి వేసవి అలవెన్స్ కూడా పెంచిందన్నారు. పని క్షేత్రాలలో తాగునీటి తదితర వసతులు కల్పించాలన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి డ్వా మా పీడీ ఎస్ మధుసూ దన్, డిఆర్డిఏ పిడి వి శివశంకర్ ప్రసాద్, సిపిఓ వెంకటే శ్వర్లు,,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ బారిన పడకుండా అధికారులు అవగాహన కల్పించాలి:

## జిల్లా కలెక్టర్ నివాస్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

వేసవి తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు వడదెబ్బ బారినపకుండా అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి డా.కెఎస్ జవహర్ రెడ్డి వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుండి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జె.నివాస్.. వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. జాతీయ ఉపాధి హామీ పథకం కూలీల వేతనం, పనిదినాలు, తాగునీటి సరఫరా, వడగాల్పులు, వేసవిలో విద్యుత్ సరఫరా, ఫించన్ల పంపిణీ, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో సీఎస్ జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జే.నివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజల వడ దెబ్బకు గురికాకుండా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. అత్యవసరం అయితే తప్ప ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వం కూలీల వేతనం పెంచుతూ నూతన మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు. నేటి నుంచి ఉపాధి కూలీల దినసరి వేతనం రూ.272 నుంచి రూ.300 పెరిగిన నేపథ్యంలో




అధికారులు ఉపాధి కూలీల సంఖ్య, పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధి కూలీలు వడదెబ్బ గురికాకుండా పని సమయం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు ఉండేలా చూడాలన్నారు. పని చేసే ప్రాంతంలో తాగు నీరు, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో తాగునీరు సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్వో డా.డి.తిప్పే నాయక్, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, డీపీవో కె భారతి సౌజన్య, ఏపీఈపీడీసీఎల్ ఈఈ జీ.ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం శ్రీనివాసుబీ డీఆర్డీఏ పీడీ కెశ్రీరమణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా జే నరసింహ నాయక్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాటాకిళ్ళు దగ్ధం లక్ష ఆస్తి నష్టం...

**అయినవిల్లి, ఏప్రియల్ 1, ప్రభాతవార్త :**

అయినవిల్లి మండలం, వెలువలపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో బూల కృష్ణమూర్తికి చెందిన తాటాకు ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది. దీంతో కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు. గ్రామస్థులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన కృష్ణమూర్తి కుటుంబానికి ఏపీ ఎస్సీ డబ్ల్యూఏ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ నేరేడుమిల్లి సత్యనారాయణ, భీమారావు, సునీల్ కుమార్, సురేష్, వెంకట్ పాల్గొన్నారు.





## ఆత్మహత్యే శరణ్యం - కూనవరం రైతులు.

**సీతానగరం ఏప్రిల్ 1 ప్రభాతవార్త.**

మండలంలో కూనవరం పంచాయితీ పరిధిలో పొద్దుతిరుగుడు తోట వేసి పూర్తిగా నష్ట పోయామని తమకు పరిహారం అందించకపోతే ఆత్మహత్యే శరణ్యమని రైతులు అవేదన వ్యక్తం చేశారు. కూనవరం లో విత్తన కంపెనీ అయిన తిల్వాన్ టెక్ ఏరియా మేనేజర్ కేశవమూర్తి, ఐఐఒఅర్ పరిశీలకులు మణి మురుగన్, జవహర్ లాల్ తదితరులు దిగుబడి రాక ఎండి పోయిన పొలాలను పరిశీలించారు. అనంతరం అక్కడికి చేరుకున్న రైతులు తమకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు సీహెచ్ స్వామి అయ్యప్ప, దూలం దుర్గా ప్రసాద్, దూలం కిషోర్, పెద్దేప లక్ష్మణరావు, కాపవరం నాగేశ్వరరావు తదితర రైతులుమాట్లాడుతూ తమతో పాటు చాలా మంది రైతులు తిల్వాన్ టెక్ సన్ హెచ్ 1 రకానికి చెందిన విత్తనాలను 100కు పైగా ఎకరాల్లో పంటను వేశామని, ఎకరానికి లక్షా 25వేలు పెట్టుబడిగా పెట్టామని, ఎకరాకు 7నుంచీ 8 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని కంపెనీ ప్రతినిదులు చెప్పారని కనీసం ఒక క్వింటా కూడా దిగుబడిరాలేదని అన్నారు. ఇరవై రోజుల క్రితమే తెలియపరిచామని ఇప్పుడు వచ్చి పరిశీలిస్తామని చెబుతున్నారని అన్నారు. తమకు కంపెనీ తక్షణమే పరిహారం అందించాలని మరో పంట వేసుకోవాలన్న కూడా పెట్టుబడి డబ్బులు కూడా లేని పరిస్థితుల్లో ఉన్నామని, అధికారులు స్పందించి, కంపెనీ నుంచీ పరిహారం ఇప్పించి తమను ఆదుకోవాలని రెతులు కోరుతున్నారు.



## ఆదిత్య యూనివర్శిటీ లో "ప్రో -కార్ట్ రేసింగ్" సీజన్-4 పోటీలు

**గండేపల్లి ఏప్రిల్ 1 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ప్రాంగణంలో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో నేటి నుండి 4 వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జాతీయ స్థాయి "ప్రో -కార్టింగ్ ఎండు రెన్స్ ఛాంపియన్ షిప్ - 2024 " సీజన్-4 పోటీలకు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా చెన్నై,కర్ణాటక,తెలంగాణా రాష్ట్రాలకు చెందిన కళాశాలల నుంచి 13 టీమ్ ల సభ్యులు పాల్గొంటున్నారని ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు.13 టీములకు గాను మొత్తం 350 మంది సభ్యులు పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు. నిష్ణాతులైన తటస్థ న్యాయనిర్ణేతల పర్యవేక్షణ లో ఎంపిక జరుగుతుందని వెహికల్ మోడల్,వెయిట్,బ్రేక్,ఇంజన్ పిక్ అప్,లోడ్,తదితర అంశాలతో పాటు 4వ తేదీన జరుగు ఫైనల్ పోటీలలో స్పీడ్ లో సైతం పోటీ నిర్వహించిన తర్వాత విజేతను నిర్ణయించడం జరుగుతుందని ప్రతీ విభాగం నుండి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. డోలా సంజయ్,ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్,డీన్స్ ,వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు శ్రీకారం...

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

మండపేట బురుగుంట చెరువు వద్ద ఉన్న శ్రీ సీతారామ క్షేత్రంలో బ్రహ్మోత్సవాలకు సోమవారం శ్రీకారం చుట్టారు .వైభవంగా రాట ముహూర్తం చేశారు. వేద మంత్రాలు, విశేష అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పురస్కరించుకుని సోమవారం ఈ కార్యక్రమం జరిగింది . ఆలయ ప్రధాన అర్చకులు మరింగంటి వరదాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు .శ్రీ సీతారామ క్షేత్ర యాజమాన్యం నిర్వాహకులు మల్లిపూడి గణేశ్వరరావు,మల్లిపూడి వెంకటేశ్వరరావు,వేగుళ్ల పుష్క రాజు,పెనుమర్తి బొబ్బిలి రాజు,మెర్ల పుల్లయ్య చౌదరి,వల్లూరి కిట్టయ్య,ముత్యాల రామకృష్ణ ,పసల కొండ లపర్యవేక్షణలో ఈ రాట ముహూర్తం చేశారు.శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.



## అదిత్య లో ఎ ఐ అండ్ ఎం ఎల్ అంశంపై వర్క్ షాప్

**గండేపల్లి ఏప్రిల్ 1 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగంలో రేవంత్ గ్లోబల్ టెక్నాలజీస్ సారధ్యంలో ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ అనే అంశంపై విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం అయిదు రోజుల పాటు కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని రేవంత్ గ్లోబల్ టెక్నాలజీస్ లో విశేష సేవలు అందిస్తున్న పి. రమా కాంత్ నిర్వహిస్తున్నారు. మెకానికల్ విభాగంలోని తృతీయ సవత్సరం చదువుతున్న విద్యార్థుల కొరకు నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి అని డీన్ అకాడమిక్స్ డాక్టర్ పుల్లెల రవికుమార్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ వై.కె.ఎస్. సుబ్బా రావు , వర్క్ షాప్ కోఆర్డినేటర్ నల్ల భాను తేజ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఇమామ్ అలీకు ఘన నివాళులు

**అమలాపురం, ఏప్రిల్1,ప్రభాతవార్త**

షియాకులస్తుల ఆరాధ్య దైవం మొదటి ఖలీఫా మహమ్మద్ ప్రవక్త అల్లుడైనటువంటి హాజరత్ ఇమామ్ అలీ వర్ధంతిని అమలాపురం ముజాఫర్ సందులో గల ఆస్థానే అబ్బాసియ పీర్ల పంజా లో ఘనంగా జరిగాయి. వర్ధంతి రోజైన సోమవారం ప్రార్థనలో భాగంగా సాయంత్రం సుదూర ప్రాంతాల నుండి మహిళలు, వృద్ధులు, పిల్లలు, పెద్దలు అందరూ అధిక సంఖ్యల్లో పాల్గొన్నారు.పంజాలో వర్ధంతి విశిష్టతను ఒరిస్సా నుండి వచ్చిన మత గురువు మహమ్మద్ హైదర్ అలీ కళ్ళకు కట్టినట్టుగా వివరించారు.ఆనాడు క్రీ.శ 661లో అలి నమాజు (ప్రార్థన)లో ఉండగా అబ్దుల్ రహ్మాన్ బిన్ ముల్జిం వెనుక నుండి యుద్ధ ఖడ్గంతో తల మీద బలంగా మోదడం తో తలకు గాయమయి రంజాన్ 21 వ తారీకు న స్వర్గస్తులైనారు.అతని సందేశాన్ని అందరూ వింటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ వేడుకలు మసీదు అధ్యక్షులు నిసార్ హుస్సేన్, కార్యదర్శి కర్రార్ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకుని ప్రపంచ మంతా శాంతితో వర్ధిల్లాలని రంజాన్ మాసంలో ప్రార్థించారు.



# గుర్తు తెలియని బిచ్చగాడు మృతి

**గండేపల్లి ఏప్రిల్ 1 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం తాళ్లూరు దాబా సెంటర్ వద్ద రాజమండ్రి నుండి జగ్గంపేట పోవు నేషనల్ హైవే ప్రక్కన గుర్తుతెలియని సుమారు 60 నుండి 70 సంవత్సరాలు వయసు కలిగిన ఒక బిక్షగాడు పడి ఉండటంతో జగ్గంపేట గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారని గండేపల్లి ఎస్ఐ నౌడు రామకృష్ణ తెలిపారు. తాళ్లూరు విఆర్ఓ పేరూరి సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఏప్రిల్ 9 నుండి సి.ఆర్.సి నాటికల పోటీలు

### మూడు రోజుల పాటు ఏడు ప్రదర్శనలు

**రావులపాలెం, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త) :**

ఉగాది పండుగను పురస్కరించుకుని రావులపాలెం సి.ఆర్.సి కాటన్ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 9,10,11 తేదీల్లో 24వ ఆహ్వాన నాటికల పోటీలు నిర్వహిస్తున్నామని సి.ఆర్.సి కాటన్ కళా పరిషత్ కన్వీనర్ డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి, సి.ఆర్.సి అధ్యక్ష కార్యదర్శులు తాడి నాగ మోహనరెడ్డి, కర్రి అశోక్ రెడ్డి తెలిపారు. సోమవారం సి.ఆర్.సి ఓల్డేజ్ హోం వద్ద ఏర్పాటు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మరుగున పడుతున్న నాటక రంగానికి ప్రోత్సాహం అందిస్తూ ప్రముఖ సినీ నటుడు తనికెళ్ల భరణి గౌరవాధ్యక్షుడిగా గత 23 ఏళ్ళుగా ప్రతి ఏటా ఉగాదికి నాటికల పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అదే విధంగా ఈ ఏడాది కూడా ఉగాది పండుగ రోజైన ఏప్రిల్ 9వ తేదీ నుంచి మూడు రోజుల పాటు రావులపాలెం సి.ఆర్.సి ఆడిటోరియంలో ఎనిమిది నాటికల ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వివిధ కళా పరిషత్తుల కళాకారులు ఈ నాటికలను ప్రదర్శిస్తారని చెప్పారు. 9వ తేదీన పెదకాకాని గంగోత్రి వారి అస్తికలు, కొప్పోలు (ఒంగోలు) పండు క్రియేషన్స్ వారి పక్కింటి మొగుడు, కరీంనగర్ చైతన్య కళాభారతి వారి చీకటి పువ్వు, హైదరాబాద్ సిరి మువ్వ కల్చరల్స్ వారి థింక్, హైదరాబాద్ మల్లాది క్రియేషన్స్ వారి సీకట్లో చంద్రుడు, గుంటూరు అభినయ ఆర్ట్స్ వారి ఇంద్రప్రస్థం, విజయవాడ మైత్రి కళానిలయం వారి బంధం నాటికలతో పాటు రావులపాలెం సి.ఆర్.సి కళా పరిషత్ ఆధ్వర్యంలో కృష్ణాంజనేయం నాటిక ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఈ నాటికను పరిషత్ కన్వీనర్ డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి రచించారని తెలిపారు. సినీ దర్శకులుగా విజయాలు సాధించిన మన ప్రాంతానికి చెందిన అజయ్ భూపతి (ఆర్ఎక్స్ 100, మంగళవారం) , కార్తీక్ వర్మ దండు( విరూపాక్ష), ప్రశాంత్ వర్మ ( హనుమాన్) లను ఘనంగా సత్కరిస్తామని సి.ఆర్.సి ఉపాధ్యక్షుడు, సేవా విభాగం డైరెక్టర్ చిన్నం తేజారెడ్డి తెలిపారు. అలాగే వేసవిని దృష్టిలో పెట్టుకొని పాదచారుల దాహార్తిని తీర్చేందుకు రావులపాలెం సెంటర్లో ఉగాది రోజున సి.ఆర్.సి మజ్జిగ చలివేంద్రం ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా సి.ఆర్.సిలో పంచాంగ శ్రవణం, పండిత సత్కారం, సి.ఆర్.సి కాటన్ కళా పరిషత్ పురస్కార ప్రదానం తదితర కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. పెద్ద ఎత్తున ప్రేక్షకులు తరలివచ్చి నాటికల పోటీలు తిలకించాలని కోరారు. ఈ సమావేశంలో సి.ఆర్.సి డైరెక్టర్లు కె.సూర్య, ఎన్. వీర్రాఘవరెడ్డి, పరిషత్ నిర్వాహకులు పలివెల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



# కనకదుర్గమ్మ ఆలయంలో సంప్రోక్షణ పూజలు

**రావులపాలెం, ఏప్రిల్ 01 (ప్రభాతవార్త) :**

ఈతకోటలో జాతీయ రహదారి చెంతనున్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల అమ్మవార్ల ఆలయాల అభివృద్ధి పనులు చేపట్టడంతో సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో పండితులు, ఆలయ అర్చకులు ఖండవిల్లి శ్రీనివాసా చార్యులు, నానిలు సంప్రోక్షణ పూజలు చేసి మహా పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ వెలిగొట్ల రామకృష్ణ అనసూయ దంపతులు, మాజీ కమిటీ చైర్మన్ యర్రంశెట్టి రాంమోహన్ రావు, నాగరాణి దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి హెూమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గం ద్రోతు వీర గోవిందరావు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## రాము కార్టూన్ కు ప్రత్యేక జ్యూరీ అవార్డ్

**అమలాపురంరూరల్ ప్రభాతవార్త ఏప్రిల్ 1**



నార్త్ కోస్టల్ ఆంధ్ర కార్టూన్స్ ఫోరమ్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ,"హాస్యానందం" మాసపత్రిక సౌజన్యం తో నిర్వహించిన కార్టూన్స్ పోటీ లో అమలాపురం రూరల్ బండారులంక గ్రామానికి చెందిన మాడా రాము కార్టూన్ ప్రత్యేక జ్యూరీ బహుమతి కి ఎంపికైంది ఈ పోటీ కి 72 మంది తెలుగు కార్టూనిస్టులు 194 వ్యంగ్య చిత్రాలను పంపగా 25 ఉత్తమ కార్టూన్స్ ని ఎంపిక చేశారని, బహుమతి ప్రధాన సభ ఈ నెల 14వ తేదీన విజయవాడలో నిర్వహిస్తారని కార్టూనిస్ట్ రాము కి సమాచారం ఇచ్చారు విదేశీ మోజులో తల్లిదండ్రుల డబ్బుతో,అక్కడ స్థిరపడి,కనీసం వారి బాగోగులు చూడకుండా,చెట్లు క్రింద జీర్ణమైన వస్త్రాలతో,జీవత్సవాలుగా జీవనం సాగించే వృద్ధ తల్లిదండ్రుల దుస్థితిని,కొడుకూకోడళ్ళ నిర్లక్ష్యపు,నిరాదరణ తో కూడిన కుశ్చిత మనస్తత్వాలను సామాజిక స్పృహతో,సృజనాత్మక%శీ%గా గీసిన ఈకార్టూన్ బహిర్గతం చేస్తుంది ఈసందర్భంగా ప్రత్యేక జ్యూరీ అవార్డు పొందిన కార్టూనిస్ట్ రాము ని పలువురు అభినందించారు.

## ఐఎన్ టి ఎస్ ఓ ఫలితాల్లో శ్రీ చైతన్య విజయభేరి

**రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**


శ్రీ చైతన్య స్కూల్లో ఐ ఎన్ టి ఎస్ ఓ ఫలితాలు వెలుపడ్డాయి. వీటికి సంబంధించిన బహుమతుల ప్రధానోస్తవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం యం వి సురేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ఫలితాలలో విజయభేరి మోగించిన విద్యార్థులను ప్రశంసించారు. ఈ టి ఎస్ ఓ లో ప్రథమ బహుమతిగా లెనోవో ట్యాబ్, మెడల్ను 5వ తరగతి విద్యార్థిని మోహన, ద్వితీయ బహుమతిగా స్మార్ట్ వాచ్ లను 6వ తరగతి విద్యార్థిని హర్షిత వల్లి, తృతీయ బహుమతిగా వాచ్లను 7వ తరగతి విద్యార్థిని ఓక్షిత సాయి, వైష్ణవి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆర్ఐ వై. రామాంజనేయులు, ఆర్ ఐ ఉదయ్ కుమార్, కోఆర్డినేటర్ రామారావు, పాఠశాల ప్రిన్సిపాల్ జి.శ్యామ్ తదితరులు విద్యార్థులను ఉద్దేశించి వ్యాఖ్యానిస్తూ అభినందించారు.



# నిండు శోకంతో హజ్రత్ అలీ వర్ధంతి.

**మామిడికుదురు. ఏప్రిల్ 01 ప్రభాతవార్త.**

ముస్లిం మతస్తుల ఆరాధ్య దైవం మొట్ట మొదటి ఇమామ్ హాజరత్ అలీ వర్ధంతి(షహాదత్)ను నగరం, మామిడికుదురు, మొగలికుదురు గ్రామాలలోని ముస్లింలు సోమవారం నిండు శోకంతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా నగరంలోని బార్గాహే ఫాతిమా మొల్ల పంజాలో ఆదివారం రాత్రి మజ్లిస్ జరిగింది. అనంతరం గుమ్మాటాన్ని తీసి మాతం చేస్తూ గ్రామంలో ఊరేగించారు.మరలా సోమవారం మధ్యాహ్నం గుమ్మాటాన్ని తీసి సరి?ల్ ఫర్హాత్ అలీబేగ్,రిజ్వాన్ హుస్సేన్ లు మర్సియా ఆలపిస్తూ నగరం పన్జేషా వరకు తీసుకువెళ్ళారు.పన్జేషా లో షహాదత్ మజ్లిస్ జరిగింది. మత ప్రబోధకులు మహదీ హసన్ బెహిష్టి ఇరాక్ లోని కూఫా పట్టణంలో హాజరత్ ఆలీపై జరిగిన దాడి అనంతరం వీరమరణం పొందిన సంఘటనలను భక్తులకు వివరించారు.భక్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. అనంతరం మాతం నిర్వహించారు. షహాదత్ ను పురస్కరించుకొని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు (నమాజులు)జరిగాయి.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ప్రజలకు అందించిన సేవలే చిరస్థాయిగా నిలిచి ఉంటాయి..

## తహసీల్దారు విమలకుమారి..

**అంబాజీపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త..**

విధి నిర్వహణలో ప్రజల మధ్యే ఉంటూ వారికి అందించిన సేవలే చిరస్థాయిగా నిలిచి ఉంటాయని తహసీల్దార్ జె.విమలకుమారి అన్నారు. మండలంలోని గంగలకుర్రు వీఆర్వోగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన వక్కలంక నాగేశ్వరరావు సన్మాన సభనుఅంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం రాత్రినిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలనుపరిష్కరించే వారు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. అనంతరం నాగేశ్వరరావు, నాగమణి దంపతులను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పి.నాగపద్మ లక్ష్మి , ఆర్ఐ.ఎం.డీ.ఇబ్రహీం, సురేష్, వీఆర్వోలు, వీఆర్ఎలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.



# చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిక

**జగ్గంపేట/గండేపల్లి ఏప్రిల్ 1 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు (బాబు) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గత కొంతకాలంగా స్తబ్దతగా ఉన్న ఆయన సోమవారం జాతీయ టిడిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో గుంటూరు జిల్లా బాపట్లలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు చంద్రబాబు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పార్టీ కండువాతో టిడిపిలోకి సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటెద్దు పోకడలు నచ్చక గత కొంతకాలం క్రితమే ఆ పార్టీకి రాజీనామా చేశానని విజనరీ నాయకుడు చంద్రబాబును ముఖ్యమంత్రిగా, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ సారథి జ్యోతుల నెహ్రూ ను జగ్గంపేట ఎమ్మెల్యేగాను గెలిపించుకునేందుకు నా శక్తివంచన లేకుండా పనిచేసి రేపు రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడానికి ప్రజలందరినీ చైతన్య పరుస్తానని అన్నారు. ఆయన వెంట కిర్లంపూడి మండలం భూపాలపట్నం వి వి బి ప్రసాదరావు ఉన్నారు.



# వైసీపీలో చేరికలు ప్రవాహం...

## జన సేన టిడిపి నుండి వలసలు...

## తోట వైపే ప్రయాణం...

## త్రిమూర్తులు గెలుపే లక్ష్యం...

**రావులపాలెం ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

వైసీపీలో చేరికలు ప్రవాహం సునామి సృష్టిస్తుందనీ కార్యకర్తలు అభిమానులు జోష్ గా వున్నారు.జన సేన టిడిపి నుండి వలసల పర్వం కొనసాగుతుందని తెలిపారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వైపే ప్రయాణమంటూన్నారు. తోటత్రిమూర్తులు గెలుపే లక్ష్యం గా పనిచేస్తామని కొత్తగా చేరిన నాయకులు పేర్కొన్నారు.మండపేట మండలం తాపేశ్వరం గ్రామంలో టీడీపీ,జనసేన పార్టీల నుండి మేడిశెట్టి నీల కంటేశ్వరారావు(ఏసు) , గరగ సతీష్ , ధనాని వీర ప్రకాష్ , అధ్వర్యంలో మండపేట వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు , యువనేత తోట పృథ్వి రాజ్ ల సమక్షంలో సుమారు 45మంది వైఎస్సార్సీపీ లో చేరినట్లు ఆ పార్టీవర్గాలు సోమవారం తెలిపారు.గరగ సతీష్ , మేడిశెట్టి నీల కంటేశ్వరరావు , ధనాని వీర ప్రకాష్ , కోరివి పోతురాజు , మేట్టపల్లి చిన్న , సంగ రాజు , ఏ శ్రీను , సంగ దుర్గ , సంగ తలుపులయ్య , కోల్లుపాక నూకరాజు , కోల్లుపాక ప్రసాద్ , కోలుపాక శివ , గనగతు శ్రీను , ధనాని రాజు , చోడిశెట్టి దుర్గాప్రసాద్ , కర్రి సత్తిబాబు , గుర్రల నాగేష్ , పోలి రాయుడు , పోన్నగండి వీరబాబు , ఏ మణికంఠ , సంగ ఏసురత్నం , కోల్లుపాక అబ్రం , కే శివాజీ , ఎర్ర చంటిబాబు , బూర్రలు శ్రీను , ధనాని శివ , మజ్జి నార్శమూర్తి , వంగా సత్తిబాబు కురిటి మణికంఠ , పడాల సత్యనారాయణ , ఏ శివప్రసాద్,ఎస్ కే రఫీ , గరగ నాగబాబు , చావాకు బాబీ , కలం సత్తిబాబు , ఎర్ర చంటిబాబు , ధనాని రమేష్ , పాలపిల్లి శివ , ఎర్ర కిరణ్ , ఎర్ర శివ , ఎర్ర నాని , తణుకు దుర్గాప్రసాద్ , ఎల్లి అన్నవరం తదిదరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.



# కార్మికుల పొట్టకొట్టొద్దంటూ కలెక్టర్ కి వినతి

**అమలాపురం,ఏప్రిల్1,ప్రభాతవార్త**

ఇసుక ర్యాంప్ లకు ఆటంకం కల్పించవద్దని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు.కార్మికుల పొట్ట కొట్టాలని టీడీపీ నాయకులు చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇసుక రాంప్ ల కార్మికులు, లారి యజమానుల విజ్ఞప్తి మేరకు అమలాపురం కలక్టరేట్ లో ఎంఎల్ఏ వినతి పత్రం అందచేసారు.ఈసందర్భం గా జగ్గిరెడ్డి మాట్లాడుతూఇసుక రాంపులు ఆపాలని చెప్పేది టీడీపీ వారేనని ఇసుక అందుబాటు లో లేకపోతే ప్రభుత్వ వైఫల్యం అని నానా హడావిడి చేసేదివారేనని ధ్వజమెత్తారు.ఈ ద్వంద్వ వైఖరి వీడి కార్మికుల సంక్షేమం కోసం పాటు పడాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు, బంటా జట్లు, ఇసుక ర్యాంపుల మీద ఆధారపడి ఉన్న లారీలు, ఆ శాఖలలో పనిచేస్తున్న కార్మికుల పొట్ట కొట్టాలని తెలుగుదేశం నాయకులు చూస్తున్నారన్నారు. కావాలని వారి పొట్టకొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిబంధనలకు అనుగుణం గానే ఇసుక రాంపులు నడుస్తున్నా వై.సి.పి. నాయకుల అక్రమాలు, దౌర్జన్యాలు అంటూ బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. నిబంధనలు అనుగుణంగానే ఇసుకను అందరికీ అందుబాటులో ఉంచాలని, భవన నిర్మాణాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.చిర్ల వెంట వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఇసుక రాంప్ కార్మికులు,లారీ డ్రైవర్లు, ఓనర్లు తదితరులు ఉన్నారు



# ఫస్ట్ తారీకుకు పెన్షన్ ఇవ్వలేని దీనస్థితిలో వైసిపి

## గాజింగం సత్తిబాబు

**గోకవరం ఏప్రిల్ 1ప్రభాత వార్త**

గోకవరం.నెలలో మొదటి తారీఖున పెన్షన్ అందించలేక తికమక పడుతుందని,వీరి యొక్క చేతగానితనాన్ని ప్రతిపక్షం పై రుద్దుతున్నారని గోకవరంలో టిడిపి నాయకులు వైసిపి పై మండిపడ్డారు. సోమవారం నాడు తెలుగుదేశంపార్టీ నాయకులు, గోకవరం మాజీ సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్తిబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పరిపాలన అప్పుల మీదే సాగించిందని, సంపద సృష్టించలేక పెన్షన్ ఇవ్వడానికి కూడా ఇప్పుడు దిక్కులు చూస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. ఎలక్షన్ కమిషన్ వాలంటీర్ వ్యవస్థను పక్కన పెట్టిందని దానికి కూడా జగన్మోహన్ రెడ్డే కారణమని ఎందుకంటే వాలంటీర్లకు ఉద్యోగ భద్రత లేకుండా చేసే వారి యొక్క విలువైన సమయాన్ని పార్టీ కోసం వాడుకోవడమే ఇందుకు ప్రధాన కారణమని ఆయన తెలిపారు. ఇది ఒక విధంగా వాలంటీర్లకి జగన్ ద్రోహం చేశాడని, ప్రజల సొమ్ముతో వాలంటీర్లును రాజకీయ కార్యకర్తలాగ వాడుకోవడం తగదని ఎలక్షన్ కమిషన్ తెలిపిందని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు వల్లే పెన్షన్ లు ఆగిపోయాయని వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ,అలాంటి వారికి వాస్తవాలు తెలియజేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. పంచాయతీ ఎకౌంట్లో డబ్బులు వేయకుండా అబద్ధపు మాటలు మాట్లాడటం తగదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఏది దొరికితే అది దోచుకు తిన్నారని చివరకు మట్టి మశానం కూడా వైసిపి నాయకులు మింగేసారని ఆయన వైసిపిని ఎద్దేవా చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో పంచాయతీ వ్యవస్థ ద్వారా పెన్షన్ సక్రమంగా సమయానికి అందేవని, రెండు వందల పెన్షన్ కూడా రెండు వేలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదని అయన గుర్తు చేశారు. పంచాయతీ సిబ్బంది తో పాటు ఇప్పుడు సచివాలయం ఉద్యోగులు ప్రతి గ్రామంలో ఉన్నారని డబ్బులు ఉంటే పెన్షన్ ఇవ్వడం ఒక రోజుపని అని కానీ వైసీపీ అలా చేయకుండా వృద్ధులు,వికలాంగులు, వితంతువులు,ఒంటరి మహిళల జీవితాలతో ఆడుకుంటుందని ఆయన తెలిపారు. వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులను ప్రతిపక్ష నాయకుడైన చంద్రబాబు నాయుడుపై రుద్దితే సహించేది లేదని వైసీపీ నాయకులను సత్తిబాబు హెచ్చరించారు. తెలుగుదేశం



నాయకులు మాజీ జెడ్పిటిసి డాక్టర్ పాలూరు బోసు బాబు మాట్లాడుతూ పెన్షన్ ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని, జగన్ అధికారం నుండి దిగిపోయే ముందు తన సొంత కంపెనీలకు సొంత కాంట్రాక్టర్లకు మేలు చేసే విధంగా 2500 కోట్లు బిల్లులు చెల్లించడం జరిగిందని అందువల్లే పెన్షన్ లు ఇవ్వడానికి ఆలస్యం అవుతుందని బోసు తెలిపారు. తెలుగుదేశం రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ గునిపే భరత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సచివాలయం సిబ్బందితో ఒకరోజు టెన్షన్ కార్యక్రమం పూర్తి చేయొచ్చని కానీ కావాలని వైసిపి పెన్షన్ దారులతో చలగాటమాడుతుందని ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందని, ప్రతి సచివాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజక్కల చిన్ని,బొబ్బర్ల కామరాజు, బరుకు రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీపై జగన్ సర్కార్ విష ప్రచారం...

## జగన్ ప్రభుత్వం డ్రామాలు...

## ఎమ్మెల్యే వేగుళ్ల ధ్వజం...

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

ఫించన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు రూ.13వేల కోట్లు సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టి, ఖజానా ఖాళీ కావడంతో జగన్ ప్రభుత్వం మరో కొత్త డ్రామాకి తెరలేపారని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మండిపడ్డారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియాతో సమావేశంలో ఆయన తోట త్రిమూర్తులు పై దుమ్మెత్తిపోశారు. ఆయనది నాలుకో తాడి బద్దో అర్థం కావడం లేదన్నారు. ఫించన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కారణం గాని తెలుదేశంపార్టీది కాదన్నారు. వారు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవటానికి తమపై రుద్దడం సిగ్గుచేటన్నారు. 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధప్రాతిపదికన ఫించన్లు ఇంటి వద్దే పంపిణీ చేయవచ్చునన్నారు. పేదలపై అంత ప్రేమ ఉన్న జగన్ రెడ్డి ఏప్రియల్ 1వ తారీఖు నుంచే ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేయాలని ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని ప్రశ్నించారు.

ఒకటో తారీఖున ఫించన్లు ఇవ్వాల్సిన డబ్బును , జనవరి 23న బటన్ నొక్కిన ఆసరా డబ్బును, ఫిబ్రవరి 16న బటన్ నొక్కిన చేయుత డబ్బును, ఫిబ్రవరి 29న పామర్రులో బటన్ నొక్కిన విద్యా దీవెన డబ్బును, మార్చి 14న బటన్ నొక్కిన ఈబీసీ నేస్తం డబ్బును, ఆరోగ్యశ్రీ కి ఇవ్వాల్సిన నిధులు రూ.13 వేల కోట్లు, మార్చి 16 నుంచి 30వ తారీఖు లోపల అంటే 15 రోజుల్లోనే జగన్ రెడ్డి తన అనుకూల కాంట్రాక్టర్లకు మొత్తం దోచిపెట్టారని ఆరోపించారు. దీంతో ఫించన్లు ఇవ్వడానికి నేడు ఖజానాలో సరిపడా నిధులు లేవన్నారు. అందుకే తన దుర్మార్గాన్ని కప్పిపెట్టుకోవడానికి జగన్ రెడ్డి ఎన్నికల కమీషన్ పైనా, నిమ్మగడ్డ రమేష్ కుమార్ టీడీపీ పైన దుష్ప్రచారం చేయిస్తున్నారని దుయ్యబట్టారు. బ్యాంకులకు శెలవు అని తెలిసి ఆ ముందురోజే డబ్బులు ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. ఈరోజు వరకూ మూడు మండలాలకు, మున్సిపాలిటీకి ఫించన్లు పంపిణీ చెయ్యటానికి డబ్బులు రాని విషయం వాస్తవమా? కాదా? తోట త్రిమూర్తులు సమాధానం చెప్పాలన్నారు. ఫించను దారుల పట్ల వైసిపి కి ఏ మాత్రం శ్రద్ధ ఉన్నా ఖజానాలో ఉన్న డబ్బు కాంట్రాక్టర్లకు దోచిపెట్టకుండా ఫించన్లకు నిధుల కొరత పెట్టేవారు కాదన్నారు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించను పంపిణీ చేయించకపోవడానికి కారణం నిధులు కొరతే గాని తెలుగుదేశంపార్టీ కాదన్నారు. దీనికి ఋజువు ఏప్రియల్ 3వ తారీఖు నుంచి ఫించన్లు పంపిణీ చేస్తారని మార్చి 28న సాక్షి దినపత్రికలో జగన్ రెడ్డి ప్రభుత్వం చెప్పిన వార్తను ప్రచురించిందన్నారు. ఎందుకు ఇలా సాక్షిలో రాశారో తోట త్రిమూర్తులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వాస్తవాన్ని కప్పిపెట్టి ఎన్నికల లబ్ది కోసం దుష్ప్రచారానికి తెరలేపారన్నారు. ఇటువంటి నీచరాజకీయాలు చెయ్యటం వైసీపీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ప్రతి నెల ఒకటో తేదీ నుంచి ఇంటికి వచ్చి పెంచిన రూ 4 వేలు పింఛన్లు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాదా ప్రసాదరావు, చింతపల్లి రామకృష్ణ, కుక్కల రామారావు, సూరంపూడి గనిరాజు, వాసంశెట్టి శ్రీనివాసు, తదితర్లు పాల్గొన్నారు.



# ఘనంగా భాష్యం స్కూల్ వార్షికోత్సవం

**కొత్తపేట, ఏప్రిల్ 1, ప్రభాత వార్త:**

కొత్తపేట భాష్యం స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.లోకేశ్వరం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు కృషి పట్టుదలతో విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని ఉద్బోధించారు. తల్లిదండ్రులకు, విద్య నేర్పిడి గురువుల పట్లా పిల్లలు విధేయత కలిగి ఉండాలని సూచించారు. యానివర్సరీ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు.. కార్యక్రమంలో చామ్స్ ప్రిన్సిపాల్ ఎన్.రమా జ్యోతి, నల్లా గోపీ, బోరు శ్రీనివాస్, పద్మావతి ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# సత్యదేవుని ఆలయ పున ప్రతిష్టకు పుష్కరకాలం

## అప్పటికి వైదిక బృందాన్నికి సన్మానం

## ఈవో రామచంద్రన్ సన్మానించిన కమిషనర్

**అన్నవరం శంఖవరం ఏప్రిల్ 1 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయ పునః ప్రతిష్ట చేసి పుష్కర కాలము పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, మరియు దస్త్రం పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారికి ప్రత్యేక నివేదనలు సమర్పించి, భక్తుల యావన్మందికి ప్రసాదముగా పులిహోర, బూరె, గోధుమ నూక ప్రసాదము, కదంబం వితరణ చేయుట జరిగినది. తదుపరి అప్పటి వైదిక సిబ్బంది అయిన 5 మందికి ముష్టికామశాస్త్రి గొల్లపల్లి వెంకట రామ సుబ్రహ్మణ్య ఘనాపాఠి గారు, ఓరుగంటి ఫణి శర్మ నాగభట్ల సత్యనారాయణ , కొండవీటి సత్యనారాయణ లను కళావేదిక వద్ద కమిషనర్, దేవాదాయశాఖ చేతుల మీదగా వారికి నూతన వస్త్రములు, శాలువ, శ్రీ స్వామివారి షీల్డ్, మరియు శ్రీ స్వామివారి ప్రసాదమును ఇచ్చి ఘనంగా సత్కరించుట జరిగినది. అదేవిధంగా ఆలయ పున ప్రతిష్ట సమయంలోను పుష్కరకాలం అనంతరం విధులు నిర్వహిస్తున్న కార్యనిర్వహణ అధికారి కే రామచంద్ర మోహన్ ను కమిషనర్ సత్యనారాయణ ఘనంగా సత్కరించారు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూచిపూడి నృత్యములు, కోలాటాలు నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల సూపర్డెంట్లు పాల్గొన్నారు





# మున్సిపాలిటీలో ఫర్నీచర్ ధ్వంసం చేసిన కాంట్రాక్టర్లు

## - పెండింగ్ బిల్లులు చెల్లించలేదని ఆగ్రహం



అద్దాలను, ఫర్నీచర్‌ను ధ్వంసం కాంట్రాక్టర్లు

**హిందూపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు ఇంకా క్లియర్ చేయలేదని ఆగ్రహం వ్యక్తంన చేస్తూ మున్సిపల్ కాంట్రాక్టర్లు వీరంగం సృష్టించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంకు సోమవారం కాంట్రాక్టర్లు వైసి ప్రభాకర్, బాలాజీ, తౌసిఫ్ తదితరులు వచ్చారు. మార్చి 31వతేదీ అయిపోయినప్పటికి తమకు రావాల్సిన దాదాపు 2 కోట్ల రూపాయల బిల్లులు ఎందుకు ఇవ్వలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. సిఎఫ్ ఎంఎస్ విధానం ద్వారా స్థానిక కార్యాలయం నుండి బిల్లులను పాస్ చేసి పంపామని ప్రస్తుతం అనంతపురంలోని ఆడిట్ విభాగంలో పెండింగ్‌లో వుందని కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి వివరించే ప్రయత్నంచేశారు. మిగిలిన అన్ని మున్సిపాలిటీల్లో బిల్లులు క్లియర్ అయినప్పటికి ఇక్కడ మాత్రం ఎందుకు రాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అకౌంట్స్ విభాగానికి వెళ్లారు. అక్కడి టేబుల్‌పై వున్న అద్దాలను, ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి నిరసన వ్యక్తం చేశారు. పది రూపాయల వడ్డీకి అప్పు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేశామని, ఇప్పుడు బిల్లులు పెండింగ్ పెడితే మా పరిస్థితి ఏంటని వారు మీడియాతో పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో వేరే పార్టీ అధికారంలోకి వస్తే బిల్లులు క్లియర్ అవుతాయో లేదో అని అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై కమీషనర్ మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వడం జరిగిందని అయితే వాటిలో ఇంకా 1.24 కోట్లకు సంబంధించి బిల్లులను తాము ఇక్కడి నుండి పాస్ చేసి ఆడిట్ విభాగానికి పంపడం జరిగిందన్నారు. అడిట్‌లో పని చేసే ముగ్గురు అధికారులను ఉన్నతాధికారులు ఇటీవల ఎన్నికల విధుల్లోకి తీసుకోవడంతో బిల్లులు పాస్ చేసే ప్రక్రియ నిలిచిపోయిందని వివరించారు. కాగా కార్యాలయంలో కాంట్రాక్టర్లు దాడి చేసిన సంఘటనపై పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



# ట్యాంకర్ పేలి ఇద్దరు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గొల్లప్రోలు, ఏప్రియల్ 1, ప్రభాతవార్త :** శంఖవరం మండలం కత్తిపూడి గ్రామం రావికంపాడు రోడ్డు శివారులో ఆయిల్ ట్యాంక్ నిచ్చెనకి వెల్డింగ్ చేస్తుండగా ట్యాంకర్ పేలి ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. కత్తిపూడి గ్రామానికి చెందిన బూరా శామ్యూల్ అనే వ్యక్తి ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ట్యాంకర్ వెనుక భాగంలో నిచ్చెన ఊడిపోవడంతో వెల్డింగ్ కోసమని కత్తిపూడి, రావికంపాడు శివార్లలో గల వెల్డింగ్ షాప్ వద్దకు వెళ్లాడు. కత్తిపూడి గ్రామానికి చెందిన కొచ్చెర్ల ప్రభాకర్ అనే వ్యక్తి వెల్డింగ్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. వెల్డింగ్ చేసే సమయంలో ఖాళీ ట్యాంకర్ ఒక్కసారిగా పేలడంతో ఆ అదురుకు పక్కన ఉన్న ఇనుప కమ్మెలపై పడి తలకు బలమైన గాయాలు అవ్వడంతో డ్రైవర్ , వెల్డర్ అక్కడికక్కడే మృతి చెందారు.

# సైకాలజీ, ఫిలాసఫీల్లో మాస్టర్స్ పూర్తిచేసిన ఏఎన్‌యు విసి రాజశేఖర్



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** విద్యకు వయస్సుతో, వృత్తితో సంబంధం లేదంటారు పెద్దలు,చిన్నతనం నుంచే విద్యాబుద్దులు నేర్చుకోవాలని తల్లిదండ్రులు తమ పిల్లలను వారిస్తూ ఉంటారు. చాలామంది తమకు నచ్చిన రంగాలవైపు మొగ్గుచూపుతుంటారు. ఈ క్రమంలో వారు అనుకున్న లక్ష్యాలు సాధించి తల్లిదండ్రులకు మంచి గుర్తింపును ఇస్తుంటారు.ఇదిలా ఉంటే "లేటు వయస్సులో లేటెస్టు డిగ్రీలు" సాధించిన వారు చాలా తక్కువ మంది ఉంటారు.వారిలో ముందువరుసలో నిలుస్తారు విసి ప్రొఫెసర్ రాజశేఖర్,ఎంఏ ఇంగ్లీష్,ఎంఫిల్,పిహెచ్‌డి పూర్తిచేసి అధ్యాపక వృత్తిని చేపట్టిన రాజశేఖర్ అనతి కాలంలోనే 100కు పైగా ఎంఫిల్,పిహెచ్‌డి డిగ్రీలను అందించిన అధ్యాపకునిగా ఘనతకెక్కారు.పరిశోధన పటిమ,పరిపాలన అనుభవం పరిగణనలోనికి తీసుకుని రిజిస్ట్రార్ హోదాకు ఎంపికయ్యారు.రిజిస్ట్రార్‌గా తనదైన శైలిలో పరిపాలన చేసి వర్సిటీ అభివృద్ధిని ముందుకు నడిపారు.కొన్నాళ్ళకు ఎఫ్ఏసి వైస్ చాన్సలర్‌గా నియమితులయ్యారు.నాలుగేళ్ళుగా విసిగా పదవి బాధ్యతలు నిర్వహిస్తూనే చదువుపై ఆసక్తికొనసాగిస్తూ విద్యార్థిగా మారాడు.ఎంత బిజిగా ఉన్న నిత్యం 3గంటలపాటు పుస్తకాలు చదవడం ఆయనకు హాబీగా అలవాటుపడింది,తనకు నచ్చిన మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ ఇన్‌ఫిలాసఫీ,మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ ఇన్ సైకాలజీ కోర్సులను పూర్తిచేశారు.కోర్సులుపూర్తయిన సందర్భంగా విజయవాడ ఇగ్నో రీజనల్ సెంటర్ నుంచి అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రసాద్‌బాబు విసి రాజశేఖర్‌కు కోర్సులకు సంబంధించిన ప్రొవిజనల్ సర్టిఫికేట్‌తో పాటు మార్కుల జాబితాలను కూడా అందజేశారు.తనకు నచ్చిన అంశాలను నేర్చుకోవడానికి ఎప్పుడూ విద్యార్థిగానే ఉంటానని విసి పేర్కొన్నారు.ఈ సందర్భంలో నూట అధ్యక్షుడు డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ వైస్ చాన్సలర్‌గా విధులు నిర్వహిస్తూ విద్యార్థిగా పిజీ కోర్సులన పూర్తిచేయడం చాలా అరుదని అలాంటి ఘనతను సాధించిన రాజశేఖర్‌కు అభినందనలు తెలిపారు.ఇలాంటి ఆలోచన సరళి యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని కొనియాడారు.

# 9నుండి వసంత నవరాత్రులు



వేదవిద్యార్థులకు సంస్కృత పుస్తకాలు అందజేస్తున్న ఇఒ

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 1, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 9 నుండి వసంత నవరాత్రులు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ క్రోధనామ సంవత్సరం ప్రారంభం ఉగాది పర్వదినం సందర్భంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 9 రోజులు పలు రకాల వర్ణమయ పుష్పములతో దుర్గమ్మకు అర్చనలు నిర్వహిస్తామన్నారు. 9వ తేదీ ఉదయం శ్రీ అమ్మవారికి సుప్రభాత సేవ నిర్వహించిన అనంతరం శ్రీ అమ్మవారికి, ఉపాలయములందలి దేవతామూర్తులకు స్నపనాభిషేకం అనంతరం అలంకారం, నివేదన, మారతి, ఉదయం 8 గంటలకు శ్రీ అమ్మవారి దర్శనం ప్రారంభమవుతాయన్నారు. ఉదయం 8.15గంటలకు నవరాత్రుల కలశ స్థాపన, ప్రత్యేక పుష్పార్చనలను శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి మందిరము వద్ద ఏర్పాటు చేసిన వేదికవద్ద నిర్వహిస్తామన్నారు. ఉగాది సందర్భంగా మధ్యాహ్నం 3 గంటలకు పంచాంగ శ్రవణము ధర్మపథం వేదికపై జరుగుతాయని, సాయంత్రం 4 గంటలకు మండపపూజ, అగ్నిప్రతిష్టాపన, యాగశాలనందు రుద్రహోమం నిర్వహించి, సాయంత్రం 6 గంటలకు వెండి రథోత్సవాన్ని శ్రీ మల్లిఖార్జున మహామండపం నుండి నిర్వహిస్తామన్నారు. ఈ రథోత్సవం మహామండపం నుండి కనకదుర్గానగర్, బ్రాహ్మణవీధి, జమ్మిదొడ్డి, కోమలావిలాస్ సెంటర్, రమణయ్య కూల్‌డ్రింక్స్ షాపు, బోడెమ్మ హోటల్, 1టౌన్ పోలీస్ స్టేషన్, సామారంగం చౌక్, శ్రీనుహోటల్, బ్రాహ్మణవీది, రథం సెంటర్, కనకదుర్గానగర్ మీదుగా తిరిగి శ్రీ మల్లిఖార్జున మండపంకు చేరుకుంటున్నారు. అలాగే ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 16వ తేదీన క్షేత్రపాలక ఆంజనేయస్వామివారికి శ్రీ అమ్మవారి మెట్ల వద్ద గల శ్రీ ఆంజనేయస్వామివార్లకు అభిషేకం, ఆకుపూజ, 17వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా ఉదయం 10 గంటలకు ధర్మపథం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. 18 వ తేదీ ఉదయం పూర్ణాహుతి జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటలకు శ్రీ రాముల వారి పట్టాభిషేకం జరుగుతుందని భక్తులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక పుష్పార్చన ఆర్జిత సేవలో పాల్గొనే భక్తులు రు.2,500 ఉభయ రుసుము చెల్లించి ఉదయం 9 గంటలకు దంపతులిద్దరు పాల్గొనవచ్చని, వారికి శేషవస్త్రం, శ్రీ అమ్మవారి శ్రీచక్రపీఠం, పెద్దలడ్డు ఒకటి అందిస్తామన్నారు.

- ఉగాదినాడు నిలిపివేసే పూజల వివరాలు:

దుర్గమ్మ ఆలయంలో ఈనెల 9న శ్రీ అమ్మవారి ప్రదక్షణలు, సుప్రభాతసేవ, వస్త్రాలంకరణసేవ, ఖడ్గమాలార్చన, గణపతిహోమం, నవగ్రహశాంతి హోమం, పల్లకీసేవ నిర్వహిస్తామని, అలాగే ఈనెల 9 నుండి 24వ తేదీ వరకు రుద్రహోమం, మృత్యుంజయహోమం, నిర్వహిస్తామన్నారు. శాంతికళ్యాణము, పల్లకీసేవలను 19వ తేదీ నుండి 27 వరకు నిలిపివేస్తున్నట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు.

- మూలానక్షత్రం సందర్భంగా శ్రీసరస్వతియాగం: దుర్గమ్మ ఆలయంలో మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు శ్రీ సరస్వతి యాగం నిర్వహించారు. పూర్ణాహుతి నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

- దుర్గమ్మసేవలో రాష్ట్ర రోడ్‌సేఫ్టీ అథారిటీ చైర్మన్:

దుర్గమ్మను సోమవారం నాడు రాష్ట్ర రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్, ఐపిఎస్ అధికారిణి అయిన అంజనా సిన్హా దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- వేదవిద్యార్థులకు సంస్కృతభాష పుస్తకాల పంపిణీ:

దుర్గమ్మ ఆలయం నిర్వహిస్తున్న వేదపాఠశాలను సోమవారం ఆలయ ఇఒ కెఎస్ రామారావు దర్శించారు. ఈ సందర్భంగా సంస్కృత భాషయొక్క విశిష్టతను ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన దశదిన సంస్కృత శిక్షణా శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం వేదవిద్యార్థులకు శ్రీ అమ్మవారి సుప్రభాతం, సంస్కృతభాష పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేదపాఠశాల ప్రిన్సిపల్ షణ్ముఖశాస్త్రి, ఉపాధ్యాయులు,. ఆలయాధికారులు పాల్గొన్నారు.

- దుర్గమ్మ ఆలయంలో పూలతో శ్రీచక్రం:

దుర్గమ్మ ఆలయంలో ధర్మపథం వేదిక వద్ద సోమవారం నాడు డా అనంతలక్ష్మి భవానీ సేవదారులతో కలిసి పుష్పాలతో శ్రీచక్రాన్ని చిత్రించారు. కార్యక్రమంలో ఇఒ కెఎస్ రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా అనంతలక్ష్మి ధార్మికోపన్యాసం చేశారు.

- లోకానికి ఆదర్శం శ్రీరామతత్వం: ధర్మపథంలో భాగంగా సోమవారం నాడు ధర్మపథం వద్ద శ్రీరామతత్వము అంశంపై సిహెచ్ వెంకటేశ్వర్లు ధార్మికోపన్యాసం చేశారు. లోకానికి శ్రీరామతత్వం ఆదర్శమని వివరించారు.

# ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న మీసాల గీత!

**విజయనగరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి** విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ఇండిపెండెంట్‌గా ఎన్నికల బరిలో దిగుతున్నారు... ఈమేరకు ఆమె నిర్ణయం తీసుకున్నారు...తన అనుయాయులతో చర్చించిన మీదట ఆమె ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని డిసైడ్ అయిపోయారు... నిజానికి ఆమె ఇప్పటి వరకూ సైలెంట్ మోడ్‌లోనే ఉన్నారు...గత ఎన్నికల్లో టిక్కెట్ రాకపోయినా..ఈసారి జరిగే ఎన్నికల్లో తనను ఎక్కడో అక్కడ ఎకామడేట్ చేయకపోతారా అనే ఆశతో ఆమె ఇప్పటి వరకూ వెయిట్ చేశారు...ఈ క్రమంలోనే ఆమె పేరు కాసేపు గజపతినగరం నియోజకవర్గం అని, మరి కాసేపు చీపురుపల్లి నియోజకవర్గం అని, మళ్ళీ అంతలోనే విజయనగరం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి అని ప్రచారం జరిగింది....ఈ ప్రచారాన్ని నిజం చేస్తూ టీడీపీ నిర్వహించిన ఐవీఆర్‌ఎస్‌లో కూడా ఆమె పేరును చేర్చి అభిప్రాయం తీసుకున్నారు...కానీ అంతలోనే...చీపురుపల్లికి కళా వెంకట్రావు పేరును, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థిగా కలిశెట్టి అప్పల నాయుడి పేరును ఖరారు చేస్తూ అధికారికంగా జాబితా కూడా విడుదల చేశారు.. దీంతో సహజం గానే హతాశురాలైన మీసాల గీత ఆలోచనలో పడ్డారు...



పుండు మీద కారం జల్లిన చందంగా జాబితా విడుదల చేసిన తర్వాతైనా పార్టీ హై కమాండ్ తనను పిలిచి ఏదో ఒకటి చెప్పకపోతుందా అని కూడా గీత ఎదురు చూశారు...చీపురుపల్లి లేకా, గజపతినగరం లేకా, విజయనగరం పార్లమెంటరీ టిక్కెట్ లేకా...అదీ ఇదీ ఏదీ లేక తనను పార్టీ హై కమాండ్ చిన్న చూపు చూడడం ఆమెను బాధించింది...ఏదీ ఇవ్వకపోగా, ఎక్కడా ఎకామడేట్ చెయ్యకపోగా కనీసం తనను పిలిపించి మాట్లాడకపోవడాన్ని ఆమె ప్రస్టేజ్‌గా తీసుకున్నారు...ఈ నేపథ్యంలో ఆమె క్లియర్‌కట్ నిర్ణయం తీసుకున్నారు... ఇండిపెండెంట్‌గా ఎన్నికల బరిలో దిగుతున్నారు...గెలుస్తామా, ఓడతామా అనేది సెకండరీ అని...కనీసం మాట వరసకైనా అనలేదని ఆమె అంటున్నారు...ఇండిపెండెంట్‌గా బరిలో దిగడం ఖాయమని ఆమె చెబుతున్నారు...

# వలంటీర్లను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ చేయాలి

## జైభారత్ నేషనల్ పార్టీ,లిబరేషన్ కాంగ్రెస్ నేతలు జె వివి లక్ష్మీనారాయణ,విజయ్‌కుమార్ ఫిర్యాదు

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్తప్రతినిధి:** వాలంటీర్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికార ముఖేష్‌:కుమార్ మీనాకు జైభారత్ నేషనల్ పార్టీ,లిబరేషన్ కాంగ్రెస్ నేతలు జె వివి లక్ష్మీనారాయణ,విజయ్‌కుమార్ ఫిర్యాదు చేసారు.వారిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలని కోరారు.అనంతరం వివి లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని ఈసీని కోరినట్లు చెప్పారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు పెట్టాలని,వాలంటీర్లు, మెప్మా సిబ్బందిని బదిలీ చేయాలని కోరామని చెప్పారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులు జరగాలన్నారు,సస్పెండైన వాలంటీర్లు వైకాంగ్రెస్ పార్టీకి పనిచేస్తున్నారు.ఒక ప్రాంతానికి చెందిన వాలంటీర్లును వేరే ప్రాంతాలకు పంపాలన్నారు. ఉదాహరణకు చెందిన వారిని రాయలసీమ జిల్లాలకు పంపాలన్నారు.వాలంటీర్లు స్దానికంగా ఉంటే ఎన్నికలు పారదర్శకంగా జరగవన్నారు. ఎన్నికల సంఘం వాలంటీర్లును తొలిగించడం గాక,బదిలీ చేయాలన్నారు.వివి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో తమ పార్టీకి ప్రజల్లో ఆదరణ ఉందన్నారు.పార్టీ అభ్యర్దులను అన్ని నియోజకవర్గాల్లో నిలబెట్టే ఆలోచన ఉందన్నారు.ఇదే సందర్భంలో భావసారుపత్య కలిగిన పార్టీలతో కలసి ముందుకు సాగుతామన్నారు.ఎన్నికల్లో మద్యం,నగదు పంపిణీ నియంత్రించాలన్నారు.ఎన్నికల సంఘం తమ పార్టీకి టార్జిలైటు గుర్తు కేటాయించిందన్నారు.

# అనంతలో అసంతృప్త వాదులకు వైఎస్ జగన్ అభయం

## - నేనున్నా.. మీ కండగా పార్టీ కోసం పని చేయండి - సంజీవపురం శిబిరంలో సీఎం జగన్ బుజ్జగింపులు - శింగనమల, అనంతపురం అర్బన్ నేతలతో భేటి



జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో సంజీవపురం క్యాంపులో వైసీపీలో చేరుతున్న పుట్టపర్తి టిడిపి నాయకులు, చిత్రంలో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కూడా ఉన్నారు.

**అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా రంగంలోకి దిగి వైసీపీలో అసంతృప్తి వాదులతో బుజ్జగింపులకు శ్రీకారం చుట్టారు. వారి సమస్యలు, అభిప్రాయాలు విని నేనున్నా మీకు అండగా నన్ను మీరు ఎప్పుడైనా కలవచ్చు. ప్రస్తుతం పార్టీ అధిష్టాన వర్గం ఎంపిక చేసిన ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను కలిసి కట్టుగా పనిచేసి గెలిపించుకుని రావాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అసంతృప్తి వాదులకు దిశ నిర్దేశం చేసిటన్లు తెలియవచ్చింది. శింగనమల, అనంతపురం అర్బన్, పెనుకొండ, రాప్తాడు, ధర్మవరం, పుట్టపర్తి శాసనసభ స్థానాల్లో పలువురు నేతలతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గాల వారీగా వేరువేరుగా మాట్లాడినట్లు సమాచారం. ఒకానొక దశలో ఎమ్మెల్యే అభ్యర్థులపై కొందరు ఫిర్యాదులు కూడా చేయగా వాటిని సీఎం ఆలకించి ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని ప్రత్యేకంగా సీఎం ఆదేశించినట్లు సమాచారం. ఏప నియోజకవర్గాల్లో ఎవరెవరు తటస్థంగా ఉన్నారు, ఎవరెవరు అసంతృప్తితో ఉన్నారో అలాంటి నాయకుల పేర్లను ఐ ప్యాక్ బృందం సీఎం కార్యాలయానికి ముందుగా నివేదించినట్లు తెలిసింది. ఆ నివేదికల ఆధారంగా అసంతృప్తితో ఉన్న నాయకులందరినీ నియోజకవర్గాల వారీగా సీఎం జగన్ వద్ద హాజరయ్యే విధంగా వైసీపీ నాయకులు యత్నించారు. అందులో భాగంగా శింగనమల శాసనసభ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి ఎం.వీరాంజినేయులు ఎంపికపై కొందరు బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేసి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అందులో భాగంగా శింగనమల నియోజకవర్గ వైసీపీ నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, తరిమెల గోకుళ్‌నాథ్‌రెడ్డి, చామలూరు రాజగోపాల్, బుక్కరాయ సముద్రం రాజశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి రామకృష్ణ తదితరులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో సంజీవపురం క్యాంపులో బేటీ అయ్యారు. ఈ బేటీలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితరులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా అసంతృప్తి వాదులు తమ అభిప్రాయాలను పార్టీలో తమ ఇబ్బందులను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఎన్నికల్లో శింగనమల వైసీపీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పని చేయాలని మీకు ఎలాంటి సమస్య ఉన్నా ఎవరితో ఇబ్బంది ఉన్నా తమతో కలవచ్చని సీఎం వారికి హితవు చెప్పినట్లు సమాచారం. ఈ సంఘటనతో సీఎం ఇచ్చిన హామీతో శింగనమల నియోజకవర్గంలో వైసీపీ అసంతృప్తి నాయకులు మూడు నాలుగు రోజుల్లో పార్టీలో చురుగ్గా పని చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.


**అనంతపురం అర్బన్ నేతలు కూడా సీఎంతో బేటి :** అనంతపురం అర్బన్ స్థానానికి టికెట్ ఆశించి దక్కని నేతలు పార్టీలో స్తబ్దతగా ఉన్న నేతలు కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని సంజీవపురం క్యాంపులో బేటి అయినట్లు సమాచారం. అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు, ఉర్దు అ కాడమి చైర్మన్ నదీం, అనంతపురం డిప్యూటీ చైర్మన్‌కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు చవ్వా రాజశేఖర్‌రెడ్డి, అనంతపురం మాజీ మేయర్‌రాగే పరుశురామ్ తదితరులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. అనంతపురం అర్బన్ స్తానంలో పార్టీ నేతలు తమను పట్టించుకోలేదని తమకు ఎలాంటి గుర్తింపు లేదని కొందరు నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్నా తమకు టికెట్ దక్కలేదని కూడా అభిప్రాయ పడినట్లు సమాచారం.

# తాడిపత్రిలో భారీగా నగదు పట్టివేత

## రూ. 1.31 కోట్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

## ఆధారాలు లేకపోవడంతో ఐటీ అధికారులకు అప్పగింత

**తాడిపత్రి,ఏప్రిల్1, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల ప్రకటన వెలువడటంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఆదివారం సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో ముగ్గురు వ్యక్తుల నుంచి రూ.1,31,35,750 లు కోట్లు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ నగదు రవాణాను అరికట్టడంలో భాగంగా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు, డీఎస్పీ సీఎం గంగయ్య ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణ సీఐ మురళీకృష్ణ, రూరల్ సీఐ లక్ష్మీకాంతరెడ్డిలు చేపట్టిన తనిఖీల్లో ఈ నగదు పట్టుబడింది. తాడిపత్రికి చెందిన బంగారు వ్యాపారి షేక్ మస్తాన్ వలి, షేక్ నజీమున్నీసా, షేక్ రషీదా అనే ముగ్గురు వ్యక్తులు పోలీసుల తనిఖీలను చూసి అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో వారిని తనిఖీ చేయగా ఈ నగదు లభ్యమైనట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి రసీదులు వారి వద్ద లేకపోవడంతో ఆదాయపన్ను శాఖ అధికారులకు అప్పగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. షేక్ మస్తాన్ వలి ఇతర రాష్ట్రాల నుంచి బంగారు కొనుగోలు చేసి ఇక్కడికి తెచ్చి విక్రయిస్తుంటాడని తెలుస్తోంది.పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ గంగయ్య, సీఐలు మురళీకృష్ణ, లక్ష్మీకాంతరెడ్డివివరాలు వెల్లడించారు.




# జగన్ మాదిగల ద్రోహి: ఎమ్మార్పిఎస్ నేత పేరెల్లి ఎలిషామాదిగ

**విజయవాడ, ఏప్రిల్ 1, ప్రభాత'వార్త' :** జగన్ మాదిగల ద్రోహి అని ఎమ్మార్పిఎస్ నేత పేరెల్లి ఎలిషామాదిగ ఆరోపించారు. సోమవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమారుడైన జగన్ మోహన్‌రెడ్డి ఆయన రాజకీయ వారసుడు మాత్రం కాదంటూ కొట్టిపడేశారు. మందాకృష్ణ మాదిగ పాల్గొంటున్న మార్చి 29న జరగాల్సిన మాదిగల సభను దుర్మార్గంగా జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అడ్డుకుందంటూ దుయ్యబట్టారు. ఈ సభను ఎట్టపరిస్థితుల్లోనూ జరిపి తీరుతామని ఆయన పునరుద్ఘాటించారు. ఫిబ్రవరి 6, 7, 8 తేదీల్లో సుప్రీంకోర్టులో రిజర్వేషన్ల వర్గీకరణ విచారణకు ఏపి ప్రభుత్వం తరుపునుండి ఢిల్లీకి లాయర్‌ను పంపకపోవడం వైసిపి మాదిగల ద్రోహిగా ముద్రించబడిందన్నారు. అలాగే 29 రిజర్వ్‌డ్ సీట్లు వుంటే 19 మాలలకు కేటాయించి. 10 మాత్రమే మాదిగలకు కేటాయించారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన జగన్ ప్రభుత్వంపై ప్రశ్నలు సంధించారు. వర్గీకరణకు జగన్ ప్రభుత్వం అనుకూలంగా వుందా లేదా అని ప్రశ్నించారు. మాదిగల అభివృద్ధికి తోడ్పడతామని హామీ ఇచ్చిన ఎన్‌డిఏ కూటమికి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎన్నికల నిబంధనల ఉల్లంఘన - వైఎస్సార్సీకి సానుకూలంగా పనిచేస్తున్న అధికారులు

## - పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఒక్క క్షణం కూడ బాధ్యతల్లో ఉండే అర్హత లేదు - ఎన్నికల కమిషన్‌కు టిడిపి, జనసేన, బిజెపి నేతల ఫిర్యాదు

**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ వైసిపికి అనుకూలంగా అధికారులు పనిచేస్తున్నారంటూ రాష్ట్ర టిడిపి,బిజెపి, జనసేన నేతలు సోమవారం రాష్ట్రఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాకు ఫిర్యాదుచేశారు. వెలగపూడిలోని ఈసి కార్యాలయంలో ఆయన్ని మూడు పార్టీల నేతలు కలిశారు.. అనంతరం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడూత, కొంత మంది ప్రభుత్వ అధికారులు యదేచ్ఛగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ ప్రతిపక్షనేతలు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఒక్క క్షణం కూడా ఆ పదవిలో ఉండే అర్హత లేదన్నారు. పల్లాడు పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజవకర్గాల్లో వైసిపిని గెలిపించి కానుకగా ఇస్తానని జగన్‌కు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ప్రమాణం చేశారని స్థానిక ప్రజలుచర్చించుకుంటున్నారని అన్నారు. నంద్యాల ఎస్పీకి ఈసి చీవాట్లు పెట్టినా అతని వైఖరిలో ఎలాంటి మార్పు లేదన్నారు. నంద్యాల జిల్లాలో టిడిపి కార్యకర్తలపై ఎన్ని దాడులు జరిగినా ఎస్పీ పట్టించుకోవటం లేదన్నారు. తిరుపతి కలెక్టర్ వైసిపి కార్యకర్తగా వ్యవహరిస్తున్నారని, వీరందరినీ తొలగించాలని ఈసీని కోరామన్నారు. ఈనెల 5లోపు పింఛన్లు పంపిణీ చేసేలా ఆదేశించాలని కోరామన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే పింఛన్లు రావని సోషల్ మీడియాలో వైసిపి తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. దీనికి బాధ్యులైన వారందరినీ అరెస్టు చేయాలని కోరామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆగమేఘాలపై మంగళగిరి మునిసిపాలిటీకి రూ.700 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలపై లేని ప్రేమ ప్రత్యేకంగా మంగళగిరి మునిసిపాలిటీపై ఎందుకు ? అని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులోఉండగానే జీఓను ఎలా ఇస్తారని ప్రశ్నించారు.. ఈ జీవోను వెనక్కి తీసుకోవాలన్నారు. మంగళగిరిలో లోకేష్ గెలుపు ఖాయమైందని, అందుకే వైసిపి ప్రభుత్వం అనైతిక చర్యలకు పాల్పడుతోందని అన్నారు.. తొలగించిన 440 మంది వలంటీర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, చర్చిలు, దేవాలయాల్లో వైసిపి నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించటం ఎన్నికల కోడ్ ఉల్లంఘనే అవుతుందన్నారు. గుంటూరు వైకాపా ఎంపి అభ్యర్థి కిలారు రోశయ్య, పొన్నూరు అభ్యర్థి అంబటి రాంబాబు తమ్ముడు అంబటి మురళీ కృష్ణ ఓ గ్రామలోని చర్చిలో ప్రచారంనిర్వహించారన్నారు..మతం పేరుతో ఓట్లు అడిగారని అన్నారు.. వీరిపై చర్యలు తీసుకోవాలనికోరామని వర్ల రామయ్య తెలిపారు.. మేం చేసిన ఫిర్యాదులపై అన్ని అంశాలపై సిఇఒ సానుకూలంగా స్పందించి వాటిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని చెప్పారని అన్నారు.



సోమవారం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి, జనసేన, బిజెపి నేతలు

ప్రకృతి వైపరీత్యాన్ని గుర్తించకుండా కరవు పేరిట

# బిఆర్ఎస్, బిజెపి రాజకీయం

## పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం

**కొహెడ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** ప్రకృతి వైపరీత్యాన్ని గుర్తించకుండా కరవు పేరుతో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రాజకీయం చేస్తున్నాయని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని లక్ష్మీగార్డెన్స్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీని నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తకు పదవులు వచ్చేలా చూస్తామన్నారు. కార్యకర్తలు సమన్వయంతో మెదిలి పార్లమెంటు ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ కరవు తెచ్చిందని మాజీ సిఎం కెసిఆర్ అనడాన్ని ఆయన తప్పుపట్టారు. కరువుకు కాంగ్రెస్ కారణమని చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించాలన్నారు. ఎంపిగా బండి సంజయ్ 5 యేళ్ల కాలంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అరు గ్యారెంటీలను అమలుచేసి తీరుతుందన్నారు. అంతకుముందు మండల పరిధిలోని చెంచల్‌చెరువుపల్లిలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం, నవగ్రహ ధ్వజ శిఖర యంత్రం, ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మంద ధర్మయ్య, దొమ్మాట జగన్‌రెడ్డి, గొరిట్యాల లక్ష్మణ్, శెట్టి సుధాకర్, మల్లారెడ్డి, వేల్పుల వెంకటస్వామి, బందెల బాలకిషన్, బోయిని జయరాజ్, దూలం శ్రీనివాస్, అబ్దుల్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

# 2023-24లో సరకు రవాణా రంగంలో దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ పనితీరు

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గత ఆర్థిక సంవత్సరం 2023...24లో సరుకు రవాణా రంగంలో, సరుకు రవాణా ఆదాయంలో అత్యుత్తమ పనితీరును నమోదు చేసిందని దక్షిణ మధ్యరైల్వే అధికారులు పేర్కొన్నారు. జోన్ మునుపెన్నడూ లేని విధంగా మొట్టమొదటసారిగా సరుకు రవాణాలో 140 మిలియన్ టన్నుల మార్కును ఆదిగమించిందని, 141.117 మిలియన్ టన్నుల సరుకు లోడింగ్‌ను సాధించింది. ఇది గత సంవత్సరం కంటే 8.785 మిలియన్ టన్నుల అధికం అని పేర్కొన్నారు. అదేవిదంగా జోన్ 2023..24 ఆర్థిక సంవత్సరంలో సరుకు రవాణా ఆదాయంలో మొట్టమొదటసారి రూ. 13,000 కోట్ల రూపాయలను అధిగమించింది. రూ. 13,438.76 కోట్లకు చేరుకుంది. ఇది గతేడాది కంటే రూ. 506 కోట్లు ఎక్కువ. దక్షిణ మధ్య రైల్వేలోని అత్యుత్తమ పనితీరు జోన్‌లోని మొత్తం ఆరు డివిజన్లు ప్రదర్శించిన సమిష్టి కృషి ఫలితంగా సాధ్యమైంది. జోన్‌లోని ప్రస్తుత సరుకు రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూనే, సరుకు రవాణా విభాగంలో నూతన పంథాలను ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఈ దిశలో భాగంగా సరుకు రవాణా వినియోగదారులను ఆకర్షించడానికి గతి శక్తి కార్గో టెర్మినల్స్, గూడ్స్ షెడ్‌ల మెరుగుదలలు మొదలైన వాటితో సామర్థ్యాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. గత ఆర్థిక సంవత్సరం 2023...24లో భారతీయ రైల్వేలలోని మొత్తం సరుకు రవాణా పెంపుదలలో దక్షిణ మధ్యరైల్వే నుంచి దాదాపు 11.18 శాతం పెంపుదలకు దోహదం చేసింది. దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ సరుకు రవాణా పనితీరును సాధించడం, మునుపెన్నడూలేని విధంగా అత్యధిక సరుకు రవాణాను నమోదు, ఆదాయాన్ని నమోదు చేయడం ద్వార ఈ కీలక విభాగంలో వృద్ధిని కలుగజేయడంలో జోన్ నిబద్దత, ప్రత్యేక దృష్టి సారించడాన్ని నొక్కి చెబుతుంది. ఈ అత్యుత్తమ విజయానికి ఆపరే టింగ్, కమర్షియల్ టీం చేసిన కృషిని జీఎం అభినందించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదే చొరవను కొనసాగించాలని వారికి సూచించారు.



సరకును లోడ్ చేస్తున్న సిబ్బంది

# సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

## ప్రయాణికుడి వద్ద భారీగా నగదు పట్టివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ స్టేషన్‌లోని పోలీసుల తనిఖీల్లో సరైన పత్రాలు లేని రూ.37 లక్షల డబ్బు బయటపడింది. వివరాల్లోకి వెళ్తే, ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలోని నగరంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. తనిఖీల్లో భాగంగా సికిం దరాబాద్ రైల్వేస్టేషన్‌లోని అనుమానాస్పద ప్రాంతాల్లోనూ, ప్రయాణికుల్లో అనుమానించదగ్గ వారిపైనా తనిఖీలు చేపట్టారు. సర్వసాధారణంగా పోలీసుల తనిఖీ జరుగుతుండగా తమిళ నాడుకు చెందిన లక్ష్మణ రామ్ అనే ప్రయాణికుడు పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో బరువైన లగేజీతో తన దారిన తాను వేగంగా నడవడం ప్రారంభించగా, అనుమానం వచ్చిన రైల్వే పోలీసులు అతనిని పట్టుకుని సోదాలు చేశారు.అతని బ్యాగ్గులో ఉన్న రూ.37 లక్షల డబ్బుని గుర్తించిన పోలీసులు ఈ డబ్బు తనకెలా వచ్చిందని అడుగగా అతడు తడబడుతూ సరైన సమాధానం చెప్పలేక పోయాడు. దాంతో ఆ డబ్బుని స్వాధీనం చేసుకున్న పోలీసులు సరైన పత్రాలు చూపించని కారణంగా ఆ నగదుని సీజ్ చేశారు. లక్ష్మణ రామ్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.



ప్రయాణికుడిని స్వాధీనం చేసుకున్న నగదుతో పోలీసులు

# తెగుళ్ల బారిన మిర్చి.. ఆందోళనలో రైతన్న

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** తెలంగాణలో మిర్చి పంటపై తెగుళ్ల విజృంభిస్తుండటంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రధానంగా మిర్చి తోటలకు ముడత తెగులు వ్యాపిస్తోంది. మొక్కలు నాటిన నెల రోజుల వరకూ పంట బాగానే ఉన్నా తెగులు సోకడంతో చెట్టు పెరుగుదల నిలిచిపోయినట్లు పలువురు చెబుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో చేతికి రావాల్సిన మిర్చి పంటకు ముడత తెగులు సోకడంతో ఇప్పటికీ పూత కూడా రాలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్టు పెరుగుదల లేక పూత, పిందె, కాయ రావడం లేదని అంటున్నారు. కొన్ని చోట్ల ఒక్కో చెట్టుకు 5 కాయలకు మించి దిగుబడి రావడం లేదని వాపోతున్నారు. దీంతో జగిత్యాల, మెదక్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్లగొండ తదితర జిల్లాలో తెగుళ్లతో చివరికు మిర్చి తోటలను పశువులకు మేతగా వదలివేస్తున్నారు. గడ్డి దొరక్క అల్లాడుతున్న జీవాలకు కనీసం ఆకులైనా ఉండాలని వదలివేస్తున్నారు. ఒక్కో మొక్క 2 రూపాయల చొప్పున ఒక్క ఎకరానికి గాను నారు కొనుగోలుకు 16 వేల రూపాయలకు పైగా ఖర్చవుతోంది, అంతేకాకుండా పాటు పొలాన్ని సాగుకు సిద్ధం చేసుకునేందుకు ఖర్చులు, ఎరువులు, కూలీల తదతర వాటికి ఎకరానికి 50 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టినట్లు పలువురు రైతులు చెబుతున్నారు. ఒక్క జగిత్యాల జిల్లాలోనే దాదాపు 900 ఎకరాలకు పైగా తెగుళ్లతో పంట పూర్తిగా నష్టపోగా, మరో వెయ్యి ఎకరాల్లో దిగుబడి సగానికి పైగా తగ్గిపోయిందని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాజన్న ఆలయ అభివృద్ధి

## దేవాదాయ శాఖలో అవినీతిపై విచారణ జరిపిస్తున్నాం

## రాజన్నను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



సోమవారం శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి మొక్కులు చెల్లించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి వారిని సోమవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయని, వాటిపై విచారణ జరిపించి, దేవుడు పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేసి, పాస్ బుక్‌లు అందజేస్తామని చెప్పారు. ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించి ప్రపంచ వ్యాప్తంగా నిధులను తీసుకు వచ్చే ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. కాకతీయుల కాలంలో నిర్మించిన అన్ని ఆలయాలను తిరుపతి దేవస్థానం నిధుల ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గతంలో జరిగిన దోపిడీలు లేకుండా ఆలయాలను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. బాసరలో జరిగిన అవినీతిపై అనేక ఫిర్యాదులు వచ్చాయని, విచారణకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. త్వరలోనే రాజన్న ఆలయ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించి, అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, రాజన్న ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు రాకేష్, కాంగ్రెస్ నాయకులు పుల్కం రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేను ప్రజాశాంతి పార్టీలోనే ఉన్నాను

## ఆ పార్టీ నుండే పోటీ చేస్తా : వరంగల్ ఎంపి అభ్యర్థి బాబుమోహన్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** పార్టీ మారుతున్నట్లు వచ్చే వదంతులను ప్రజలు నమ్మవద్దని నేను ప్రజాశాంతి పార్టీలోనే ఉన్నానని ఆ పార్టీ నుండి ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, వరంగల్ ఎంపి అభ్యర్థి బాబుమోహన్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను పార్టీలో చేరిన రోజు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏపాల్ నన్ను ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేశారని, తెలంగాణ రాష్ట్ర ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులుగా కూడా నేను కొనసాగుతున్నానన్నారు. నేను పుట్టింది పెరిగింది నాబాల్యమంతా వరంగల్‌తోనే అనుబంధం ఉందన్నారు. పార్టీ మారుతున్నానని వదంతులు పుట్టించడం చీఫ్ పాలిటిక్స్ చేయొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. వరం గల్ ప్రజలకు సేవలు అందించేందుకు మీ ముందుకు వస్తు న్నానన్నారు. 25 సంవత్సరాలుగా పాలిటిక్స్‌లో ఉన్నాను ఎక్కడ అబద్ధం ఆడలేదన్నారు. బిజెపికి వెట్టి చాకిరి చేశారు. ఎంతో మంది సభలు నిర్వహించానన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న బాబుమోహన్

# కడియంకు గుణపాఠం చెప్పాలి

## ఆయన వెళ్లాక పార్టీలో జోష్ కనిపిస్తోంది: మాజీ మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** పదవులను, కూతురికి టికెట్‌ను తీసుకొని పార్టీకి ద్రోహం చేసిన శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలనే కసి కార్యకర్తల్లో కనిపిస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ మారేదే లేదని చెప్పిన శ్రీహరి ఎందుకు మారాడో సమాదానం చెప్పాలన్నారు. కడియంకు నైతిక విలువలు ఉంటే బిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. దొంగల కండువ కప్పించుకునే స్థాయికి శ్రీహరి దిగజారుడు అవసరమా అన్నారు. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు పడిపోతున్నాయన్నారు. ఆ పార్టీలోకి శ్రీహరి పోయిండని కష్టపడే కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. ద్రోహం చేసిన వాళ్లను మళ్లీ చేర్చుకునే ప్రసక్తే లేదన్నారు. వరంగల్ తొలి నుంచి ఉద్యమాల గడ్డ బిఆర్ఎస్‌కు అండగా ఉందన్నారు. కార్యకర్తల కాళ్లు కడిగి నెత్తిపై చల్లుకున్నా తక్కువే అన్నారు. వరంగల్ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ ఎంతో కృషి చేసిందన్నారు. ఐదు మెడికల్ కాలేజిలు, సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రి, టెక్స్‌టైల్ పార్కు తెచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార చిహ్నంలోని కాకతీయ తోరణాన్ని తీసేస్తామని రేవంత్ అంటున్నారని అదే జరిగితే వరంగల్ అగ్నిగుండమవుతుందన్నారు. కాంగ్రెస్ నామరూపాలు లేకుండా పోతుందన్నారు. కాకతీయ తోరణం వరంగల్ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. రెండు లక్షల రుణమాఫీ పింఛన్, రైతుబంధు పెంపు, వడ్లకు బోనస్, మహిళలకు 2500 కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామి కూడా అమలు కాలేదన్నారు. ఈ హామీలు అమలు అయిన వారు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని, కాని వాళ్లు బిఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. కార్యకర్తలు ధైర్యం కోల్పోవద్దు కష్టాలు మనకు కొత్తకాదు రేవంత్ నాయకులను కొనగలడే కాని ఆత్మగౌరవం ఉన్న ఉద్యమ నాయకులను కొనలేడన్నారు. నిరుద్యోగులకు రూ.4వేల బృతి ఇస్తామని వాళ్లను మోసం చేసింది కాంగ్రెస్ అన్నారు. ఆ హామినే ఇవ్వలేదని అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క అబద్దమాడిండన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. వడ్లను రూ.2500 కొన్నాకనే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడుగాలన్నారు.



సోమవారం వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

# మంత్రి కొండా సురేఖ దంపతులతో కడియం భేటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య సోమవారం రాష్ట్ర అటవీ,పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతున్నదనీ, దీంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోందని అభిప్రాయపడ్డారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచార వ్యూహాలపై నేతలు సుదీర్ఘంగా చర్చించారు. కాగా, తమ ఇంటికి వచ్చిన సందర్భంగా కడియం శ్రీహరి, కావ్యలను కొండా దంపతులు నూతన వస్త్రాలతో సత్కరించారు.

# టిక్కెట్ల కేటాయింపులో బిసిలను విస్మరిస్తున్న పార్టీలు

## 7న హైదరాబాద్‌లో విస్తృతస్థాయి సమావేశం : జాజుల

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాత వార్త:** గత అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లోనూ ప్రధాన రాజకీయ పార్టీలు బిసిలకు టిక్కెట్ల కేటా యింపులో అన్యాయం చేశా యని, అదేవిధంగా జనాభా దామాషా ప్రకారం టికెట్ ఇవ్వకుండా పూర్తిగా విస్మరిం చాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బిసి భవన్‌లో జరిగిన బిసి సంఘాల సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ బిజెపి 17 పార్లమెంట్ స్థానాల్లో బిసిలకు 5, టిఆర్ఎస్ 6 టికెట్లు కేటాయిస్తే, కాంగ్రెస్ పార్టీ మాత్రం 13 మంది అభ్యర్థులను ప్రకటిస్తే అందులో బిసిలకు మూడు టికెట్లు కేటాయించడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో కులపాలన చేయవద్దని స్వేచ్ఛ, సమానత్వం ఆత్మగౌరవ నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాల మద్దతు కూడగట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిసిల రాజకీయ భవిష్య త్తుపై రాజకీయ కార్యచరణ కోసం ఈనెల 7న నగరంలో బిసిల రాజకీయ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. సమావేశంలో బిసి కులసంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్‌చారి, కార్యనిర్వాహక అధ్యక్షుడు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల

# అధికారం పోయిందని కోపంతో కెసిఆర్ అబద్ధాలు చెబుతున్నారు!

## టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత వల్లే కరవు పరిస్థితులు మళ్ళీ వచ్చాయని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోపించడం సిగ్గుచేటని టిపిసిసి అధికార ప్రతినిధి బండిసుధాక్ గౌడ్ విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్‌కు పంటలు వాడిపోవడానికి ఎండిపోవ డానికి తేడా తెలియదని ఎద్దేవా చేశారు. జనగామాజిల్లాలో లక్షా 80వేల ఎకరాలలో వరిపంటసాగు చేయగా లక్ష ఎకరాల పంట వారం రోజులలో కోయబోతున్నారని ఆయన తెలిపారు. కెసిఆర్ పొలం బాట అని కొత్తనాటకంకు తెరలేపారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ హాయంలో ఖమ్మంలో రైతుకు బేడిలు వేశారని ఆయన గుర్తుచేశారు. 200మంది రైతులు ఆత్మహత్యచేసుకున్నారని అబద్ధంను ఆయన ప్రచారంచేస్తున్నారని బండి ఆరోపించారు. గత ప్రభుత్వం ఎక్కడకూడా 24గంటలు కరెంటు ఉచితంగా ఇవ్వలేదని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో కాంగ్రెస్‌పాలన పట్ల ప్రజాదరణ పెరగడంతో ఓర్వలేక అవాస్తవాలను కెసిఆర్ ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# 70 మిలియన్ టన్నులతో 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిన సింగరేణి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంకు నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని ఈ ఆర్థిక సంవత్సరంలో 100శాతం సాధించింది. తాజాగా ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 700,00,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకోగా, మార్చి ముగింపు వరకు 700,20,810 టన్ను లతో ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించి వంద శాతం ఉత్పత్తిని సాధించింది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 డివిజన్లలో ముగింపు మాసం మార్చిలో సింగరేణిలోనే అత్యధికంగా ఆర్జీ 1 నుంచి 4,01,300 టన్నులకు గాను 6,01,779 టన్నులతో 150శాతం బొగ్గు ఉత్పత్తి సాధించింది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 డివిజన్లలో నాలుగు డివిజన్లు మినహా మిగతా అన్ని డివిజన్లలో వంద శాతానికిపైగా ఉత్పత్తి సాధించింది. డివిజన్ల వారిగా ఇల్లందులో 109.2శాతం, ఆర్జీ 3లో 107.5శాతం, కొత్తగూడెంలో 106.6శాతం, మణుగూర్‌లో 106.2శాతం, బెల్లంపల్లిలో 102.7శాతం, ఆర్జీ 1లో 102.6శాతం, ఆర్జీ 2లో 102.1శాతం, మందమర్రిలో 91శాతం, శ్రీరాంపూర్‌లో 88.9శాతం, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్‌లో 85శాతం, భూపాలపల్లి ఏరియాలో 72.6శాతం బొగ్గు ఉత్పత్తి జరిగింది. కాగా వంద శాతం ఉత్పత్తి సాధించడం పట్ల సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం ఉద్యోగులను, అధికారులను అభినందిస్తూ, ఇదేస్ఫూర్తితో కొనసాగాలని అన్నారు. సింగరేణిలో ఈ ఆర్థిక సంవత్సరం వంద శాతం ఉత్పత్తి సాధించారన్నారు.



ఉద్యోగులు, అధికారులతో సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం

# నెట్‌వర్క్ హాస్పిటళ్ల సమస్యలు పరిష్కరించండి

## మంత్రి దామోదరకు అసోసియేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు డా.వి.రాకేశ్, కార్యదర్శి డా.హరి ప్రకాశ్, డా.ఎం ప్రసాద్, డా.రమేశ్, డా.మధుతో కూడిన ప్రతినిధి బృందం సోమవారం మంత్రి దామోదరను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా నెట్వర్క్ హాస్పిటల్స్ ఎదుర్కొంటునున్న సమస్యలపై రూపొందించిన వినతిపత్రం మంత్రికి సమర్పించారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రుల సమస్యల పరిష్కారంపై మంత్రి దామోదర సానుకూలంగా స్పందించారనీ, సమస్యలన్నీ త్వరలోనే పరిష్కారం అవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# నల్గొండలో ఓటమి నమ్మలేకపోతున్నా

## ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచిన బిఆర్ఎస్

## చేసిన అభివృద్ధిని ప్రచారం చేసుకోలేకపోయాం: కెటిఆర్

**ప్రభాతవార్త, సూర్యాపేట :** దశాబ్ధ కాలంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశాం. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టి అమలు చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు దేశంలోని పలు రాష్ట్రాల్లో అమలు చేశారు. చేసిన అభివృద్ధిని గడిచిన శాసనసభ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసుకోలేకపోయాం. నిరుద్యోగుల మనస్సును దోచుకోవడంలో విఫలమయ్యామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సోమవారం నల్గొండ పర్యటనలో భాగంగా ఎండిన వరిపైర్లను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. శాసనసభ ఎన్నికల్లో నల్గొండలో బీఆర్ఎస్ ఓటమిని నమ్మలేక పోతున్నామని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచార సభల్లో ప్రజల నుంచి వచ్చిన స్పందనను చూసి మెజార్టీ సీట్లు గెలుచుకుంటామని ఆశించామని, దురదృష్టవశాత్తు ఓటమి పాలయ్యామని అన్నారు. ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.

# రాజకీయాలతో బాగుపడిన డికె అరుణ కుటుంబం

## టిపిసిసి అధికార ప్రతినిధి కల్వల సుజాత

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాత వార్త :** రాజకీయాలతో డికె అరుణ కుటుంబం మాత్రమే బాగుపడింది, పాలమూరు జిల్లాకు ఏమీ ఒరగలేదని టిపిసిసి అధికార ప్రతినిధి కల్వల సుజాత ఆరోపించారు. గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ దొరసాని అన్నందుకు జడుసు కుంటున్న డికె గతంలో రేవంత్‌రెడ్డిని ఎలాంటి మాటలు మాట్లాడిందో పాలమూరు ప్రజలకు తెలుసని ఆమె అన్నారు. పాలమూరు కరవుకు కారణం నీవే అని ఆమె ఆరోపించారు. జాతీయనాయకురాలుగా మంచి పరిచయాలు ఉన్న నీవు మహబూబ్‌నగర్‌కు ఏం అభివృద్ధి పనులు తీసుకొచ్చావని నిలదీశారు. పాలమూరు రంగారెడికి జాతీయ హోదా ఎందుకు ఇప్పించలేదని ఆమెను సుజాతప్రశ్నించారు.



గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతున్న కల్వల సుజాత

# అభద్రత పెంచకూడదంటే..




ఇంట్లో కంటే ఆఫీసుల్లోనే ఎక్కువ సమయం గడిపేసే పరిస్థితులున్న రోజులివి. దీంతో ఆలుమగలుగా మీరు ఒకరితో ఒకరు గడిపే సమయం తక్కువే. ఇది కాస్తా మీ మధ్య అసహనాన్నీ, అభద్రతనూ పెంచకూడదంటే...

◆మీరు ఆఫీసు నుంచి ఎంత పని ఒత్తిడితో వచ్చినా సరే, ఆ ప్రభావాన్ని భాగస్వామి మీద పడనీయొద్దు. ఒకవేళ మీకు పనిలో సహకారం కావాలంటే మీ సమస్య చెప్పి చేడండి. ఆ ఇబ్బందిని దాటే వరకూ మానసికంగా మీకు తోడుండమని అడగండి. కుటుంబ బాధ్యతలను పంచుకోమనండి. ఇవన్నీ మీ మధ్య అగాథం, భారం పెరిగిపోకుండా కాపాడేవే.

◆. కోపంలో ఉన్నప్పుడు ఓ మాట రువ్వేస్తాం. అవతలివారు అసహనంగా మాట్లాడితే.. మూతి ముడుచుకుంటాం. ఇలా పదే పదే మీ అసహనాన్ని వ్యక్తం చేయడం మంచిదికాదు. ఎందుకంటే ఈ రోజుల్లో ఆడ, మగ తేడాలేకుండా అందరికీ కుటుంబ బాధ్యతలతో పాటు ఆఫీసులో ఒత్తిళ్లు అదనం. వాటి భారాన్నిన అవతలివారు మోయలేనప్పుడు ఇద్దరి మధ్యా సంబంధాలు దెబ్బతింటాయి. వాటిని తమనించుకోండి. రోజు కొంత సమయం మనసువిప్పి మాట్లాడుకోండి. ఒకవేళ అవతలివారిదే పొరపాటైనా మీరే కాస్త తగ్గి చూడండి. గొడవ సద్దుమణుగుతుంది. ఇలా చేసినప్పుడే వృత్తి, వ్యక్తిగత జీవితాలు సమన్వయమవుతాయి.

◆ కలిసి చేయండి... మీకున్న కొద్దిపటు సమయాన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నా, ఒకరిపైనే బాధ్యత భారం పడకూడదన్నా.. ఎవరి పనులు వారు పంచుకోండి. లేదంటే వాటిని కలిసి చేయండి. దీనివల్ల ఇద్దరిలోనూ ఒత్తిడి తగ్గుతుంది. అన్నీ నేనే చేయాలా అనే బాధా ఉండదు అయితేఇక్కడ నేను బాగా చేశా, నీకేపనీ రాదు. అంటూ ఒకొరొనొకరు ఎత్తి పొడుచుకోవడం మాత్రం చేయొద్దు. అప్పుడే మీరు నాణ్యమైన సమయం గడపగలరు. సవలోషంగానూ ఉండగలుగుతారు.

# ప్రపంచం మెచ్చిన సైంటిస్ట్!



క్వాంటమ్ అనే మాటకు ప్రతిధ్వనిగా అంతులేని వేగం అపారమైన శక్తి అనే శబ్దాలు వినిపిస్తాయి. దేశ పురోగతిని మార్చే శక్తి క్వాంటమ్ సాంకేతికతకు ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని మన దేశంతో సహా ప్రపంచంలోని ఎన్నో దేశాలు క్వాంటమ్ సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాయి. శాస్త్రవేత్తల విషయానికి వస్తే.. ప్రొఫెసర్ ఊర్వశీ సిన్హా క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ ఫండమెంటల్స్ అండ్ ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్‌లాంటి కట్టింగ్-ఎడ్జ్ టెక్నాలజీలో అందె వేసిన చేయిగా పేరు తెచ్చుకుంది. బెంగళూరులోని రామన్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్ఆర్ఐ)లోని క్వాంటమ్ ఇన్ఫర్మేషన్ అండ్ కంప్యూటింగ్ ల్యాబ్‌లో ఊర్వశీ సిన్హా పనిచేస్తుంది. ఈమె పరిశోధనలకు గాను తాజాగా కెనడా ఎక్స్‌లెన్స్ రిసెర్చ్ చైర్ (సియిఆర్‌సీ) ప్రోగ్రామ్‌కి ఎంపికైన తొలి ఇండియన్‌గా తన ప్రత్యేకత చాటుకుంది. పరిశోధకులను ప్రోత్సహించడానికి 2008లో సిఆర్‌సి ఏర్పాటైంది. ఈ ప్రోగ్రామ ద్వారా 8 సంవత్సరాలకు గాను సిన్హా 8 మిలియన్ డాలర్లు అంటే సుమారుగా 66 కోట్ల 69 లక్షల రూపాయాలను గెలుచుకుంది. సంప్రదాయ కంప్యూటర్ సంవత్సరాల్లో చేసే పనిని క్వాంటమ్ కంప్యూటర్ నిమిషాల వ్యవధిలో పూర్తి చేస్తుంది. సూపర్ కంప్యూటర్ కంటే క్వాంటమ్ కంప్యూటర్ ఎన్నో రెట్లు వేగంగా పనిచేస్తుంది. గూగుల్, ఐబిఎం.. మొదలైన సాంకేతిక దిగ్గజాలు ప్రత్యేకంగా క్వాంటమ్ కంప్యూటింగ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసుకున్నాయి. క్వాంటమ్ టెక్నాలజీ అనేది ఇప్పుడు హాట్ టాపిక్. మన దేశం విషయానికి వస్తే క్వాంటమ్ టెక్నాలజీ అనగానే గుర్తుకు వచ్చే పేరు ఊర్వశీ సిన్హా. లండన్‌లో పుట్టి పెరిగింది సిన్హా. యూనివర్శిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్‌లో చదువుతుంది. సూపర్‌కండక్టింగ్ డివైజ్‌లపై పరిశోధనలకు ఇంటర్నేషనల్ కమీషన్ ఫర్ ఆప్టిక్స్ (ఐసివో) నుంచి అవార్డ్ అందుకుంది. చిన్నప్పుడు కాల్పనిక కథల కంటే శాస్త్రీయ విషయాలు, గణితంపై ఎక్కువగా ఆసక్తి ప్రదర్శించేది. ఒకవిధంగా చెప్పాలంటే సైంటిస్ట్ కావాలని చిన్నప్పుడే డిసైడై పోయింది. తల్లిదండ్రులుగా బాగా ప్రోత్సహించేవారు క్వాంటమ్ ఫిజిక్స్‌పై సిన్హాకు ప్రత్యేక ఆసక్తి బ్యాచులర్స్ మాస్టర్స్ డిగ్రీ చేస్తున్నప్పుడు ఫండమెంటల్ సబ్జెక్ట్‌గాక్వాంటమ్ ఫిజిక్స్‌ను బోధించేవారు. అలా మొదలైన ఆసక్తి అంతకంతకూ పెరుగతూ పోయింది. నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది అనుకునేది సిన్హా. క్వాంటమ్ ఫిజిక్స్‌పై ఆసక్తి అధికమవుతున్న కాలంలో బంగారంలాంటి అవకాశం వచ్చింది. పోస్ట్ డాక్టోరల్ రిసెర్చ్‌లో భాగంగా క్వాంటమ్ ఆప్టిక్స్‌కు చేరువ కావడం నా కెరీర్‌కు ఎంతో మేలు చేసింది. నేను ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవడానికి అవకాశం ఇచ్చింది. ఆసక్తిని, ఉత్సాహాన్ని పెంచింది. ఇక అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూసుకోలేదు అంటుంది సిన్హా. బెంగుళూరులోని రామన్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లోని క్వాంటమ్ ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్ కోసం మన దేశంలో ఏర్పాటు చేసిన తొలి ల్యాబ్. ఈల్యాబ్‌లో క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్‌కు సంబంధించి ఎన్నో పరిశోధనలు చేసింది సిన్హా. మన దేశంలో శాస్త్రీయరంగం పురోగతిని నా కాలేజీ రోజుల నుంచి చూస్తున్నాను. ఉన్నత స్థాయి పరిశోధనలకు ఇప్పుడు తగినన్ని నిధులు అందుబాటులో ఉన్నాయి. విదేశీ కంపెనీల నుంచి రకరకాల పరికారాలు ఆలస్యంగా అందుతున్నాయనే ఫిర్యాదు ఇప్పుడు వినిపించడం లేదు. స్థూలంగా చెప్పాలంటే శాస్త్రీయ పరిశోధనకు ఇప్పుడు నిధులు అనేవి ప్రధాన సమస్య కాదు. మన సమాజం శాస్త్రీయ సమాజంగా ఎదగాలంటే సాంకేతిక పరిజ్ఞానంలో పురోగతి కనిపించాలి. అందుకు మౌలిక సూత్రాలపై అవగాహన పెంచుకోవాలి అంటుంది సిన్హా బాల్యం నుంచి శాస్త్రీయపథంలో పయనిస్తున్న ఊర్వశీ సిన్హా 34 మంది ప్రముఖ గ్లోబల్ సైంటిస్ట్‌లలో ఒకరిగా నిలిచింది.

**.గొప్ప అవకాశం...** సైన్స్ అనే దానికి సరిహద్దులు లేవు. అది ప్రపంచ భాష. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒకరికొకరు సహకరించుకుంటూ వెళ్లడం ద్వారానే సైన్స్‌ను ముందుకు తీసుకువెళ్లగలం. సైన్స్ పురోగతికి నా వంతు కృషి చేస్తాను. అనే మాటలను సీయిఆర్‌సి ఇచ్చిన అవకాశం ద్వారా ఆచరణరూపం కల్పించే అవకాశం దొరికింది. ఇండియా, కెనడాలలో సమాంతరంగా క్వాంటమ్ ఎకోసిస్టమ్ అభివృద్ధిపై కృషి చేయాడానికి ఇదొక గొప్ప అవకాశం.

# వేసవిలో ఇల్లు చల్లగా..



**ఎండాకాలం వచ్చిందంటే చాలు.. ఉక్కపోత మొదలవుతుంది. బయట ఉష్ణోనరగతలకు ఇంటిలో ఎసిలూ, కూలర్లు ఉన్నా ఇంకా వేడిగా అనిపిస్తుంటుంది. మరి ఈ వేసవి తాపాన్ని తట్టుకునేందుకు...**

★ వేసవిలో ఇంట్లో ఉండే కిటికీలన్నీ మూసి ఉంచితే లోపలికి వెలుతురూ, గాలీ సరిగా రాదు. ఉక్కపోతగానూ ఉంటుంది. అలాగని రోజంతా తెరిచి ఉంచమని కాదు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆ పని చేస్తే గది చల్లబడుతుంది. కిటికీ నుంచి దోమలు, పురుగులు రాకుండా మెష్‌లను అమర్చుకుంటే సరి.

★ ఇల్లు చల్లగా ఉంటే సరిపోదు. ఫర్నిచర్ కూడా దానికి తగ్గట్లు ఉండాలి. చాలామంది సోఫా, మంచాలపై వేసే క్లాత్‌లు అందంగా కనిపించాలని ముందురు రంగు వాటిని ఎక్కువగా వాడుతుంటారు. ఇవి అధిక వేడిని గ్రహిస్తాయి. అందుకే వేసవిలో వీలైనంత వరకూ లేత రంగుల్ని ఎంచుకుంటే సరి. ఇవి ఇంటిని చల్లగా ఉంచుతాయి. వీటిల్లోనూ సిల్క్ కాకుండా కాటన్ వంటివాటిని ఎంచుకుంటే బాగుంటుంది.

★.వేసవి తాపాన్ని తగ్గించడంతో పాటు ఆక్సిజన్ స్థాయిని పెంచేందుకు ఇంట్లో కొన్ని రకాల మొక్కలను పెంచితే మేలు, కలబంద, స్నేక్ ప్లాంట్, బేబీ రబ్బర్, అరేకా పామ్ ప్లాంట్.. వంటివి ఇంటిని చల్లగా ఉంచడమే కాదు సువాసననూ అందిస్తాయి.

# ఫిల్టర్ కాఫీకి రెండో స్థానం



నీరసం, నిస్సత్తువ, అలసట, అసహనం, జలుబు, తలనొప్పి.. దేనికైనా ఒకటే పరిష్కారం. ఓ కప్పుడు కాఫీ. నిజంగా అది అమృతమే కదూ మన దేశంలోనే కాదండోయ్. ప్రపంచ వ్యాప్తంగా కాఫీ ప్రియులున్నారు. నరటావెల్ గైడ్ ప్లాట్‌ఫత్రం టేస్ట్ అటద్లాస్ తా.ఆగా విడుదల చేసిన జాబితాలో మన ఫిల్టర్ కాఫీకి రెండో స్థానం దక్కింది. క్యూబా మొదటిది గ్రీన్ మూడోది కాగా తర్వాత స్థానాల్లో స్పెయిన్, ఇటలీ, టర్కీ, జర్మనీ దేశాలు నలిచాయి.

# లో దుస్తులు సౌకర్యంగా..

ఫ్యాషన్‌ను అనుసరిస్తూ ధరించే అవుట్ ఫిట్స్‌కు తగిన లోదుస్తులుండాలి. లేదా ఉన్నవాటిని కావాల్సినట్లుగా మార్చుకోవాలి. లేదంటే అసౌకర్యం ఎదురవుతుంది. అలా కాకుండా ఉండాలంటే షోల్డర్ ఫ్రీ, వదులైన భుజాలుండే టాప్స్ లేదా షర్ట్ వేసుకొన్నప్పుడు బ్రా స్ట్రాప్స్ బయటికి కనిపిస్తుంటాయి. చూడటానికీ బాగోదు. అటువంటప్పుడు బ్రా స్ట్రిప్స్‌ని వెనకవైపు దగ్గరకు తీసుకొచ్చి ఈ క్లిప్ పెడితే చాలు. సమస్య తీరినట్లే . అలాగే బ్యాక్ నెక్ పెద్దదిగా ఉన్నప్పుడు బ్రా హుక్ వద్ద ఈ ఎక్స్‌ట్రా స్ట్రాప్స్‌ను జత చేయాలి. దీంతో పొడవుగా మారిన స్ట్రిప్స్‌ను రెడువైపులా నడుంచుట్టూ వచ్చేలా తిప్పి ముందువైపు హుక్ పెట్టుకుంటే సరిపోతుంది.



**అందంగా కనిపించేలా...** టైట్‌ఫిట్ కోటు, సూట్ లేదా బిగుతైన పార్టీ గౌను ధరించేటప్పుడు వాటికి తగినట్లుగా శరీర ఆకారం ఉండాలి. అప్పుడే దుస్తులు చూడచక్కగా ఉంటాయి. నడుం, ఛాతీ వద్ద సరైన షేప్ రావడానికి ఈ సపోర్ట్ బెల్ట్ ఉపయోగపడుతుంది. షర్ట్ వేసుకొనే ముందుగా దీన్ని ధరిస్తే, పొట్టభాగంలో బెల్ట్‌లా వచ్చి, పడుం, వీపు భాగాల వద్ద ఉన్న అదనపు కొవ్వు కనిపించకుండా సరైన ఆకృతిలోకి వచ్చేలా చేస్తుంది.

**నొప్పి లేకుండా...** నబ్రా బిగుతుగా ఉన్నప్పుడు స్ట్రాప్స్ ఒత్తిడి భుజంపై పడుతుంది.దీనివల్ల కండరాలు ప్రభావితమై నొప్పి మొదలవుతుంది. ఇలా జరకుండా ఉండటానికి వచ్చినవే ఈ స్ట్రాప్ కుషన్స్. భుజంపై నొప్పి మొదలవుతుంది. ఇలా జరగకుండా ఉండటానికి వచ్చినవే ఈ స్ట్రాప్ కుషన్స్, భుజంపై ఒత్తిడిగా ఉండే చోట స్ట్రాప్ కిందకి వచ్చేలా వీటిని అతికిస్తే చాలు. అలాగే బ్లవుజు, గౌను వంటివాటికి భుజాల వద్ద సరైన ఆకారం లేకపోతే దుస్తుతలు అందంగ తగ్గుతుంది. ఈ పోల్డర్ ప్యాడ్‌ను భుజంపై అతికిసేనత చాలు. దుస్తులలోపల సౌకర్యంగా, అందమైన ఆకారాన్ని అందించేలా ఇమిడిపోతుంది. ఇమిడిపోతుంది


# వసంతంలో ఆరోగ్య జాగ్రత్తలు..

వసంత కాలంలో మన శరీరంలో వచ్చే మార్పులకు అనుగుణంగా వివిధ రకాల అలర్జీలు, అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఉష్ణోగ్రతల్లో మార్పులు శరీరంలోని పిహెచ్ స్థాయులను దెబ్బతీస్తాయి. దీని కారణంగా జీర్ణశక్తి మందగించి, రోగనిరోధక శక్తి తగ్గుతుంది. రక్తపోట్లు, మూత్ర సమస్యలు వస్తాయని కొన్ని పరిశోధనల్లో వెల్లడైంది. వీటినుంచి రక్షణ పొందాలంటే.. ఈ జాగ్రత్తలు పాటించాలి.

★ వసంతంలో పువ్వులు వికసించేటప్పుడు వాటిలో ఉండే పుప్పొడి గాలిలోకి చేరి అలర్జీ బాధితులకు తుమ్ములు మొదలవుతాయని అమెరికన్ పరిశోధనల్లో తేలింది. తద్వారా సైనస్, దగ్గు, జలుబు పెరిగే అవకాశం ఉందంటున్నారు. వీరు క్రమం తప్పకుండా రుతువులును అనుసరించి ఆహార నియమాలు పాటించాల్సి ఉంటుంది. దీనివల్ల సీజనల్ వ్యాధులుర దరిచేరవు. ఆరోగ్యం గానూ ఉంటారు.



★. ఈ సమస్యలున్న వారిలో జీర్ణవ్యవస్థ ముందగిస్తుంది. ఫలితంగా పేగుల్లోని లింఫోయిడ్ కణజాలం దెబ్బతింటుంది. కాబట్టి తేలికపాటి అల్పాహారాన్నే తీసుకోవాలి. పులుపు తీపి పదార్థాలతో పాటు నూనె ఎక్కువగా వాడే ఆహారానికి దూరంగా ఉండాలి. తేనె, బార్లీ తీసుకవోడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. ఈ సమస్యలున్న వారిలో జీర్ణవ్యవస్థ మందగి స్తుంది. ఫలితంగా పేగుల్లోని లింఫోయిడ్ కణజాలం దెబ్బతింటుంది. కాబట్టి తేలికపాటి అల్పాహారాన్నే తీసుకోవాలి. పులుపూ, తీపి పదార్థాలతో పాటు నూనె ఎక్కువగా వాడే ఆహా రానికీ దూరంగా ఉండాలి.తేనె, బార్లీ తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది.



4. ఈ కాలంలో ఔషధ గుణాలుండే ఆహారపదార్థాలు.. కొత్తిమీర, జీలకర్ర, పసుపు, ఉల్లి, ముల్లంగి అల్లం వంటి వాటిని టీ చేసుకుని తాగితే కఫం తగ్గుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అల్లంలో ఉండే జింజెరాల్ రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. కణజాలానికి కావాల్సిన ఆక్సిజన్‌నీ అందిస్తుందని జపాన్‌లోని టొయామా మెడికల్ అండ్ ఫార్మాస్యూటికల్ యూనివర్సిటీ పరిశోధనలో వెల్లడైంది. రోజూ చేయడం వల్ల శరీరం సౌకర్యంగా ఉండటంతో పాటు జలుబు, దగ్గు వంటి వాటి నుంచి త్వరితగతిన ఉపశమనం లభిస్తుంది.

# నేలపై కూర్చొని తినడం వల్ల..

**నేలపై కూర్చోవటం మంచిదే... తినేటప్పుడూ, టివి చూసేటప్పుడూ కుర్చీల మీదో, మంచాలమీదో కూర్చుని తినేస్తుంటారు. గంటల తరబడి సోఫాలపై వాలిపోతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో వెన్ను, నడుము, తుంటిలో నొప్పి వంటివి తలెత్తుతాయి. అదే సమయంలో నేలమీద కూర్చోవడం వల్ల బోలెడు ప్రయోజనాలూ ఉన్నాయి. అవేంటంటే..**

★ నేలమీద కూర్చొని తినడం వల్ల.. ముందుకు వంగి తినాల్సి వస్తుంది. అలా చేసే క్రమంలో పొట్ట కండరాలు కదులుంటాయి. దీనివల్ల జీర్ణ ప్రక్రియ సజావుగా సాగడానికి సాయపడే రసాలు విడుదలవుతాయి.

★ గంటల తరబడి సోఫాల్లో కూర్చోవద్దు. ఆ అలవాటుని మానుకోలేకపోతుంటే గోడవారగా చాపవేసి కింద కూర్చుని వీపుని నిటారుగా ఉంచి, కాళ్లను చాచండి. దీనివల్ల నడుము కండరాలు బలపడతాయి. తరచూ కింద నుంచి లేవడం, కూర్చోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు తగ్గుతుంది. ఆకలి అదుపులో ఉంటుంది. అలసట, శరీర బలహీనతలూ తగ్గుతాయి.

★. నేలమీద పద్మాసనంలో కూర్చోవడం వల్ల శరీరంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. నడుము చుట్టూ ఉన్న కండరాల నొప్పి తగ్గుతుంది. ఇలా క్రమం తప్పకుండా చేయటం వల్ల మిమ్మల్ని మీరు దృఢంగా మార్చుకోవచ్చు.



# బాధ్యతల నడుమ భగవద్భక్తి..

బాధ్యతల నడుమే భగవద్భక్తి.. ఒకసారి రామకృష్ణ పరమహంస వద్దకు ఉన్నతోద్యోగి అయిన ఓ గృహస్థ భక్తుడు అతడు గురవర్యా! నాకు కార్యాలయ ఒత్తిళ్లు, కుటుంబ బాధ్యతలు పెరిగిపోయాయి. ఆధ్యాత్మిక సాధన కొనసాగించలేకపోతున్నాను. సంసార కర్తవ్యం నిర్వర్తిస్తున్నప్పుడు భగవతుడిపై ధ్యాస ఉండటం లేదు. ఆధ్యాత్మిక కార్యకలాపాల కారణంగా ఇంటి విషయాల్లో సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నాను. రెంటికీ సమన్వయం కుదర్చటం ఎలా? అనడిగాడు.అది విన్న రామకృష్ణ పరమహంస 'నాయనా! అదంత కష్టమైనదేం కాదు. మనసులో దేనికెత చోటు ఇవ్వాలో తెలిస్తే.. అయోమయం, అలజడులు ఉండవు. ఉదాహరణకు వడ్లు దంచే స్త్రీలను చూడు. ధాన్యం దంచుతుంటారు. రోట్లో గింజల్ని కదిలిస్తుంటారు. నలిగిన గింజల్ని పైకి తోడుతుంటారు. మరోవైపు పక్కనున్న చంటిబిడ్డని లాలిస్తుంటారు. అదే సమయంలో అటుగా వచ్చిన కొనుగోలుదారులతో బేరసారాలు సాగిస్తుంటారు. ఇన్ని పనులు చేస్తున్నా, రోకలి పోటుకు చేయి ఎకనకడ నలిగిపోతుందోనని మనసును ముప్పావు శాతం వేళ్ల మీదే ఉంచుతారు. అలాగే గృహస్థులు నాలుగోవంతు మనసుతో సంసార విధేఉలు నిర్వహించాలి. మిగలి మగొంతులూ భగవంతుడి మీదుంచాలి. అంటూ హితవు పలికారు.



ఆధ్యాత్మికం

# నోరూరించే క్యారెట్ బాదుషా



**ఎక్కువ మందికి బాదుషా తెలుసు, క్యారెట్ హల్వా తెలుసు. కానీ** క్యారెట్లతో బాదుషా కొత్త కదూ! నోరూరించే ఈ స్వీట్ ఎలా చేయాలో చెబుతాను. చేసి చూడండి. దీనికి క్యారెట్లు కిలో, మైదాపిండి 100 గ్రాములు, పంచదార 150 గ్రాములు, డాల్డా వేయించేందుకు సరిపడా, యాలకులు 6, ఫైనిపిల్ ఎసెన్స్ 3 చుక్కలు, మిఠాయి రంగు తీసుకోండి, క్యారెట్లతోను ఉడికించి మెత్తగా రుబ్బి, మైదాపిండి, యాలకులపొడి, ఫైనాపిల్ ఎసెన్స్, మిఠాయి రంగు, రెండు చెంచా డాల్డా వేసి పూరీల పిండిలా కలపాలి. నీళ్ల కలపాల్సిన అవసరం లేదు. పిండిని చిన్న చిన్న భాగాలు చేయాలి ఒక్కో ఉండను.. చేతులతో మెదుపుతూ కొంచెం గుండ్రంగా, బాదుషాలా చేసి మధ్యలో కాస్త నొక్కిట్లు చేయాలి. పంచదారను తీ పాకం పట్టాలి . డాల్డాలో. వేయించిన క్యారెట్ బాదుషాలను పంచదార పాకంలో వేసి వెంటనే మరో పాత్రలోకి తీయాలి. ఇవి రుచిగానే కాదు, ఆకర్షణీయం గానూ ఉంటాయి.

చెలి చిట్కా

ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం.
2. ఉదయం వెజిటబుల్ జూస్ త్రాగడం.
3. మొలకెత్తిన విత్తనాలు, పండ్లు అల్పాహారంగా తినడం మంచిది.

వార్త, రాజమహేంద్రవరం, మంగళవారం 2, ఏప్రిల్ 2024

# సరికొత్త చరిత్ర సృష్టించిన శ్రీలంక




## ఒక్క శతకం లేకుండానే 531 పరుగుల భారీ స్కోరు

### టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై లంకేయుల విధ్వంసం

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో శ్రీలంక సరికొత్త చరిత్రను సృష్టించింది. టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై లంకేయులు విధ్వంసం సృష్టించారు. 48 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టిన లంక బంగ్లా బౌలర్లకు పీడకలను మిగిలిస్తూ తొలి ఇన్నింగ్స్‌లో 531 పరుగుల భారీ స్కోరు చేసింది. లంక తరపున ఏ బ్యాటర్ కూడా సెంచరీ మార్క్‌ను అందుకోక పోవడం విశేషం. ఒక్క బ్యాటర్ కూడా సెంచరీ చేయకుండా శ్రీలంక 531 పరుగులు చేసింది. టెస్టు క్రికెట్ చరిత్రలో ఏ ఒక్క బ్యాటరూ శతకం సాధించకుండా ఈ అత్యధిక పరుగులు చేసిన జట్టుగా లంక రికార్డు సాధించింది. టాప్ ఏడుగురు బ్యాటర్లు అర్ధ శతకాలతో మాత్రమే మెరిశారు. కుశాల్ మెండిస్ 93 పరుగులతో అత్యధిక స్కోరు చేయగా, కమిందు మెండిస్ 92 పరుగులతో అజేయంగా నిలిచాడు. గతంలో ఈ రికార్డు భారత్ పేరిట ఉండేది.

1976లో కాన్పూర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటర్లు ఒక్కరూ కూడా సెంచరీ చేయకపోయినా భారత్ 524/9 స్కోరు చేసి ఈ రికార్డును సృష్టించింది. ఇప్పుడు ఈ రికార్డును లంక బద్దలు కొట్టింది. ఓవర్‌నైట్ స్కోరు 314/4తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన లంక దినేశ్ చండిమాల్ 59 పరుగులు, ధనంజయ డిసిల్వా 70 పరుగులు, కమిందు మెండిస్ 92 పరుగులో నాటౌట్‌గా ఉండి అర్ధ సెంచరీలు సాధించడంతో 531 పరుగులు చేసి ఆలౌట్ అయింది. శ్రీలంక 521 పరుగులకు ఆలౌట్ చేసిన తర్వాత రెండో టెస్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 55 పరుగులు చేసింది. నైట్ వాచ్‌మెన్ తైజుల్ ఇస్లాం పరుగులేమీ లేకుండా బంగ్లా ఓపెనర్ జకీర్ హసన్ 28 పరుగులతో క్రీజులో ఉన్నాడు. కాగా బంగ్లాదేశ్ మ్యాచ్‌లో శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 531 పరుగులు చేసి రికార్డు సృష్టించగా, ఈ మ్యాచ్‌లో కమిందు మెండిస్ మరోసారి మెరిశాడు.

మెండిస్ వరుస ఇన్నింగ్స్‌లో మూడో టెస్టు సెంచరీని తృటిలో కోల్పోయాడు. లంక చివరి బ్యాటర్ అసిత ఫెర్నాండ్ డకౌట్ అయినప్పుడు మెండిస్ 92 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. కమిందు మెండిస్ తొలి టెస్టులో 102, 164 పరుగులతో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాలు చేశాడు.



# మెగా వేలంపై ప్రత్యేక చర్చ

## ఐపిఎల్ ఫ్రాంచైజీలతో 16న బిసిసిఐ కీలక సమావేశం

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫ్రాంచైజీలతో మెగా వేలంపై ప్రత్యేక చర్చ జరపాలని భారత్ క్రికెట్ కంట్రోల్ కౌన్సిల్ నిర్ణయించింది. ఇందుకు ఈ నెల 16వ తేదీన కీలక సమావేశాన్ని నిర్వహించనుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 సీజను మొదలవగా, ఇప్పటి వరకూ 14 మ్యాచ్‌లు ముగిశాయి. టోర్నీలో పాల్గొన్న 10 ఫ్రాంచైజీల యాజమాన్యాలతో భారత్ క్రికెట్‌న నియంత్ర మండలి ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చింది. ఈ సమావేశం ఈ నెల 16వ తేదీన అహ్మదాబాద్‌లో జరగనుంది. అదే రోజు నరేంద్ర మోడీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటన్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ సమావేశానికి ఐపీఎల్ జట్ల జట్ల యజమానులతో పాటు, చీఫ్ ఇగ్జిక్యూటివ్‌లు, ఆపరేషనల్ బృందాలను సైతం సమావేశానికి పిలిచే వీలుందని కౌన్సిల్ వర్గాలు వెల్లడించాయి. ఈ కీలక సమావేశానికి బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ సింగ్ ధూమాల్ సైతం హాజరుకానున్నారు. ప్రధానంగా మెగా వేలానికి ముందే పాలసీలకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఫ్రాంచైజీలకు పంపిన అహ్వానంలో ఎజెండాను మాత్రం స్పష్టంగా వెల్లడించ లేదు. అలాగే ఐపీఎల్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే విషయంపై సైతం చర్చించనుంది. వేలానికి ముందు ఆటగాళ్ల రిటైన్‌పై చర్చించే వీలుందుంది. రిటైన్ విషయంలో జట్ల యాజమాన్యాల మధ్య ఇప్పటికే భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. దీనిపై వేలానికి ముందే ఒక నిర్ణయానికి రావాలని బిసిసిఐ భావిస్తోంది. అంతేకాకుండా కొన్ని ఫ్రాంచైజీలు రిటైన్ ఆటగాళ్ల సంఖ్యను ఎనిమిదికి పెంచాలని కోరుతున్నాయి. అయితే దీన్ని మరికొన్ని వ్యతిరేకిస్తున్నాయి. వీటితో పాటు సాలరీ క్యాప్‌పై చర్చించే అవకాశాలు ఉన్నాయి.

# ఢిల్లీ కెప్టెన్ రిషభ్ పంత్‌కు షాక్

## ఐపిఎల్‌లో స్లో ఓవర్ రేట్‌తో రూ.12 లక్షల భారీ జరిమానా




**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజన్ 17లో ఢిల్లీ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్‌కు షాక్ తగిలింది. ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై గెలిచి ఢిల్లీ క్యాపిటల్స్ బోణీ కొట్టింది. ఈ విజయంలో హాఫ్ సెంచరీ 51 పరుగులతో ఢిల్లీ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ మెరిశాడు. దాదాపు ఏడాదిన్నర తర్వాత మైదానంలోకి అడుగుపెట్టిన అతడు రెండు మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఇప్పుడు మూడో మ్యాచ్‌లో అదరగొట్టాడు. ఒంటి చేత్తోనే సిక్స్ కొట్టి పాత పంత్‌ను గుర్తు చేశాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత దీని గురించి మాట్లాడాడు. మ్యాచ్‌లో తమ బౌలర్లు అద్భుతం చేశారని పేర్కొన్నాడు. పృథ్వీ షా, ముఖేశ్ కుమార్ మంచిగా రాణించారని కితాబునిచ్చాడు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో తమ బౌలర్లు అద్భుత ప్రదర్శన చేశారన్నారు. గత మ్యాచ్‌లో జరిగిన తప్పిదాలను గుర్తించి, వాటిని అధికమించి బరిలోకి దిగామని వివరించాడు పృథ్వీ షా బాగా కష్టపడ్డాడని, అందుకే అతనికి ఛాన్స్ ఇచ్చినట్లు చెప్పాడు. అలాగే ముఖేష్ కుమార్ కీలక సమయాల్లో వికెట్లు తీసి అదరగొట్టాడని తెలిపాడు. పరిస్థితులు ఆధారంగా అతడితో బౌలింగ్ చేయించాలని భావించామని పేర్కొన్నాడు. అలాగే డెత్ ఓవర్లలో అతడు అద్భుతంగా బౌలింగ్ చేశాడని వెల్లడించాడు. తమ జట్టు పుంజుకున్న తీరు మంచిగా ఉందని, తాను కూడా ప్రారంభంలో కాస్త టైమ్ తీసుకున్నట్లు చెప్పాడు. చాలా రోజుల తర్వాత క్రికెట్ ఆడుతున్నామని, కచ్చితంగా మంచి ఇన్నింగ్స్ ఆడతానని భావించిటన్లు తెలియచేశాడు. ఒటి చేత్తో సిక్స్ కొట్టడంపై మాట్లాడటానికి ఏమీ లేదని, ఈ ఆట కోసమే దాదాపు ఏడాదిన్నర పాటు వెయిట్ చేసినట్లు పేర్కొన్నాడు. కాగా ఈ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్‌కు ఓ చేదు అనుభం కూడా ఎదురైంది. అతడికి 12 లక్షల రూపాయల మేర జరిమానా విధిస్తూ నిర్వాహకులు నిర్ణయం తీసుకున్నారు. స్లో ఓవర్ రేట్ కారణంగా పంత్ కు జరిమానా విధించినట్లు తెలిపారు. కాగా ఈ మ్యాచ్‌లో పంత్ ప్రదర్శనకు ప్రశంసలు దక్కుతున్నాయి.




## 17న కోల్‌కతా, రాజస్థాన్ మ్యాచ్ జరిగేనా?

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో వివిధ జట్ల మధ్య ఉత్కంఠ పోరాటాలు క్రికెట్ అభిమానులను అలరిస్తున్నాయి. ఈ మెగా టోర్నీని 11 రోజు లుగా ఫ్యాన్స్ మస్త్ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే కోల్‌కత్తా నైట్ రైడర్స్ (కెకెఆర్), రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్) మధ్య ఈ నెల 17న జరిగే మ్యాచ్ తేదీ మారే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈడెన్ గార్డెన్స్‌లో ఏప్రి యల్ 17న శ్రీరామ నవమి పర్వదినం సంద ర్భంగా అదే రోజు జరగాల్సి న ఈ మ్యాచ్‌ను మరొక తేదీ లేదంటే వేరే స్టేడియంలో నిర్వహించే అవకాశం ఉంది. దేశ వ్యాప్తంగా శ్రీరామ నవమి పండుగను భక్తి శ్రద్ధలతో చేసుకుంటారు. అందుకని ఆ రోజున కోల్‌కతాలోని పోలీస్ సిబ్బంది అంతా భద్రతా ఏర్పట్లలో మునిగి ఉంటుంది. అందువల్ల క్రికెట్ మ్యాచ్‌కు పోలీస్ సెక్యూరిటీ కల్పించడం సాధ్యం కాకపోవచ్చని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌లు అభిప్రాయ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు అసోసియేషన్లు పోలీస్ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాయి. దీంతో త్వరలోనే కోల్‌కతా, రాజస్తాన్ జట్ల మధ్య మ్యాచ్ షెడ్యూల్ గురించి ఇండియన్ ప్రీమియర్ లీగ్, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్వహకులు ఒక ప్రకటన చేయనున్నారు.

# అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య సభ్యుడు దీపక్ అరెస్ట్



**న్యూఢిల్లీ:** ఇద్దరు క్రీడాకారిణులపై భౌతిక దాడికి పాల్పడినందుకు అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్‌ఎఫ్) ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు దీపక్ శర్మను గోవా పోలీసులు అరెస్ట్ చేశారు. హిమాచల్ ప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘానికి దీపక్ కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఇండియన్ వుమెన్స్ ఫుట్‌బాల్ (ఐడబ్ల్యూఎల్) రెండో డివిజన్ లీగ్‌లో పాల్గొనేందుకు ఖాడ్ ఎఫ్‌సీ (హిమాచల్‌న ప్రదేశ్) ఫుట్‌బాలర్లు గవా వచ్చారు. మార్చి 28వ తేదీ రాత్రి ఖాడ్ ఎఫ్‌సీ యజమాని దీపక్ అమ్మాయిల గదిలోకి చొరబడి క్రీడాకారిణులపై భౌతికంగా దాడికి పాల్పడ్డాడన్నది ఆరోపణలు వచ్చాయి. దీనిపై అధికారికంగా ఫిర్యాదు అందడంతో దీపక్‌ను పిలిచి పోలీసులు విచారించారు. తదుపరి మహిళలపై భౌతిక దాడికి పాల్పడడంతో సంబంధిత సెక్షన్ల కింద దీపక్‌ను అరెస్టు చేసినట్లు డీఎస్పీ సందేశ్ వెల్లడించారు.

# పదేళ్లలో ఆర్‌బిఐ చర్యలు భేష్: మోడీ

**ముంబై, ఏప్రిల్ 1:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాపై ప్రధాని మోడీ ప్రశంసల వర్షం కురిపించారు. గడచిన పదేళ్లలో బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులు తీసుకురావడంలో ఆర్‌బిఐ కీలక భూమిక పోషించిందని కొనియాడారు. రిజర్వ్ బ్యాంకు ఏర్పాటై 90యేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముంబైలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బిఐ గవర్నర్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడారు. '2014లో ఆర్‌బిఐ 80వ వార్షికోత్స వానికి హాజరయ్యా. అప్పట్లో పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ట్విన్ బ్యాలెన్‌షీట్ సమస్య తీవ్రంగా వేధించింది. పారు బాకీలతో బ్యాంకులు తీవ్ర ఒత్తిడితో ఉండేవి. అప్పట్లో బ్యాంకింగ్ వ్యవస్థ భవిష్యత్





పైనా ప్రశ్నలు తలెత్తాయి. అలాంటిది పదేళ్లలో చాలా మార్పు వచ్చింది. బ్యాంకుల బాగుకోసం మా ప్రభుత్వం రూ.3.5లక్షలకోట్లను జొప్పించింది. నాడు దిక్కుతోచని స్థితిలో ఉన్న బ్యాంకులు ఇవాళ లాభాలబాటపట్టాయి. రుణాల జారీలో కొత్త రికార్డులను నెలకొల్పుతున్నాయి. ఈ 10యేళ్లలో ఈ మార్పులు అంతసులువుగా ఏమీ జరగలేదు. మా ప్రభుత్వం, ఆర్‌బిఐ అనుసరించిన విధానాలే అందుకు కారణం. బ్యాంకింగ్‌వ్యవస్థ బాగు విషయంలో మా ఉద్దేశాలు స్పష్టంగా ఉండడంతో ఇవాళ ఈ పరిస్థితి సాధ్యమైంది. భవిష్యత్‌లోనూ ఆర్‌బిఐ భిన్నంగా ఆలోచించాలి. ఇందులో గవర్నర్ శక్తికాంత దాస్‌ది అందవేసిన చేయి' అని మోడీ కొనియాడారు. రాబోయే పదేళ్లలో దేశం ఆర్థికంగా స్వావలంబన సాధించాల్సి న అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. అప్పుడే ఇతర దేశాల ప్రభావం మనపైపడదన్నారు. మూడోసారి తాము అధికారంలోకి వచ్చాక ఇంకా చేయాల్సి ంది చాలా ఉందన్నారు. ఈ పదేళ్లలో చూసింది కేవలం ట్రైలర్ మాత్రమేనని, భారత్‌ను ముందుకు తీసుకెళ్లడంలో చేయాల్సి ంది ఇంకా చాలా ఉందని అభిప్రాయపడ్డారు. కొవిడ్‌ప్రభావంతో చాలాఆర్థికవ్యవస్థలు ఇబ్బందిపడితే,భారతదేశ ఆర్థిక వ్యవస్థమాత్రం సరికొత్తరికార్డులను నెలకొల్పిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణంకట్టడిలో ఆర్‌బిఐ బాగా పనిచేసిందని కితాబిచ్చారు.

# ఇపిఎఫ్‌ఒలో కొత్త నిబంధనలు

**ముంబై, ఏప్రిల్ 1:** కొత్త ఫైనాన్షియల్ యేడాది ప్రారంభంతోనే పలు ఆర్థికనిబంధనల్లో మార్పులు అమల్లోకి వచ్చాయి. వీటిలో ప్రత్యేకంగా వేతన జీవుల కోసం ఇపిఎఫ్, ఎన్‌పిఎస్, టాక్స్ విధానం, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటి రూల్స్‌ను ప్రభుత్వం మార్చింది. అయితే ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) ఓ కొత్త నిబంధన తీసుకొచ్చింది. ఇప్పటి వరకు ఉద్యోగులు కంపెనీ మారిన అనంతరం వారి పిఎఫ్ అకౌంట్స్‌ను మాన్యువల్‌గా కొత్త కంపెనీకి లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ పద్ధతికి చరమగీతం పాడాలని ఇపిఎఫ్ఒ భావించింది. ఆటోమేటిక్ విధానాన్ని అమలు చేయనుంది. పిఎఫ్ ఖాతా నిర్వహణ గురించి చాలా మందికి అంతగా అవగాహన ఉండదు. ఓ కంపెనీని విడిచి మరో కంపెనీలో జాయిన్ అయిన అనంతరం సంస్థ హెచ్‌ఆర్ విభాగం కొత్త పిఎఫ్ అకౌంట్ క్రియేట్ చేస్తుంది. పాత ఖాతా మాత్రం అలాగే ఉండిపోతుంది. ఎవరైనా ఖాతాను కొత్త అకౌంట్‌తో విలీనం చేయాలంటే హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్‌కు రిక్వెస్ట్ ఫార్వార్డ్ చేయాల్సి ఉంటుంది. ఇలా చేయడంలో చాలా మంది విఫలమై ఓ ఉద్యోగికి విభిన్న ఖాతాలు ఉంటున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు ఇపిఎఫ్ఒ తాజాగా నిర్ణయం తీసుకుంది. ఉద్యోగి నుంచి అభ్యర్థన అవసరం లేకుండానే ఆటోమేటిక్‌గా పాత కంపెనీ ఖాతా కొత్త అకౌంట్‌లో విలీనం అయ్యేలా మార్పులు తీసుకు వచ్చింది. ఉద్యోగుల పోర్టబిలిటీకి సంబంధించి ఇదో పెద్ద టాస్క్ కాగా కంపెనీల యాజమాన్యానికి కూడా పిఎఫ్ ఖాతాల నిర్వహణ ప్రక్రియ సులభతరం అవుతుంది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఏప్రిల్ 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లోముగిసాయి. సెన్సెక్స్ చివరికి 363 పాయింట్లు పెరిగి 74,014 పాయింట్లకు చేరింది. నిఫ్టీ కూడా 135 పాయింట్లు పెరిగి 22,464 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో బ్యాంకు నిఫ్టీ 454 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 836 పాయింట్ల మేర లాభపడడంతో ఇన్వెస్టర్లు ఆనందంగా ఉన్నారు. ఇదే సమయంలో నిఫ్టీ రియాల్టీ, నిఫ్టీ మీడియా, నిఫ్టీ మెటల్ రంగాల్లోని కంపెనీల షేర్లు భారీగా లాభపడడంతో సూచీలు అధిక లాభాలను నమోదు చేశాయి. ఎన్‌ఎస్‌ఇలో జెఎస్‌డబ్ల్యూస్టీల్, టాటా స్టీల్, దివీస్ ల్యాబ్స్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి, అపోలో హాస్పిటల్స్, కోల్ ఇండియా, అదానీ ఎంటర్ ప్రైజెస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిండాల్కో, డాక్టర్ రెడ్డీస్, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఏసియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్ కంపెనీల షేర్లు లాభాలతో టాప్ గెయినర్లుగా తమ ప్రయాణాన్ని ముగించాయి. ఇదే క్రమంలో ఐషర్ మోటార్స్, టైటాన్, నెస్లే ఇండియా, ఎల్ టిఐఎమ్, టాటా కన్జూమర్, బజాజ్ ఆటో, ఎయిర్ టెల్, హీరోమోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ లైఫ్, బ్రిటానియా, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్‌మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఐటిసి, ఇన్ఫోసిస్, మారుతి, రిలయన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# అదానీ టోటల్ గ్యాస్ జోష్

**ముంబై, ఏప్రిల్ 1:** దేశీయ స్టాక్‌మార్కెట్లు కొత్త ఆర్థిక సంవత్సరం రోజే సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ సమయంలో గౌతమ్ అదానీకి చెందిన అదానీ టోటల్ గ్యాస్ షేర్లపై ఇన్వెస్టర్లు కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. ట్రేడింగ్ సమయంలో షేరు దాదాపు 8శాతం పెరిగి రూ.1000 స్థాయికి చేరుకుంది. వాస్తవానికి అదానీ టోటల్ అనుబంధ సంస్థ అదానీ టోటల్ ఎనర్జీ బయోమాస్ లిమిటెడ్ మధుర జిల్లాలో ఉన్న బర్సానా బయో గ్యాస్ ప్లాంట్‌లో ఫేజ్-1 కార్యకలాపాలను ప్రారంభించింది. ఉత్తరప్రదేశ్‌లోని బర్సానా బయోగ్యాస్ ప్రాజెక్ట్ మొత్తం నిర్మాణ 3 దశలను కలిగి ఉంది. ఇది రోజుకు 600 టన్నుల ఫీడ్‌స్టాక్ సామర్థ్యాన్ని సాధిస్తుందని అదానీ టోటల్ గ్యాస్ తెలిపింది. దీని ద్వారా 42 టిపిడి కంప్రెస్డ్ బయో గ్యాస్, 217 టిపిడి సేంద్రీయ ఎరువులు ఉత్పత్తిఅవుతాయి. బర్సానా బయో గ్యాస్ ప్లాంట్ కోసం ప్రాజెక్ట్ మూడు దశల వ్యయం రూ.200 కోట్లకుపైగా ఉండనుంది. ఇది అదానీ టోటల్‌ఎనర్జీ బయోమాస్ లిమిటెడ్ కంపెనీ మొదటి కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి సౌకర్యం. కంపెనీ లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్‌ఎన్‌జి) విభాగంలో, అదానీ టోటల్ గ్యాస్ గుజరాత్‌లోని దహేజ్‌లో తన మొదటి ఎల్‌ఎన్‌జి రిటైల్ అవుట్‌లెట్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా దేశంలోని వ్యూహాత్మక ప్రదేశాల్లో ఎల్‌ఎన్‌జి స్టేషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసే యోచనలో ఉంది.



## భారత్‌ను హరిత ఆర్థికవ్యవస్థగా మార్చడమే లక్ష్యం: గడ్కరీ


**ముంబై, ఏప్రిల్ 1:** భారత్‌ను హరిత ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ఆశయంలో భాగంగా హైబ్రిడ్ వాహనాలపై జిఎస్‌టిని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. దేశంలో ఉన్న 36 కోట్ల పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి దేశాన్ని విముక్తం చేయాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెట్రోల్, డీజిల్ కార్లను పూర్తిగా వదిలించుకోవడం కష్టమే కానీ అసాధ్యం కాదని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి గడ్కరీ సోమవారం ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ఇంధన దిగుమతులపై భారత్ యేటా రూ.16 లక్షల కోట్లు వెచ్చిస్తోంది. ఈ డబ్బును రైతుల జీవితాల మెరుగుదలకు వినియోగిస్తామని, తద్వారా గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని, యువతకు ఉపాధి లభిస్తుందని మంత్రి వివరించారు. హైబ్రిడ్ వాహనాలపై జిఎస్‌టిని ఐదు శాతానికి, ఫ్లెక్స్ ఇంజిన్లపై 12శాతానికి తగ్గించే ప్రతిపాదనను ఆర్థిక మంత్రిత్వ శాఖ పంపామని గడ్కరీ తెలిపారు. జీవ ఇంధనాల వినియోగాన్ని పెంచడం ద్వారా దేశ ఇంధన దిగుమతి నుంచి బయటపడగలమనే విశ్వాసం ఉంది. తాను 2004 నుంచి ప్రత్యామ్నాయ ఇంధనాల కోసం ప్రయత్నిస్తున్నానని, వచ్చే 5-7యేళ్లలో పరిస్థితులు మారతానే నమ్మకం తనకుందన్నారు. ఇది పూర్తిగా జరిగేందుకు నిర్ధిష్ట తేదీ, సంవత్స రం చెప్పలేను. ఇది ఎంతో కష్టమైన పనే అయినప్పటికీ, అసాధ్యం కాదని గడ్కరీ అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వృద్ధి వేగాన్ని బట్టి రానున్న కాలంలో ప్రత్యామ్నాయ వాహనాల కల నెరవేరుతుందనే నమ్మకం పెరిగింది. బజాజ్, టివిఎస్, హీరో లాంటి కంపెనీలు ఫ్లెక్స్ ఇంజిన్‌లతో కూడిన మోటార్‌సైకిళ్ల తయారీపై పనిచేస్తున్నాయి. అదే టెక్నాలజీతో ఆటో రిక్షాలు కూడా తయారు కానున్నాయి. తాను కూడా హైడ్రోజన్‌తో నడిచే కారులో తిరుగుతున్నాను. టాటా, అశోక్ లేలాండ్ కంపెనీలు హైడ్రోజన్‌తో నడిచే ట్రక్కులను తీసుకొచ్చాయి. ఈ మార్పులన్నీ గమనిస్తే త్వరలో భారత్ ఇంధన దిగుమతులు ఉండవని అనిపిస్తోందని గడ్కరీ పేర్కొన్నారు.



# వాణిజ్యం

## మార్కెట్లోకి 8 కంపెనీల ఐపిఒలు..

**ముంబై, ఏప్రిల్ 1:** కొత్త నెల ప్రారంభమైంది. దేశీయ స్టాక్ మార్కెట్లో ఇన్వెస్టర్లు కొత్త ఆర్థిక సంవత్స రం పెట్టుబడుల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో వరుస ఐపిఒలు మార్కెట్లను ముంచెత్తేందుకు సిద్ధం అవుతున్నాయి. భారతీ హెక్సా కామ్ ఐపిఒ ఏప్రిల్ 3 నుంచి 5 వరకు పెట్టుబడిదారులకు తెరిచి ఉంటుంది. కంపెనీ ఐపిఒ పరిమాణం రూ.4,275 కోట్లు. ఐపిఒ ద్వారా కంపెనీ 7.5 కోట్ల షేర్లను జారీచేయనుంది. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.542-570గా నిర్ణయించబడింది. రేడియోవాలా ఐపిఒ గత వారమే ప్రారంభమై నేటి వరకు తెరిచి ఉంది. ఈ ఎస్‌ఎమ్‌ఇ ఐపిఒ పరిమాణం రూ.14.25 కోట్లుగా ఉంది. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరు రూ.72నుంచి రూ.76గా నిర్ణయించబడింది. టిఎసిఇన్ఫోసెక్ ఐపిఒ ఏప్రిల్2 వరకు సమయం ఉంది. ఐపిఒ పరిమాణం రూ.29.99 కోట్లు. కంపెనీ 28.3 లక్షల తాజా షేర్లను జారీ చేయనుంది. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.100 నుంచి రూ.106గా నిర్ణయించబడింది. యష్ ఆప్టిక్స్ అండ్ లెన్స్ ఐపిఒ మార్చి 27న ప్రారంభమైంది. ఏప్రిల్3 వరకు సమయముంది. ఈ ఐపిఒ పరిమాణం రూ.53.15 కోట్లు. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కోషేరుకు రూ.75నుంచి రూ.81గా నిర్ణయించబడింది. జై కైలాష్ నమ్కీన్ ఐపిఒ మార్చి 28 నుంచి ఏప్రిల్ 3 వరకు తెరిచి ఉంటుంది. ఐపిఒకు ఒక్కో షేరు ధరను రూ.70 నుంచి రూ.73గాకంపెనీ నిర్ణయించింది. ఐపిఒ ద్వారా కంపెనీ 16.34 కోట్ల తాజా షేర్లను జారీచేయనుంది. కె2 ఇన్‌ఫ్రాజెన్ ఐపిఒ మార్చి 28నఐపిఒ ప్రారంభమై ఏప్రిల్ 3 వరకు తెరిచి ఉంటుంది. ఈ ఐపిఒ పరిమాణం రూ.40.54 కోట్లు. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.111 నుంచి రూ.119గా నిర్ణయించబడింది. అలువింద్ ఆర్కిటెక్చరల్ ఐపిఒ మార్చి 28న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు తెరిచి ఉంటుంది. కంపెనీ ఐపిఒ ధరను రూ.45గా నిర్ణయించింది. ఈ ఐపిఒ పరిమాణం రూ.29.70కోట్లు. క్రియేటివ్‌గ్రాఫిక్స్ సొల్యూషన్స్ ఇండియా ఐపిఒ ఈ ఐపిఒ ప్రైస్‌బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.80 నుంచి రూ.85. మార్చి 28 నుంచి ఏప్రిల్ 4 వరకు తెరిచిఉంటుంది. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ 64 లక్షల తాజా షేర్లను జారీ చేయనుంది. ఐపిఒ పరిమాణం రూ.54.40 కోట్లుగా ఉంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.